## రైతులకు గిట్టుబాటు ధర కల్పించేలా చర్యలు



16లో...

కరీంనగర్ వార్త

బుధవారం 19, అక్టోబర్ 2022 16 పేజీలు

### పోడు భూముల పేరుతో

# వసూళ్ల దందా

**జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త :**

పోడు భూములకు పట్టాలిప్పిస్తామంటూ కొంతమంది అమాయక రైతుల నుండి అక్రమార్కులు వసూళ్లకు పాల్పడుతున్నారు. జగిత్యాల జిల్లా వ్యాప్తంగా బ్రోకర్లు ఎకరానికి ఇంతా అని రేటు ఫిక్స్ చేసి గుట్టు చప్పుడు కాకుండా వసూళ్లకు తెరలేపినట్లు సమాచారం. అమాయక గిరిజన, గిరిజనేతరులైన రైతుల నుండి ఇప్పటికే కోట్లాది రూపాయలు వసూలు చేసినట్లు ప్రచారం జరుగుతుంది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిరుపేద పోడు రైతుల భూములకు పట్టాలిచ్చేందుకు సర్వే నిర్వహిస్తుండగా కొంత మంది అక్రమార్కులు మీ భూములకు పట్టాలిప్పిస్తామని చెప్పి వసూళ్లకు పాల్పడుతున్నారని పలువురు పేర్కొంటున్నారు. దర్జాగా దొంగలు గ్రామాల్లో తిష్టవేసి ఈ దందాకు పాల్పడుతున్నారని తెలిసింది. తాతలు, తండ్రులు ఎంతో కష్టపడి పోడు చేసిన భూములు సుమారు 50 ఏళ్ల నుండి సాగు చేసుకుంటుండగా ప్రభుత్వం వారికి భూ హక్కు పత్రాలు ఇచ్చేందుకు పారదర్శకంగా సర్వే నిర్వహిస్తుండగా కొంత మంది వసూళ్లకు పాల్పడుతూ పోడు రైతుల జేబులు గుల్ల చేస్తున్నారు.

2 లో..



పట్టాలిప్పిస్తామని భారీగా వసూళ్లు?

పేద ప్రజల జేబులు గుల్లచేస్తున్న బ్రోకర్లు

### ప్రజలకు అన్యాయం చేస్తున్న

## కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు

ఆర్ఎఫ్‌సిఎల్ పాపం ఊరికే పోదు

గోదావరిఖని సభలో జీవన్ రెడ్డి, శ్రీధర్‌బాబు



**గోదావరిఖని, ప్రభాతవార్త**

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు అన్యాయం చేస్తున్నాయని అఖిల భారత కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి, మాజీ మంత్రి, దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, మాజీ మంత్రి, ఎమ్మెల్సీ టి.జీవన్ రెడ్డి ఆరోపించారు. గోదావరిఖని చౌరస్తాలో జరిగిన పార్టీ సన్మాన కార్యక్రమంలో వారిద్దరూ పాల్గొని ప్రసంగించారు. కేంద్రంలో అధికారంలో ఉన్న నరేంద్ర మోడీ ప్రభుత్వం ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తానని చెప్పి ఒక్క ఉద్యోగం కూడా ఇవ్వలేదని శ్రీధర్‌భాబు ఆరోపించారు. తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన సోనియా గాంధీ నాయకత్వాన్ని బలపరుస్తూ తిరిగి కాంగ్రెస్ పార్టీని తెలంగాణలో అధికారంలోకి తీసుకు రావాలని జీవన్ రెడ్డి ప్రజలను కోరారు. అవినీతి వలయం కూరుకుపోయిన తెరాసాను బొంద పెట్టి కాంగ్రెస్ జెండా ఎగురవేయాలని వారు పిలుపునిచ్చారు. ఆర్ఎఫ్‌సిఎల్‌లో ఉద్యోగాల పేరుతో కుంభ కోణం చేసి అమాయక నిరుద్యోగుల నుంచి చేసి కోట్లాది రూపాయలు వసూలు చేసిన పాపం వట్టిగానే పోదని వారు ఆవేశంతో అన్నారు.

2లో...

### ప్రతి ధాన్యం గింజను కొనుగోలు చేసేలా

## ఏర్పాట్లు చేయాలి

- నవంబర్ మొదటి వారంలోగా కోనుగోల్లు ప్రారంభించాలి
- జిల్లాలో 1 లక్షా 76 వేల 288 ఎకరాలలో సాగు... 3.5 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ
- 257 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు
- రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి



2వ పేజీలో...



అకాల వర్షానికి

## తడిసిన వరి ధాన్యం

9లో...

### అధునాతన టెక్నాలజీని

## వినియోగించుకోవాలి



16లో...

# ప్రతి ధాన్యం గింజను కొనుగోలు చేసేలా ఏర్పాట్లు చేయాలి

మొదటి పేజీ తరువాయి...

**సిరిసిల్ల బ్యూరో, అక్టోబర్ 18, ప్రభాతవార్త:** జిల్లాలో వానాకాలం పండించిన ప్రతి ధాన్యం గింజను రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండ కొనుగోలు చేసేందుకు ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ మినీ మీటింగ్ హాల్‌లో దాన్యం కొనుగోలు ఏర్పాట్లపై కలెక్టర్ జిల్లా పౌరసరపరాల శాఖ, పౌరసరపరాల సంస్థ, వ్యవసాయ, రెవెన్యూ, పోలీస్, రవాణశాఖ, లీగల్ మెట్రాలజీ శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. జిల్లా మార్కెటింగ్ అధికారి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ధాన్యం కొనుగోలుకు సంబందించిన ఏర్పాట్లను కలెక్టర్‌కు వివరించారు. ఇప్పటికే ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద 7005 టార్పలిన్స్, వేయింగ్ స్కేల్స్ 549, తేమను కొలిచే యంత్రాలు 418, ప్యాడి క్లీనర్‌లు 449 అందుబాటులో ఉంచామని తెలిపారు. పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ హరికృష్ణ గన్ని బ్యాగుల అవసరాల గురించి జిల్లా కలెక్టర్‌కు తెలిపారు. ఈ ధాన్యం కొనుగోలు కోసం 87 లక్షల 50 వేల గన్నీ బ్యాగులు అవసరం కాగా జిల్లాలో ఇంకా 24 లక్షల 15 వేల 664 గన్ని బ్యాగులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఇంకా 63 లక్షల 34 వేల 336 గన్ని బ్యాగులు కావాల్సి ఉందని కలెక్టర్‌కు వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో వానాకాలంలో సాదారణ సాగుకు మించి వరి సాగును రైతులు చేశారని తెలిపారు. జిల్లాలో లక్షా 76 వేల 288 ఎకరాలలో వరి పంటను సాగు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. పంట విస్తీర్ణం బారీగా పెరిగినందున సుమారు 3.5 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. ధాన్యాన్ని ఏ గ్రేడ్ క్వింటాలుకు 2060, కామన్ రకం 2040 రూపాయలకు కొనుగోలు చేయనున్నట్లు తెలిపారు. జిల్లాలో రైతులు పండించిన వానాకాలం ధాన్యం కోసం మొత్తం 257 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయనున్నట్లు కలెక్టర్ తెలిపారు. జిల్లాలో ఐకెపి తరపున 52, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ఆద్వర్యంలో 191, డిసిఎంఎస్ సంస్థ తరపున 10, మెప్మా ఆద్వర్యంలో 4 కేంద్రాలను ఏర్పాటు చేయనున్నట్లు కలెక్టర్ వెల్లడించారు. వచ్చే నవంబర్ మొదటి వారంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను తెరిచి కొనుగోళ్ల ప్రక్రియను ప్రారంబించాలని తెలిపారు. ప్రతి ధాన్యం కొనుగోలు కేంద్రంలో వేయింగ్ స్కేల్స్‌లను మెట్రాలజీ అధికారులు తనిఖీ చేసి తనకు



నివేదిక అందించాలని ఆదేశించారు. ధాన్యం తరలింపు కోసం జిల్లా వ్యాప్తంగా 300కు పైగా వాహనాలను అందుబాటులో ఉండేలా ఏర్పాట్లు చేయాలని జిల్లా రవాణ అదికారి కొండల్‌రావును ఆదేశించారు. ప్రతి ధాన్యపు కొనుగోలు కేంద్రకు ఒక్కో ఇంచార్జిను నియమించాలని జిల్లాలో ఉన్న 30 బాయిల్డ్ రైస్ మిల్లులు, 57 రా రైస్ మిల్లులకు నిబందనల మేరకు ధాన్యం కేటాయింపులు జరుపాలని పెర్కోన్నారు. రైతులు కనీస మద్దతు దర పొందేందుకు వీలుగా నాణ్యత ప్రమాణాల ప్రకారం దాన్యాన్ని బాగా ఆరబెట్టి, చెత్త, మట్టిపెల్లలు లేకుండ ఉన్న ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చేలా చైతన్యం చేయాలని తెలిపారు. కొనుగోలు కేంద్రాలకు వచ్చిన ధాన్యాన్ని వేగంగా కొనుగోలు చేసి ఎపిఎంఎస్‌లో నమోదు చేసి త్వరిగతిన లిఫ్ట్ చేసేలా పకడ్బందీ ఏర్పాట్లు చేయలన్నారు. ధాన్యం పీల్డ్ మీద లేకున్న ట్యాబ్ ఎంట్రీ చేసినా, డైవర్షన్, తప్పుడు నమోదులు చేసిన బాద్యులపై క్రిమినల్ కేసు నమోదు చేస్తామని కలెక్టర్ హెచ్చరించారు. జిల్లాలో అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు సమిష్టిగా, సమన్వయంతో పని చేసూనత వానకాలం ధాన్యం కొనుగోల్లు సజావుగా జరిగేలా చూడలన్నారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ ఎన్ ఖీమ్యానాయక్, రైతుబందు సమితి జిల్లా అద్యక్షులు గడ్డం నర్సయ్య, ఆర్‌డిఓ పవన్ కుమార్, జిల్లా పౌర సరపరాల అధికారి జితేందర్‌రెడ్డి, మేనేజర్ హరికృష్ణ, జిల్లా వ్యవసాయ అధికారి రణదీర్ రెడ్డి, జిల్లా మార్కెటింగ్ అధికారి ప్రవీణ్ రెడ్డి, జిల్లా రవాణ అధికారి కొండల్‌రావు, జిల్లా సహకార అధికారి బుద్ద నాయుడు, అదనపు డిఆర్‌డిఓ మదన్ మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు అన్యాయం చేస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు

మొదటి పేజీ తరువాయి...

ఆర్‌ఎఫ్‌సిఎల్ ఉద్యోగాల పేరుతో నష్టపోయిన కార్మికులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని, ఈ పాపంకు తెరాసా ప్రభుత్వం మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని జీవన్ రెడ్డి ఉద్వేగపూరితంగా అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలోనే రామగుండం పారిశ్రామిక ప్రాంతం, ఎన్టీపీసీ, ఎఫ్‌సిఐ లాంటి భారీ పరిశ్రమలను స్థాపించి, సింగరేణిని అభివృద్ధి పరిచిందని వారు తెలిపారు. ఎల్లంపల్లి ప్రాజెక్ట్ కూడా స్వర్గీయ శ్రీపాద రావు పేరుతో నామకరణం చేసి డాక్టర్ వైఎస్.రాజశేఖర్ రెడ్డి శ్రీపాద ప్రాజెక్ట్‌గా ప్రారంభం చేశారని వారు గుర్తు చేశారు. తెరాసా హయాంలో ఎలాంటి అభివృద్ధి జరగలేదని, ఇదంతా కాంగ్రెస్ పార్టీలో జరిగిన ప్రాజెక్ట్‌లు అని వారు నొక్కి చెప్పారు. బొంతల రాజేష్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో రామగుండం నియోజక వర్గ కాంగ్రెస్ ఇన్‌ఛార్జి రాజ్‌ఠాకూర్ మక్కాన్‌సింగ్, మహాంకాళి స్వామి, ఎం.రవికుమార్, దొంతుల లింగయ్యతోపాటు మహిళా కార్పొరేటర్లు కొలిపాక సుజాత, గాదం విజయ నందు పాల్గొన్నారు. మాజీ కార్పొరేటర్లు చుక్కల శ్రీనివాస్, పాతపల్లి రవితోపాటు పలువురు కాంగ్రెస్ పార్టీలో చేరారు.



# ఉత్తమ పంచాయతీలుగా తీర్చిదిద్దుతున్నాం

## జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ : జిల్లాలో ఉత్తమ గ్రామపంచాయతీలుగా అన్నిరంగాలలో అభివృద్ధికి సంబంధించిన శాఖలచే కృషిచేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య తెలిపారు. మంగళవారం క్యాంపు కార్యాలయంలో రాష్ట్రపంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి ప్రిన్సిపల్ సెక్రటరీ సందీప్‌కుమార్ సుల్తానియా సంచాలకులు హన్మంతరావు గ్రామ పంచాయతీల అభివృద్ధి నిర్వహణ పనితీరుపై టెలికాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లతో సమీక్షించారు. ఈసందర్భంగా కలెక్టర్ ఉన్నతాధికారులకు నివేదిస్తూ జిల్లాలోని గ్రామపంచాయతీలను ఉత్తమ గ్రామపంచాయతీలుగా సంబంధిత శాఖల వారగా అన్నిరంగాలలో అభివృద్ధిపరుస్తున్నామన్నారు. ముందుగా 54గ్రామపంచాయతీలు తీసుకుని సమర్థవంతంగా కార్యకలాపాలు నిర్వహించేందుకు ఆరు బృందాలను ఏర్పాటుచేసి నాలుగుసార్లు సమావేశాలు నిర్వహించి అవగాహనపర్చడం జరిగిందన్నారు. అంచెలంచెలుగా జిల్లాలోని 281గ్రామపంచాయతీలలో 113అంశాలపై జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం పనులు, తెలంగాణ క్రీడా ప్రాంగణాలు, పల్లెప్రకృతి వనాలు, బృహత్‌పల్లెప్రకృతి వనాలు, వైకుంఠధామాలు, సెగ్రిగేషన్ షెడ్స్ నిర్వహణ, పారిశుధ్యం మెరుగుపరుస్తూ గ్రామాలలో అభివృద్ధిని పరుగు పెట్టిస్తున్నామన్నారు. వాస్తవ నివేదికలు కొరకు జవాబుదారీతనం తో పారదర్శకంగా పనులు చేపడుతూ ప్రజలకు అవగాహన పరుస్తున్నామన్నారు. టెలికాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ అబ్దుల్‌హమీద్, జడ్పీసీఈవో వసంత, డీఆర్‌డీవో రాంరెడ్డి, డీపీవో రంగాచారి తదితరులు పాల్గొన్నారు.



# ఎన్‌సిడి కిట్లను పిహెచ్‌సిల వారీగా ఇంటి వద్దకు వెళ్లి అందించాలి

**- జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ**



**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** ఎన్‌సిడిఎ కిట్లను పిహెచ్‌సిల వారీగా ఇంటి వద్దకు వెళ్లి అందించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ వైద్య అధికారులను ఆదేశించారు. మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లోని తన క్యాంప్ కార్యాలయంలో డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ ఎన్‌సిడి మందుల కిట్‌లను ఆవిష్కరించారు. జిల్లాలో 30 సంవత్సరాల పైబడిన వారు మూడు లక్షల 78వేల 625 మంది ఉన్నారని, వీరిలో మూడు లక్షల 62వేల 751 మందిని పరీక్షలు చేసి 40వేల 556 మందికి బిసి, 17వేల 189 మందికి షుగర్ ఉన్నట్లు గుర్తించడం జరిగిందని, వీరికి ఇంటి వద్ద ఎన్‌సిడి మందుల కిట్ బ్యాగులను అందజేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్, డిప్యూటీ డిఎంహెచ్‌ఓ డిఐఓ డాక్టర్ కృప, పిఓ ఎన్‌సిడి డాక్టర్ పురుషోత్తం, డిపిసి రాజేష్, డిపిఓ రాజేందర్, ఎన్‌క్యూఎఎస్ అనిల్ తదితరులున్నారు.

# పోడు భూముల పేరుతో వసూళ్ల దందా

మొదటి పేజీ తరువాయి...

భూములను దక్కించేకోవాలని ఉద్దేశ్యంతో రైతులు అప్పో సప్పో చేసి వసూల్ రాజాలకు ముట్టజెప్పుతున్నట్లు తెలుస్తుంది. జగిత్యాల జిల్లాలో గిరిజనులు ఉండగా వారితో పాటు గిరిజనేతరులు కూడా పోడు చేసుకొని సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. జిల్లా వ్యాప్తంగా పోడు రైతులు భూమి సాగు చేసుకుంటున్నారు. వీరందరికి ఆర్ఓఎఫ్ఆర్ కింద పట్టాలిచ్చేందుకు తెలంగాణ ప్రభుత్వం గత వారం రోజులుగా సర్వే నిర్వహిస్తుంది. పోడు భూములను హక్కు పత్రాలు వచ్చేది లేనిది తెలియని అయోమయంలో ఉన్న రైతులను ఆసరా చేసుకొని వసూలు పాల్పడుతున్నట్లు సమాచారం. 2005 నుండి 2022 వరకు పోడు చేసిన భూములకు హక్కు పత్రాలు ఇప్పిస్తామని ప్రతి మండలంలో, గ్రామాల్లో దళారులు చేరి వసూళ్లకు పాల్పడుతున్నారు. ఇదిలాగే కొనసాగితే వసూల్ రాజాలు అమాయక ప్రజలను మోసం చేసి వారిని నిలువుదోపిడి చేసే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండి ఎవరికి డబ్బులు ఇవ్వకుండా ఉండాల్సి ఉంది. సంబంధిత అధికారులు సైతం దీనిపే దృష్టి పెట్టి రైతులను అప్రమత్తం చేయాల్సిన బాధ్యత కూడా ఉంది.

# నీళ్ల కోసం రోడ్డెక్కిన తండావాసులు

## మున్సిపల్ చైర్ పర్సన్ పట్టించుకోవడం లేదని ఆగ్రహం

## ఖమ్మం-వరంగల్ జాతీయ రహదారిపై తండావాసుల ధర్నా

వర్దన్నపేట,అక్టోబర్18,ప్రభాతవార్త

గత పది రోజుల నుండి విద్యుత్ సరఫరాతో పాటు తాగడానికి,గృహ అవసరాలకు నీళ్లు రావడం లేదంటూ తండావాసులు రోడ్డెక్కారు.వర్దన్నపేట మున్సిపాలిటీ పరిధిలోని డిసి తండా వాసులు మంగళవారం నీళ్ల కోసం ఖాళీ బిందెలతో ఖమ్మం-వరంగల్ జాతీయ రహదారిపై ధర్నాకు దిగారు.దీంతో జాతీయ రహదారిపై కిలో మీటర్ల మేర ట్రాఫిక్ స్తంబించి పోయింది.వెంటనే ఎస్సై రామారావు,పోలీస్ సిబ్బంది ఘటన స్దలానికి చేరుకొని వారికి నచ్చజెప్పి ట్రాఫిక్‌ను క్లియర్ చేశారు.గత పది రోజులుగా తమ తండాకు విద్యుత్ సరఫరాతో పాటు కనీసం గృహ అవసరాలకు కూడా నీళ్లు రాక ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు.ఇట్టి విషయాన్ని మున్సిపల్ చైర్ పర్సన్ అంగోతు అరుణ,విద్యుత్ అధికారుల దృష్టికి తీసుకెళ్లి ఎన్ని సార్లు మొర పెట్టుకున్న పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.మున్సిపల్ చైర్ పర్సన్ కూడా అదే తండాకు చెందిన వారు కావడంతో తండావాసులు ఆగ్రహనికి గురైయ్యారు.పది రోజుల్లో రెండోసారి జాతీయ రహదారి దిగ్బంధం చేసినప్పటికీ అధికారుల్లో ఎలాంటి మార్పు రావడం లేదని వాపోయారు.ఎన్నికల సమయంలో ప్రజాప్రతినిధులు ఓట్ల కోసం మాయ మాటలు చెప్పి వెళ్తారు కాని ఇప్పుడు మా ఇబ్బందులు పట్టించుకోరా అని ప్రశ్నించారు.ఇప్పటికైనా విద్యుత్ సరఫరాతో పాటు నీళ్లు రానిపక్షన పెద్ద ఎత్తున ధర్నాలు చేస్తామని హెచ్చరించారు.



# అపరిచిత వ్యక్తుల ఫోన్ కాల్స్, మాటలు నమ్మవద్దు

**- సీఐ ఇంద్రసేనారెడ్డి**

సుల్తానాబాద్, ప్రభాతవార్త:

సుల్తానాబాద్ మున్సిపల్ పరిధిలోని శ్రీవాణి డిగ్రీ,పీజీ కళాశాలలో విద్యార్థిని, విద్యార్థులకు సైబర్ క్రైమ్, ట్రాఫిక్ రూల్స్, ర్యాగింగ్, ఈవ్‌టీజింగ్, పోక్సో, షీ టీమ్స్, డ్రగ్స్ వలన కలుగు నష్టాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సుల్తానాబాద్ సీఐ ఇంద్రసేనారెడ్డి హాజరై మాట్లాడుతూ విద్యార్థులు, యువతి యువకులు సెల్ఫోన్స్, లాప్టాప్స్ లలో ఇంటర్నెట్ ను విపరీతంగా వినియోగిస్తున్నారని, ఇలా వినియోగించే వారు ఎక్కువగా సైబర్ క్రైమ్ బారిన పడుతున్నారని, తప్పకుండా వీరందరికీ సైబర్ క్రైమ్ పై అవగాహన ఉండాలని సూచించారు. లాటరీ వచ్చిందని, కూపన్స్ వచ్చాయని అన్లైన్లో మరేఇతర విధంగా అయినా సైబర్ నేరగాళ్ల ఎల్లవేళలా మోసం చేస్తూ ఉంటారని ప్రస్తుతం సైబర్ క్రైమ్ నేరగాళ్ల అవలంభిస్తున్న పద్దతులను విద్యార్థులు తెలుసుకోవాలని కోరారు. సైబర్



నేరగాళ్ల అవసరం లేనటువంటి లింకులు షేర్ చేస్తూ, కుటుంబ సభ్యుల ఫోటోలను పెట్టుకొని డబ్బులు అడుగుతూ, ఓఎస్ఎక్స్ లో వాహనాలు తీసుకుంటా మంటూ, కొనుగోలు చేస్తామంటూ ఎన్నో రకాల ఎటువంటి సైబర్ క్రైమ్ లు సైబర్ నేరగాళ్ల ద్వారా నిర్వహించబడతాయని వాటిని అదుపు చేయాలంటే ఒక పోలీసు వ్యవస్థ తోనే సాధ్యపడదని ప్రతి ఒక్కరూ ప్రజలందరూ సైబర్ క్రైమ్ పై అవగాహనను కలిగి ఉండాలని అవగాహన కోసం రాష్ట్ర ప్రభుత్వం, పోలీస్ శాఖ ఇలాంటి అవగాహనా కార్యక్రమాలను నిర్వహిస్తుందని అన్నారు. ప్రజలు ఎవరైనా ఎటువంటి సైబర్ నేరానికి గురైన వెంటనే సైబర్ టోల్‌ఫ్రీ నెంబర్ 1930 కిగాని, వెబ్‌సైట్ డబ్ల్యూ డబ్ల్యూ డబ్ల్యూ. సీవైబి ఈఆర్ సీఆర్ఐఎం ఈ. జీవోవీ.ఐఎన్ కి కానీ సంప్రదించినట్లుయితే వెంటనే మీరు పోగొట్టుకున్న డబ్బును తిరిగి పొందే అవకాశం ఉంటుందని తెలిపారు. కష్టపడి చదవాల్సిన వయస్సులో డ్రగ్స్, గంజాయి, ఇతర చెడు అలవాట్లకు బానిసలు కావద్దని సూచంచారు. కష్టపడి చదువుకుని ఉన్నత స్థానాల్లో స్థిరపడాలని ఆకాంక్షించారు. విద్యార్థులు, మహిళలు అత్యవసర పరిస్థితుల్లో స్థానిక పోలీస్ అధికారులకు, డయల్...100 కు కాల్ చేసి తక్షణ పోలీస్ సహాయం పొందాలని సూచించారు. వాహనాలను నడపడం, సెల్ఫోన్ మాట్లాడుతూ వాహనాన్ని నడపడం లాంటివి చేయకూడదని, హెల్మెట్ ధరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై ఉపేందర్‌రావు, కళాశాల కరస్పాండెంట్ రేకులపల్లి శశాంక, కళాశాల ప్రిన్సిపాల్ కమలాకర్, లెక్చరర్‌లు, విద్యార్థులు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## పిడుగుపాటుతో మూడు ఆవులు మృతి

ముత్తారం, ప్రభాతవార్త.



ముత్తారం మండలం మచ్చుపేట గ్రామంలో మంగళ వారం సాయంత్రం ఒక్కసారిగా భారీ వర్షం కురిసింది. ఉరుములు, మెరు పులతో వచ్చిన భారీ వర్షం కారణంగా మచ్చుపేట గ్రామ సమీపంలో పిడుగు పడింది. ఆ క్రమంలో పశువుల మేతకు వెళ్లిన మూడు ఆవుల పిడుగుపడటంతో అక్కడిక్కడే మృతి చెందాయి. మచ్చుపేట గ్రామానికి చెందిన బక్కతట్ల కుమార్ యాదవ్‌కు చెందిన మూడు జెర్సీ ఆవులు మృతి చెందడంతో కన్నీరు, మున్నీరుగా విలపించాడు. విషయం తెలుసుకున్న సర్పంచ్ మేడగోని సతీష్ గౌడ్, రైతు మండల కన్వీనర్ అత్తె చంద్రమౌళి సంఘటన స్థలానికి చేరుకొని కుమార్ యాదవ్‌ను ఓదార్చారు. వీటి విలువ సుమారు 2లక్షల రూపాయల వరకు ఉంటుందని, ప్రభుత్వ పరంగా బాధితున్ని ఆదుకోవాలని ఈ సందర్భంగా వారు కోరారు.

## ఇంకుడు గుంతలు తవ్వుకుందాం, భూగర్భ జలాలను పెంచుకుందాం

**జెడ్పి చైర్‌పర్సన్ దావ వసంతసురేష్**

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



ప్రతి ఒక్కరూ ఇంకుడు గుంతలు నిర్మించుకొని భూగర్భ జాలలను కాపాడు కోవాలని జెడ్పి చైర్‌పర్సన్ దావ వసంత సురేష్ పేర్కొన్నారు. మంగళ వారం ఐఎంఏ హాల్లో జిల్లాలోని అన్ని మండలాల్లో ఇంకుడు గుంతల నిర్మాణం గురించి సమీక్ష సమావేశంలో ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా జెడ్పి చైర్‌పర్సన్ దావ వసంతసురేష్ అడిషనల్ కలెక్టర్ లోకల్ బాడీస్ అరుణశ్రీ పాల్గొన్నారు.ఈ సందర్భంగా జెడ్పి చైర్‌పర్సన్ దావ వసంత మాట్లాడుతూ ఇంకుడు గుంతల నిర్మాణంలో నాణ్యత పరిమాణాలు పాటించాలి.ఇంకుడు గుంతల యొక్క ప్రాధాన్యత ప్రతి ఇక్కరికీ అవగాహన కల్పించాలి.ప్రతి గ్రామంలో ఇంకుడు గుంతల నిర్మాణం ఉద్యమ స్పూర్తిల జరగాలి అని అన్నారు.మార్చి 31 వరకు అన్ని మండలాల్లో ఇంకుడు గుంతల నిర్మాణం పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేసి ఇంకుడు గుంతల నిర్మాణం 100% పూర్తి చేయాలని ఆదేశించారు.గ్రామాల్లో మురికి నీరు నిల్వ ఉన్న చోట సామూహిక ఇంకుడు గుంతలు నిర్మించాలి.గ్రామాల్లో చెత్త సేకరణ కోసం మైక్ సిస్టం ఉపయోగించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో జెడ్పి సీఈవో రమానుజచార్యులు,డిఆర్‌డిఏ వినోద్,డిపిఒ నరేష్,ఎపిడిలు, ఎంపిడిఓలు, జిల్లా సమైక్య అధ్యక్షురాలు వనిత,ఐకెపి,ఎపిఎంలు,మండల సమైక్య అధ్యక్షురాలు తదితరులు ఉన్నారు.

## ఆరు కాళ్ళతో జన్మించిన లేగ దూడ

**- ఆశ్చర్యంగా చూస్తున్న గ్రామస్థులు**

ఓదెల, ప్రభాత వార్త:



ఓదెల మండలం కొలనూర్ గ్రామంలో వీర్ల సదయ్య అనే రైతు ఆవుకు మంగళవారం ఆరు కాళ్ళతో లేగ దూడ జన్మించింది. ఈ విషయం వాట్సాఫ్‌లో వైరల్ కాగా ఈ విషయాన్ని తెలుసుకున్న గ్రామస్థులు తండో పతండాలుగా వచ్చి ఆశ్చర్యంగా తిలికించారు. ఆరు కాళ్ళతో లేగ దూడ జన్మించడం మేము చూడడం ఇదే మొదటిసారి అని గ్రామస్థులు చర్చించుకుంటున్నారు.

## కుటుంబ పోషణ భారమై యువకుడు ఆత్మహత్య

మల్యాల, ప్రభాత వార్త:

మల్యాల మండల కేంద్రానికి చెందిన చీమకుర్తి చంద్రశేఖర్ అనే యువకుడు తన వడ్రంగి కుల వృత్తిపై ఆధారపడి జీవిస్తుండగా, ఇటీవల కుటుంబ పోషణతో పాటు పిల్లల చదువు, ఫీజులు కట్టలేక ఆర్థిక ఇబ్బందులతో మానసికంగా కుంగిపోయాడని, చంద్రశేఖర్ భార్య తల్లి గారి ఇంటికి వెళ్ళగా సోమవారం రాత్రి ఇంట్లోనే రేకుల పైపుకు చీరతో ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడినట్లు మృతుడు చంద్రశేఖర్ తల్లి చంద్రమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు మంగళవారం కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు మల్యాల ఎస్ఐ చిరంజీవి తెలిపారు.

## ధర్మపురిలో యువకుడి కిడ్నాప్

**- పోలీసుల అదుపులో నిందితులు**

ధర్మపురి, ప్రభాతవార్త :



ధర్మపురి మండల కేంద్రానికి చెందిన సంగి నరేష్ అనే యువకుడిని ధర్మపురికి చెందిన యుగేందర్ అశ్విత్‌లతో పాటు మరో ఇద్దరు యువకులు కిడ్నాప్ చేసి తాళ్లతో బంధించగా, ఎట్టకేలకు బంధువుల సహకారంతో బయటపడగా, కిడ్నాప్‌కు పాల్పడిన నిందితులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. బాధితుడు తెలిపిన ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి... సోమవారం ఉదయం పూజ చేయించుకోవడం కోసం పూజారి ఇంటికి వెళ్లడంతో యుగందర్ అనే యువకుడు తన మిత్రుల సహకారంతో బంధించి కారులోనే తీసుకెళ్లారని పేర్కొన్నాడు. ఇందిరమ్మ కాలనీ వద్ద ఇంట్లో ఉదయం నుండి రాత్రి వరకు తాళ్లతో బంధించి మాట్లాడకుండా మూతికి ప్లాస్టర్ వేశారని తెలిపాడు. రూ.3 లక్షలు ఇస్తే తనను వదిలిపెడతానన్నట్లు పేర్కొన్నారు. అర్థరాత్రి ఇందిరమ్మ కాలనీ నుండి నక్కలపేట వైపు కారులో తీసుకెళ్లారని అంతలోనే తనకోసం తమ కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు గాలించడంతో నక్కలపేట వెళ్తుండగా తమ కారును గుర్తించి అడ్డుకున్నారని పేర్కొన్నాడు. తనను కిడ్నాప్ చేసిన వ్యక్తుల్లో ఒకరివద్ద కత్తులు సైతం ఉన్నాయని, తనను తాళ్లతో బంధించడంతో కాళ్లకు, చేతులకు గాయాలయ్యాయని బాధితుడు చూపించాడు. తమ బంధువులు స్నేహితులు కారును అడ్డుకోవడంతో ఇద్దరు వ్యక్తులు తమ వారికి దొరికారని మరో వ్యక్తి పారిపోయాడని పేర్కొన్నాడు. మంగళవారం పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపాడు. కాగా యుగందర్, అశ్విత్‌లతో పాటు మరో ఇద్దరిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ కిరణ్ కుమార్ తెలిపాడు. పోలీసులు నిందితులను అదుపులోకి తీసుకున్నారు.

## విద్యుత్ సిబ్బంది నిర్లక్ష్యంతో విద్యుత్ షాక్‌తో బార్యభర్తలు మృతి

**సుల్తాన్‌పూర్ గ్రామంలో విషాధ ఛాయలు**

ఎలిగేడు,చొప్పదండి,ప్రభాతవార్త :

విద్యుత్ షాక్‌తో సుల్తాన్‌పూర్ గ్రామానికి చెందిన జాతర గొండ ఓదెలు(40) సంవత్సరాలు జాతర గొండ రజిత అనే భార్యభర్తలు మృతి చెందడంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. గ్రామస్థులు కథనం ప్రకారం తమ వ్యవసాయ పొలానికి పురుగుల మందు పిచికారి చేస్తుండగా పొలంలో కిందపడి ఉన్న వైర్లను గమనించకపోవడంతో కాలుకు తగలడంతో అక్కడే పడిపోయాడు గమనించిన భార్య రజిత లేపే ప్రయత్నం చేయడంతో ఆమె కూడా విద్యుత్ వైర్లకు తగిలి ఇద్దరు మిగతా జీవులుగా



పడినావి.మూడు రోజులనుండి కరెంటు వైర్లు తెగిన విద్యుత్ సిబ్బంది పట్టించుకోకపోవడంతోనే భార్యభర్తలు మృతి చెందారని గ్రామస్థులు ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యుత్ సిబ్బంది సంఘటన స్థలానికి వచ్చేవరకు శవాలను తీసేది లేదని తేల్చి చెప్పడంతో జూలపల్లి ఎస్సై వెంకటకృష్ణ,చొప్పదండి ఎస్సై ఉపేంద్ర చారి పరిస్థితిని సమీక్షించి గ్రామస్థులతో మాట్లాడారు. విద్యుత్ అధికారులు నిర్లక్ష్యంతోనే రెండు ప్రాణాలు పోయాయని ఎవరు బాధ్యత వహిస్తారని విద్యుత్ సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో విద్యుత్ అధికారుల నిర్లక్ష్యంతో సుల్తాన్‌పూర్ గ్రామానికి చెందిన వ్యక్తి మృతి చెందిన విద్యుత్ సిబ్బందిలో మార్పు రావడంలేదని గ్రామస్థులు ఆగ్రహంతో ఉన్నారు. తల్లిదండ్రులు మృతి చెందడంతో ఇద్దరు ఆడపిల్లల రోదనలు పలువుర్ని కంటతడి పెట్టించాయి. త్రీఫేస్ ఎల్టి లైన్ రెండు రోజుల క్రితం తెగిన వైర్లను విద్యుత్ సిబ్బంది సరిచేస్తే మా



అమ్మా నాన్నలు బ్రతికే వారని రోధిస్తున్నతీరు అందరిని కలిసివేసింది. మృతులకు ఇద్దరు కూతుర్లు కృష్ణవేణి (17),సంజన (14) లు ఉన్నారు. మృతిని అన్న అమర్గొండ బుచ్చయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి ధర్యాప్తు చేస్తున్నట్లు చొప్పదండి ఎస్ఐ ఉపేంద్ర చారి తెలిపారు. తల్లిదండ్రులు కోల్పోయిన ఇద్దరు ఆడపిల్లలను ప్రభుత్వం ఆదుకోవాలని సర్పంచిని వెంకటేశ్వరరావు కోరారు.

## ఆధార్‌కార్డ్‌ను తప్పకుండా అప్డేట్ చేయించుకోవాలి

ప్రభాతవార్త, ఇల్లందకుంట :




2010 నుండి 2016 మధ్య ఆధార్‌కార్డ్ పొందిన వారందరూ తమ ఆధార్‌కార్డ్‌లను తగిన గుర్తింపు పత్రాలతో వారి స్థానికతను మరోకసారి తప్పకుండా అప్డేట్ చేయించు కోవాలని యూఐడిఏఐ ఆదేశాలను జారీచేసింది.తమ ఆధార్ గుర్తింపు ద్వారా వివిధ ప్రభుత్వ పథకాలకు, బ్యాంక్ సేవలను ఎటువంటి ఇబ్బందులు లేకుండా సులభంగా పొందాలంటే తమ పేరు, చిరునామాకు సంబంధించిన ఋజువు పత్రాలతో అప్డేట్ చేయించుకోవాలని కోరారు. ప్రతీ ఒక్కరూ ప్రభుత్వ నిబంధనల మేరకు పదేళ్ళకోసారి తమ ఆధార్‌కార్డులను అప్డేట్ చేయించుకోవడం తప్పనిసరి అని అన్నారు. కావున ప్రతీ ఒక్కరూ మీదగ్గరలో ఉన్న ఆధార్‌నమోదు కేంద్రాలకు వెళ్ళి తమ తమ ఆధార్‌కార్డులను అప్డేట్ చేసుకోవాలని కోరుచున్నారు.

# ఖాతాదారులకు అందుబాటులో సహకారబ్యాంకు సేవలు

**- కెడిసిసి బ్యాంకు మేనేజర్ దుమ్మని లక్ష్మణ్**

మంథని - ప్రభాతవార్త

ఖాతాదారులకు అందుబాటులో ఉండేవిధంగ సహకార బా ్యంకు ద్వార సత్వర సేవలు అందిస్తున్నామని మంథని కెడిసిసి బ్యాంకు మేనేజర్ దుమ్మని లక్ష్మణ్ అన్నారు. మంగళవారం కెడిసిసి బ్యాంకు ఆవరణలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మంథని సహకార బ్యాంకు పరిధిలో మంథని, ముత్తారం మండలాల్లోని రైతులు, ఖాతాదారులకు బ్యాంకు సహకార సంఘాల ద్వార అర్హులైన రైతులందరికి స్వల్పకాలిక, దీర్ఘకాలిక రుణాలు మంజూరు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. అదేవిధంగా కెడిసిసి బ్యాంకు ద్వార దీర్ఘకాలిక, గోల్డులోన్సు, ఇండ్ల రిపేర్కు ఇంటీరియల్ డెకరేషన్కు, పిఎంఈజిపి, హౌజింగ్ లోన్సు, విదేశీ విద్యా రుణాలు, మార్టిగేజ్ రుణాలు, ఎస్హెచ్జి, జెఎల్జి రుణాలు, ఎస్సీ,బీసీ కార్పొరేషన్ రుణాలు, సేరికల్చర్, ఆయిల్ పాంతోటల పెంపకం రుణాలు అందిస్తున్నామని ఆయన తెలిపారు. మంథని మేనేజర్గా బాధ్యతలు తీసు కున్న నాటికి రూ. 120కోట్ల నిల్వ ఉండగా ప్రస్తుతం రూ150కోట్ల అవుట్స్టాండింగ్ చేరింద న్నారు. మంథని సహకార సంఘానికి దీర్ఘకాలిక రుణాల కింద రూ.2.92కోట్లు, స్వల్పకాలిక



రుణాల కిందరూ. 53.21లక్షలు ఇచ్చినట్లు ఆయన తెలిపారు. అదేవిధంగా సహకార బా ్యంకు ద్వార యూపిఐ, ఐఎంపిఎస్, గూగూల్పే, ఫోన్పే ఆన్లైన్ సేవలు ఖాతా దారులకు అందుబాటులోకి వచ్చా యన్నారు. బ్యాంకు ఖాతా దారులకు ప్రధానమంత్రి జీవన్జ్యోతి, సురక్షా బీమా పథకాలు, సీనియర్ సిటి జన్ ్లకు డిపాజిట్లపై అత్యధికంగా 7శాతం, సాధారణంగా 6.50శాత వడ్డీ ఇస్తున్నట్లు ఆయన తెలిపారు. కమర్షియల్ బ్యాంకులకు ధీటుగా నడుస్తున్న కెడిసిసి బ్యాంకు సేవలను ప్రజలు సద్విని యోగం చేసుకోవాలని ఆయన కోరారు.

# కోరుట్ల వార్త

## తపస్ కొడిమ్యాల మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శి గా హరికృష్ణ, ఆదిరెడ్డి ఎన్నిక

కొడిమ్యాల ప్రభాత వార్త:



కొడిమ్యాల తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం మండల అధ్యక్షులుగా ముమ్మాడి హరికృష్ణ ప్రసాద్, ప్రధాన కార్యదర్శిగా ఏనుగు ఆదిరెడ్డి లను మండల విద్యా వనరుల కేంద్రం కొడి మ్యాలలో ఏకగ్రీవంగా ఎనుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా గుడి భూపతిరెడ్డి, ఉపాధ్యక్షులుగా ఎర్రోజు మోహనాచారి,ప్రణీత, వంగంపెల్లి పద్మ కార్యదర్శులుగా మంచాల జగన్, చొప్పదండి లావణ్య కోశాధికారిగా కొండూరి సతీష్, ప్రచార కార్యదర్శిగా సిహెచ్ రాము, మహిళా ప్రముఖ్గా పర్లపెల్లి మంజుల, కార్యవర్గ సభ్యులుగా గాదె వెంకటేశ్వర్లు, తాడూరి వసంత, జిల్లా కౌన్సిలర్లుగా వీరమల్ల వెంకటరమణరావు, నాంపెల్లి మల్లేశం, గోనెపెల్లి శ్రీనివాస్లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వీరికి ఎన్నికల అధికారిగా జిల్లా కార్యదర్శి గోనెపెల్లి శ్రీనివాస్ వ్యవహరించారు.

## రైతు బీమతో ఆర్థిక ధీమా

**- ఎమ్మెల్యే సుంకె రవిశంకర్**

రామడుగు ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న రైతు బీమతో ఆర్థిక ధీమా ఏర్పడుతుందని చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ అన్నారు. మంగళవారం తిర్మాలాపూర్ గ్రామంలో రైతు బక్కశెట్టి మల్లేశం భార్య బక్కశెట్టి లత పిల్లలకు ఐదు లక్షల విలువ గల బీమా ప్రొసిడింగ్ పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతు చనిపోయిన పదిరోజులలోపే ప్రొసిడింగ్స్ అందజేసి, వారి అకౌంట్లలో ఐదు లక్షల రూపాయలను జమ చేయడం జరుగుతుందని దీనితో బాధిత కుటుంబాలకు కొంత ఆర్థిక భరోసా లభిస్తుందని అన్నారు. మల్లేశం పిల్లలను వచ్చే ఏడాది గురుకుల పాఠశాలలో చేర్పిస్తామని అంతేకాకుండా లతకు ప్రభుత్వం తరుపున కాంట్రాక్టు ఉద్యోగం, డబుల్ బెడ్రూమ్ ఇస్తామని పేర్కొన్నారు. దేశంలోనే ఏ రాష్ట్రంలో ప్రభుత్వం రైతులకు బీమా పథకాన్ని ప్రవేశపెట్టలేదని రైతులకు నిరంతరం 24 గంటల ఉచిత విద్యుత్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మాత్రమే ఇస్తుందని అన్నారు.

## లోకపేట శివారులో పులి సంచారం

ఎలిగేడు,ప్రభాతవార్త :



ఎలిగేడు మండలం లోకపేట ఉస్సా మియా వాగులో పులి అడుగులు కనబడడంతో రైతులు ఆందోళన గురైనారు మంగళవార ప్రొద్దున రైతులు తమ పొలాల వద్దకు వెళ్లడంతో పులి అడుగులు గుర్తించి సర్పంచి దేవర్నేని ప్రభావతికి సమాచారం ఇవ్వగా పెద్దపల్లి సెక్షన్ ఆఫీసర్ మంగిలాల్ ఉస్సానియా వాగు వద్దకు వచ్చి అడుగులను పరిశీలించి పులి అడుగులేనని నిర్ధారించాడని సర్పంచ్ తెలిపారు. ముప్పిరితోట,లోకపేట,కొదురుపాక ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

## 'అంధ' గాన కళాకారులకు లయన్స్ క్లబ్ చెద్దర్లు, నగదు అందజేత

మెట్పల్లి అర్బన్ - ప్రభాతవార్త :

మంచిర్యాల్కు చెందిన 'అంధ' గాన కళాకారులకు పట్టణంలోని అంగడి బజార్లో లయన్స్క్లబ్ ఆధ్వర్యంలో క్లబ్ అధ్యక్షుడు కట్కం రాజేష్ నాలుగు చద్దర్లు, నగదును మంగళవారం ఆర్థిక సాయంగా అందజేశారు. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షుడు మాట్లాడుతూ పేదలకు సాయం అందించడంలో లయన్స్క్లబ్ ముందుంటుందని తెలిపారు. గతంలో క్లబ్ ఉచిత వైద్య శిబిరాలు, కంటి శిబిరాలు , విద్యార్థులు సామాగ్రి అందిస్తూ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో క్లబ్ సభ్యులు ఇల్లెందుల శ్రీనివాస్, ఇందూరు రాకేష్, కోట గంగజీవన్, మహాజన్ నర్సింలు, చర్లపల్లి రాజేశ్వర్గౌడ్, మహాజన్ శివకుమార్, బాస వెంకట్, నర్సింగరావు, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాస్థాయి క్రీడాపోటీల్లో గురుకుల పాఠశాల విద్యార్థుల ప్రతిభ

మంథని రూరల్ - ప్రభాతవార్త



మంథని మండలం వెంకటాపూర్ గ్రామంలోని బిసి గురుకుల పాఠశాల విద్యార్థులు జిల్లాస్థాయిలో నిర్వహించిన క్రీడాపోటీల్లో ప్రతిభ కనభర్చారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా అండర్-14 విభాగంలో జరిగిన స్పోర్ట్ ్మీట్లో వెంకటాపూర్ బాలుర హస్టల్విద్యార్థులు ప్రతిభ కనభర్చి కబడ్డీ పోటీల్లో ప్రథమస్థానంలో నిలిచారు. వీరిని పాఠశాల ప్రిన్స్పాల నాగలత, ఉపాధ్యాయులు అభినందించారు.

## తెలంగాణ రాష్ట్రంలో బిల్లుల రాక, అప్పులు తీర్చలేక సర్పంచ్ల బలవన్మరణాలా ?

**మృతుడి కుటుంబానికి బీఎస్పీ పార్టీ అండగా ఉంటుంది**

చిగురుమామిడి, ప్రభాతవార్త



ఏండ్ల పాటు కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో గ్రామాల అభివృద్ధిలో భాగంగా చేసిన పనులకు ప్రభుత్వ బిల్లులు సకాలంలో రాకపోవడం వలన సర్పంచ్లు స్వంతంగా వడ్డీలకు అప్పులు తెచ్చి అవి తీర్చలేక ఆత్మహత్యలు చేసుకుని మరణించడం బాధకరమని, ఫలితంగా వారి కుటుంబాలు రోడ్డున పడటానికి కారణం ముమ్మాటికీ తెలంగాణ ప్రభుత్వ అసమర్థత అని, ఇలాంటి దుర్మార్గ ప్రభుత్వ పాలనలో సర్పంచ్ ఆత్మహత్యతో మరణించిన రోజును చీకటి రోజుగా బహుజన సమాజ్ పార్టీ నాయకులు ఆరోపిస్తున్నారు. ఇబ్రహీంపట్నం మండలం మూలరాంపూర్ గ్రామ సర్పంచ్ సుంచు సంతోష్ తన గ్రామ పరిపాలన కోసం అభివృద్ధి పనులు చేసి, వాటి బిల్లులు సకాలంలో రాకపోవడం వలన బలవణ్మరణం పొందడం పట్ల ఎవరు బాధ్యత వహిస్తారు ? అని ప్రభుత్వాన్ని బీఎస్పీ పార్టీ చిగురుమామిడి మండల అధ్యక్షులు బోయిని బాబు, హుస్నాబాద్ నియోజకవర్గ బీఎస్పీ పార్టీ ఇంచార్జీ ఎనగందుల శంకర్లు ప్రశ్నిస్తున్నారు. ఇలాంటి బలవంతపు సర్పంచ్ ఆత్మహత్యలు తెలంగాణ రాష్ట్రంలో పునరావృత్తం అయితే సహించేది లేదని, బీఎస్పీ పార్టీ ప్రజా పోరాటాలు చేస్తుందని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఇప్పటికైనా సంతోష్ మృతిపై పూర్తిగా ప్రభుత్వ విచారణ చేయాలని, మృతికి గల కారణాలను తెలుసుకొని కుటుంబాన్ని ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని కోరారు. గత ప్రభుత్వాల పరిపాలన కాలంలో చేసిన పనులకు బిల్లులు రాక సర్పంచ్లు బలవణ్మరణాలు పొందిన దాఖలాలు లేవన్నారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ పార్టీ నాయకులు వెల్పుల రాజు, నిలిగొండ బిక్షపతి, మంద నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## దేశంలో మూఢనమ్మకాల నిర్మూలన చట్టం తేవాలి

**భారత నాస్తిక సమాజం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నరేష్**

పెగడపల్లి - ప్రభాతవార్త :



దేశంలోని ప్రతి రాష్ట్రంలో ఆమలయ్యేలా మూఢనమ్మకాల నిర్మూలన చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం తీసుక రావాలని భారత నాస్తిక సమాజం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నరేష్ అన్నారు. మండలంలోని వెంగళాయిపేట ప్రభుత్వ పాఠశాలలో మూఢనమ్మకాల నిర్మూలనపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా నరేష్ మాట్లాడుతూ ఇటీవల గుజరాత్, ఢిల్లీలో జరిగిన నరబలి సంఘటనలు ఖండిస్తూ బాధ్యులైన వారిని కఠినంగా శిక్షించాలన్నారు. రాష్ట్రాలలో చేతబడి, మంత్రాలు పేరుతో అనేక మందిపై దాడులు, హత్యలు జరుగుతున్నాయన్నారు. వీటిపై ప్రభుత్వాలు బాధ్యత వహించి మూఢనమ్మకాల నిర్మూలన చట్టం తీసుకరావాలని డిమాండు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రమాదేవి, నాయకులు దావుల దేవయ్య, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పిఆర్టియు టీఎస్ సభ్యత్వ నమోదు ప్రారంభం

పెగడపల్లి - ప్రభాతవార్త :



పెగడపల్లి మండలంలో పీఆర్టీయు సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని జిల్లా అధ్యక్షులు యాల్ల అమర్నాథ్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి బోయినిపల్లి ఆనందరావు ప్రారంభించారు. మండల కేంద్రంతో పాటు, సుద్దపల్లి, బతికపల్లి, వెంగళాయిపేట, మద్దులపల్లి పాఠశాలలో సభ్యత్వ నమోదు చేశారు. ఈ సందర్భంగా జిల్లా నాయకులు మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యలను ఎప్పటికప్పుడు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంలో ముందు ఉటుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఊట్నూరు ప్రశాంత్కుమార్, ప్రధాన కార్యదర్శి ఎలుగు మునీందర్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు రాజు, అబ్దుల్జమీల్, సత్యనారయణ రెడ్డి, అశోక్రెడ్డి, రమేష్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# జగిత్యాల వార్త

## 21 నుండి రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలు ప్రారంభం

కొడిమ్యాల ప్రభాత వార్త:



కొడిమ్యాల మండల కేంద్రంలో ని ఉన్నత పాఠశాలలో రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలు ప్రారంభం కానున్నాయని ఉమ్మడి జిల్లా ఖోఖో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి మహేందర్‌రావు అన్నారు. రాష్ట్రస్థాయి ఖోఖో కు జట్లు హాజరు కానున్నాయి. అందరు పాల్గొని విజయవంతం చేయగలరని కోరుతున్నాము అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మమత, నరసింహారెడ్డి, మోహనాచారి, ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ మోహన్, పిడి అనంతుల రవిందర్ పాల్గొన్నారు.

## వార్త ఎఫెక్ట్

### విద్యుత్ తీగలను సరిచేసిన అధికారులు

రామగిరి, అక్టోబర్ 17, ప్రభాతవార్త



విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యంతో చేతికందేలా విద్యుత్ తీగలు వెలాడుతున్న పట్టించుకోవడంలేదని వార్తదిన పత్రికలో "విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం చేతికందేలా విద్యుత్ తీగలు" అనే శీర్షికను మంగళవారం ప్రచురించిన విషయం తెలిసిందే, ఈ క్రమంలో మంగళవారం సాయంత్రం విద్యుత్ శాఖ అధికారులు స్పందించి లూప్‌లైన్ ఉన్నవద్ద నూతన పోల్‌ను వేశారు. ఈ నూతన పోల్ నుంచి లూప్‌లైన్లను సరిచేయ్యడం జరుగుతుందని ఏఈ కిషోర్ సాయంత్ర 5.30 గంటలకు తెలిపారు. అదే విధంగా మండలంలోని ప్రజలకు విద్యుత్ లో వోల్టేజీ, తదితర ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నూతన ట్రాన్స్‌ఫర్మర్స్ బిగింపులు చేయడం జరుగుతుందన్నారు.

## అద్దె బస్ డ్రైవర్స్ యూనియన్ అధ్యక్షుడి ఎన్నిక

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:



సిరిసిల్ల డిపో అద్దె బస్ డ్రైవర్స్ యూనియన్ నూతనంగా మంగళ వారం ఎను కున్నారు. అధ్యక్షుడిగా గొల్లపల్లి రాజు, ఉపాధ్యాక్షుడు గొర్రె రమేష్, కోశాధికారి నరేష్, రైటర్ నరేంద్రబాబు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో అద్దె బస్సు డ్రైవర్స్ పాలొ

## టిఎంఆర్ బాలికల జూనియర్ కళాశాల టాపర్స్‌ను అభినందించి సంక్షేమాధికారి

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.



టిఎంఆర్ బాలికల జూనియర్ కళాశాల టాపర్స్‌ను జిల్లా మైనారిటీ సంక్షేమాధికారి మేరాజ్ మొహమ్మద్ అభి నందించారు. మంగళవారం జిల్లా మైనారిటీ సంక్షేమా ధికారి మేరాజ్ మొహమ్మద్ పెద్దపల్లి టిఎంఆర్ గర్ల్స్ జూనియర్ కాలేజీని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కళాశాలలో టాపర్‌గా నిలిచి సిఇసి మొదటి సంవత్సరం చదువుతున్న మానసను, ఎంఈసి చదువుతున్న ఆఫ్రిన్‌ను అభినందించారు. అనంతరం పిల్లలతో కలిసి భోజనం చేశారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ సుజాత, స్కూల్ ప్రిన్సిపాల్ భాగ్యలక్ష్మి, కాలేజీ వార్డెన్ షాహెదా, కళాశాల సిబ్బంది ఉన్నారు.

# అయిల్ ఫామ్ పంటలను సాగు చేయాలి

### నాస్కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:



జిల్లాలోని రైతులు వరి సాగు బదులుగా అయిల్ ఫామ్ పంటలను సాగు చేసి అధిక లాభాలు పోందాలని నాస్కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్ అన్నారు. మంగళవారం జిల్లా రైతు వేదికలో ఉద్యావన, పట్టు పరిశ్రమ శాఖ అధ్వర్యంలో ప్రీయునిక్ ప్రైవేటు లిమిటెడ్ ఏర్పాటు చేసిన అయిల్ ఫామ్ రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నాస్కాబ్ చైర్మన్ కొండురి రవీందర్ మాట్లాడుతూ అయిల్ ఫామ్ పంట సాగుతో తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలు పొందవచ్చని అన్నారు. ఆయిల్ ఫామ్ పంట వలన కలిగే ప్రయోజనాలను స్వయంగా తెలుసుకునేందుకు వీలుగా జిల్లా రైతులను మంత్రి కేటిఆర్ అశ్వరావుపేటకు పంపడం జరిగిందన్నారు. ఆయిల్ ఫామ్ పంట సాగు అన్ని విధాలుగా రైతులకు ప్రయెజనకరం అన్నారు. అయిల్‌ఫామ్ ఇండ్రస్టీస్ కంపెనీలతో మాట్లాడి ఇండస్ట్రీస్ ఏర్పాటుకు ప్రభుత్వం సహకరం అందించడం జరగుతుందుని తెలిపారు. తక్కువ నీరు, ఎక్కువ దిగుబడి, వీస్తృత మర్కెంటింగ్ అవకాశాలు, గిట్టుబాటు ధర పొందవచ్చని తెలిపారు. పంట వేసిన 4 సంవత్సరాల నుండి 25,30 సంవత్సరాల వరకు పంట క్రమం తప్పకుండా వస్తుందన్నారు. రైతులందరు లాభసాటి అయిన ప్రత్యామ్నాయ పంటలను సాగు చేయా లని సూచించారు. రైతుల సంక్షేమమే ప్రభుత్వ దేయ్యం అన్నారు. రైతులను చైతన్యం చేసే భధ్యత రైతుసమన్వయ సమితి సభ్యులు కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పి చైర్‌పర్సన్ న్యాలకొండ ఆరుణ, రైతు సమన్వయ సమితి జిల్లా అధ్యక్షుడు గడ్డ నర్సయ్య, మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ, కౌన్సిలర్ రాజిరెడ్డి, జిల్లా ఉద్యవన శాఖ అధికారి జ్యోతి, అధికారులు పాల్గొన్నారు.

## పూల పండుగలో 'రవి' ని మింగిన చెరువు

### అనాధలం అయ్యాం- ఆదుకోండి మమ్మ్ము ఆరు చేతులతో వేడుకుంటున్న నిరుపేదలు

బుగ్గారం, ప్రభాతవార్త :

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఎంతో సంబరంగా జరుగుతున్న బతుకమ్మ పూల పండుగ జగిత్యాల జిల్లా బుగ్గారం మండల కేంద్రానికి చెందిన ఒక నిరుపేద కుటుంబంలో తీవ్ర విషాదాన్ని నింపింది. అత్యంత నిరుపేదరికంలో అల్లాడుతున్న కస్తూరి రవి అనే యువకున్ని ఈ పూల పండుగ చెరువు రూపంలో మింగింది. కుటుంబ పెద్దను కోల్పోయి భార్య, ఇద్దరు చిన్నారులు దిక్కుతోచని స్థితిలో బిక్కుబిక్కుమంటున్నారు. పూర్తి వివరాల్లోకి వెళితే బుగ్గారం గ్రామానికి చెందిన కస్తూరి రవి కడు నిరుపేద కుటుం బంలో జన్మించారు. చిన్న తనంలోనే తల్లిని కోల్పోయాడు. తండ్రి కస్తూరి నర్సయ్య కూలి పనిచేస్తే కూడా పొట్ట గడవని పరిస్థితి. కస్తూరి రవి చిన్నప్పటి నుండి చదువు సంధ్యలు మాని కూలి పనిచేసి బ్రతికేది. పేదరికం లోనే పెండ్లి చేసుకోగా ఒక కొడుకు, ఒక బిడ్డ జన్మించారు. ఉండ టానికి ఇల్లు, పండడానికి మంచం, తినడానికి తిండి లేదు.



భార్యాపిల్లలతో సహా పస్తులతో కాలం గడుపు తున్నారు. చిన్నప్పటి నుంచి ఎదుర్కుంటున్న పేదరిక సమస్యల వలన మధ్యం త్రాగుడుకు కూడా బానిసయ్యాడు. ఈ సమస్యలతో భార్యా పిల్లల పరిస్థితి మరింత దారుణంగా మారింది. ఈనెల 2022 ఆక్టోబర్ 02న బతుకమ్మ పండుగ పూల కోసం బుగ్గారం మండల శివారులో గల బోయిని కుంట చెరువులో తామరపూలు తెంపబోయి ప్రమాదవశాత్తు చెరువులో పడి మృతి చెందాడు. అంత్యక్రియలకు కూడా డబ్బులు లేక దాతల సహాకారంతో కస్తూరి రవి మృత దేహానికి అంత్య క్రియలు నిర్వ హించారు. ఉండటానికి ఇల్లు లేక పోవడంతో పద్మశాలి కుల సంఘానికి చెందిన రేకుల షెడ్డే వారికి దిక్కయింది. దాతలు, గ్రామ స్తులు అంది స్తున్న సాయంతోనే పూట గడుపు తున్నారు. అత్యంత నిరుపేదరికంలో భర్తను కోల్పోయి భార్య, తండ్రిని కోల్పోయిన కొడుకు, బిడ్డలు తీవ్ర దిగ్బ్రాంతికి గురయ్యారు. ఎవరైనా దాతలు పెద్దమనస్సుతో ఆలోచించి తోచిన ఆర్థికసాయం చేసి మమ్ము ఆదు కోవాలని పేదరిక బాధిత కుటుంబీకులు, బుగ్గారం గ్రామ అబివృద్ధి కమిటి, గ్రామస్తులు ప్రార్థిస్తు న్నారు. ధనరూపంలో గాని, వస్తురూపంలో గాని, తోచిన సాయం అందజేసి వారిని ఆదుకొని, వారి జీవితాల్లో వెలుగులు నింపాలని కోరారు. దాతలు విరాళాలు, ఆర్థిక సహకారం పంపడానికి జిపే, ఫోన్‌పే, పేటిఎం నంబర్:8008002010, అలాగే అకౌంట్ నెం.135410100048539, ఐఎఫ్ఎసి కోడ్ నంబర్:యుబిఐఎన్ 0813541, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కస్తూరి లక్ష్మికి పంపగలరు.

## బీసిలకు 50% రిజర్వేషన్లు అమలు చేయాలి

### ఈ నెల 20న ఛలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి. బీసి సంక్షేమ సంఘం రాష్ట్రకార్యదర్శి ముసిపట్ల లక్ష్మినారాయణ

జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త :



పార్లమెంట్లో బీసి బిల్లు పెట్టి, చట్టసభల్లో 50% రిజర్వేషన్లు వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 20న పార్లమెంట్ వద్ద తలపెట్టిన ఛలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జాతీయ బీసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యులు ఆర్. కృష్ణయ్య పిలుపునిచ్చారు. కావున ఈ నెల 20న ఛలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని దీనికి సంబందించిన కార్యక్రమంలో బీసి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి ముసిపట్ల లక్ష్మినారాయణ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా జిల్లా కేంద్రంలోని ఆర్డీవో కార్యాలయ ఆవరణంలో మంగళవారం బిసి సంఘ నాయకులు ఛలో ఢిల్లీ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ముసిపట్ల లక్ష్మినారాయణ మాట్లాడుతూ పార్లమెంటు వద్ద ధర్నాతో పాటు అన్ని రాజకీయ పార్టీల నాయకులను కలిసి బీసి బిల్లు పెట్టాలని ఒత్తిడి తెస్తామని అన్నారు. బీసి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు జీకూరి శ్రీహరి, యువజన సంఘం జిల్లా అధ్యక్షులు కొక్కు గంగాధర్, విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు జాజాల రమేష్, యువజన సంఘం జిల్లా ప్రదాన కార్యధర్శి అనుమల్ల సంజయ్ సామ్రాట్, జిల్లా ఉపాధ్యాక్షుడు గుంటి గంగారాం, బీసి సంక్షేమ సంఘం పట్టణ అధ్యక్షులు తిరుపురం రాంచందర్ తదితరులు పాల్గొన్నారు.

## సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణి

చొప్పదండి ప్రబాతవార్త:

మండల పరిధిలోని ఆర్నకొండ గ్రామానికి చెందిన పలువురు లబ్దిదారులకు చొప్పదండి శాసన సబ్యులు సుంకె రవిశంకర్ సిఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణి చేశారు. ఈ మేరకు మద్దెల అనిల్, కాల్వ భూమయ్య, గంగాధర కనుకయ్య, చిలుక రాములు తదితరులకు రెండు లక్షల ముప్పై వేల రూపాయల చెక్కులను పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ మాచర్ల సౌజన్య వినయ్‌కుమార్, మాజీ జడ్పీటీసీ ఇప్పనపల్లి సాంబయ్య, టిఆర్ఎస్ నాయకులు తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, గడ్డం చుక్కారెడ్డి, రాపెల్లి ఐలయ్య, దండె క్రిష్ణ, గోవులకొండ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులకు నిదులు మంజూరు

చొప్పదండి ప్రబాతవార్త:



చొప్పదండి నియోజక వర్గం లోని పలు మండలాలలో అభివృద్ధి పనులకు నిధులు మంజూరు అయ్యాయని చొప్పదండి శాసన సభ్యులు సుంకె రవిశంకర్ తెలిపారు. చొప్పదండిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మరమ్మత్తులకు 9.50 లక్షలు, గంగాధరలోని ఆరోగ్య కేంద్రం మరమ్మత్తులకు 11.50 లక్షలు, కోదురుపాక ఆరోగ్య కేంద్రానికి 10.80 లక్షలు, బోయినిపల్లిలోని ఆరోగ్య కేంద్రానికి 14.57 లక్షలు మంజూరుకాగా, మౌళిక వసతుల కల్పనకు మల్యాలకు 7.6 లక్షలు, కొడిమ్యాలకు 7.5 లక్షలు, గుమ్లాపూర్‌కు 5.5 లక్షలు, మంజూరు అయ్యాయని తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్రావుకు, ఆర్థిక, వైద్య ఆరోగ్య శాఖమంత్రి హరిష్ రావుకు కృతజ్ఞతలు తెలిపారు.

మెటుపల్లి వార్త

## మృతుల కుటుంబాలను పరామర్శించి శ్రీధర్ బాబు

రామగిరి, అక్టోబర్ 18, ప్రభాతవార్త



రామగిరి మండలంలోని సెంటీనరీకాలనీ స్థానిక శ్రీ కోదండ రామాలయ ప్రధాన అర్చకులు వేణుమనోహరాచార్యులను, అదే విధంగా పలువురు మృతుల కుటుంబాల సభ్యులను మంథని ఎమ్మెల్యే దుద్ధిళ్ల శ్రీధర్ బాబు మంగళవారం పరామర్శించారు. వివారల్లోకి వేళ్ళితే రామగిరి మండలంలోని సెంటీనరీకాలనీలో గల శ్రీ కోదండ రామాలయ ప్రధాన అర్చకులు వేణుమనోహరాచార్యులు పెద్ద కుమారుడు గత మంగళవారం అనారోగ్యంతో బాధపడుతూ ఆసుపత్రిలో మరణించారు. కాగా మంగళవారం వారి ఇంటికి వేళ్ళిన మంథని ఎమ్మెల్యే దుద్ధిళ్ల శ్రీధర్ బాబు అర్చకులు వేణుమనోహరాచార్యులను వారి కుటంబంను పరామర్శించి సానూభుతి వ్యక్తం చేశారు. అనంతరం మృతుని కుమారుడి చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్ళు అర్పించారు. అదే విధంగా మండలంలోని పలువురు మృతుల కుటుంబాల సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఆయన వెంట పన్నూరు ఎంపిటీసీ చిందం మహేష్, మండల అధ్యక్షులు, పట్టణ అధ్యక్షులు కాట సత్యం, ఐఎన్‌టీయూసీ ఓసిపి2 ఫిట్ సెక్రటరీలు మంగయ్య, ఊయాల కుమార్‌స్వామి గౌడ్, నాగేపల్లి మాజీ సర్పంచ్ బాబు రావు, తులసీ రాంగౌడ్, తదితరులున్నారు.

## మృతుడికి నివాళులర్పించి సునీల్‌రెడ్డి

రామగిరి, అక్టోబర్ 18, ప్రభాతవార్త



సెంటీనరీకాలనీ స్థానిక శ్రీ కోదండ రామాలయ ప్రధాన అర్చకులు వేణుమనోహరాచార్యులను మంగళవారం మంథని చంద్రుపట్ల సునీల్‌రెడ్డి పరామర్శించి వారి కుమారుడికి నివాళులర్పించారు. వివారల్లోకి వేళ్ళితే రామగిరి మండలంలోని సెంటీనరీకాలనీలో గల శ్రీ కోదండ రామాలయ ప్రధాన అర్చకులు వేణుమనోహరాచార్యులు పెద్ద కుమారుడు గత మంగళవారం అనారోగ్యంతో బాధపడుతూ ఆసుపత్రిలో మరణించారు. కాగా మంగళవారం వారి ఇంటికి వేళ్ళిన బీజేపి రాష్ట్ర నాయకులు చంద్రుపట్ల సునీల్ రెడ్డి అర్చకులు వేణుమనోహరాచార్యులను వారి కుటంబ సభ్యులను పరామర్శించి సానూభుతి వ్యక్తం చేశారు. అనంతరం మృతుని చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్ళు అర్పించారు. ఆయన వెంట మూల్మురి శ్రీనివాస్ తదితరులున్నారు.

## మునుగోడు నియోజకవర్గంలో బిఎస్పి ప్రచారం

మెట్‌పల్లి - ప్రభాతవార్త :

మునుగోడు ఉప ఎన్నికల సందర్భంగా మునుగోడు నియోజకవర్గంలో నారాయణపూర్ మండల కేంద్రంలో బహుజన సమాజ్ పార్టీ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు పుప్పాల లింబాద్రి ఆధ్వర్యంలో మంగళవారం నాయకులు, కార్యకర్తలు ప్రచారం నిర్వహించారు. బిఎస్పి అభ్యర్థి అందోజి శంకరాచారితో సహా గడగడపకు వెళ్ళి ఏనుగు గుర్తుకు ఓటు వేసి బిసి వర్గానికి చెందిన ముద్దుబిడ్డ శంకరాచారిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ధర్మపురి నియోజకవర్గ ఇంచార్జి నక్క విజయ్, నాయకులు బత్తుల లక్ష్మణ్, మారంపల్లి శ్రీధర్, బుడత నవీన్, బర్ల భువనేందర్, పోడేటి చైతన్య, రమేష్, కార్తీక్, భార్గవ్ రాజు, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన తిమ్మాపూర్ మాజీ సర్పంచ్ గంకిడి

తిమ్మాపూర్, ప్రభాతవార్త:



కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం తిమ్మాపూర్ గ్రామ మాజీ సర్పంచ్ గంకిడి లక్ష్మారెడ్డి తన అనుచరులతో కలిసి కరీంనగర్ మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్, కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు డా.కవ్వంపల్లి సత్యనారాయణ ఆధ్వర్యంలో మునోగడు నియోజకవర్గం చౌటుప్పల్ లో టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరగా వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా గంకిడి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ గత ఎన్నికల్లో మానకొండూర్ స్థానిక ఎమ్మెల్యే గెలుపు కోసం కష్టపడి పనిచేస్తే గెలిచిన తర్వాత ఇతర పార్టీల నుండి వచ్చిన రియల్ ఎస్టేట్ మాఫియా, భూ మాఫియా, ఏజెంట్లకు,బ్రోకర్లకు పదవులు అమ్ముకొని అతని గెలుపు కోసం పనిచేసిన నాయకులను అనేక విధాలుగా అవమానించడంతో తెరాస పార్టీకి రాజీనామా చేసి నేడు కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది, రాబోయే ఎన్నికల్లో ప్రజా నాయకుడు డా.కవ్వంపల్లి, పొన్నం ప్రభాకర్ ల గెలుపు కోసం కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం పనిచేస్తాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు రమణారెడ్డి, ఎంపీటీసీ బండారి రమేష్, మాజీ సర్పంచ్ బుడిగే కొందయ్య, గోపు మల్లారెడ్డి, మామిడి అనిల్ కుమార్, గవ్వ రాజేందర్‌రెడ్డి, చిన్న బోయిన రవి, నగునూరి శ్రీనివాస్,ఆశిక్, కిరణ్ యాదవ్, మధు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## తడిపొడి చెత్తపై మున్సిపల్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం

మెట్‌పల్లి - ప్రభాతవార్త :



తెలంగాణ ప్రభుత్వం ఆదేశాల మేరకు పట్టణంలోని 10,14,23 వార్డులో తడి, పొడి చెత్తను వేర్వేరుగా చేసి చెత్త సేకరణ ఆటోలో వేయాలని మంగళవారం మున్సిపల్ ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. ఇట్టి కార్యక్రమానికి ఆర్డీఒ వినోద్‌కుమార్, తహసీల్దార్ సత్యనారాయణ, మున్సిపల్ చైర్‌పర్సన్ రాణవేని సుజాత సత్యనారాయణ, వైస్‌చైర్మెన్ చంద్రశేఖర్‌రావు, కమీషనర్ సమ్మలు పాల్గొని ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం పోలీస్ స్టేషన్ సమీపంలో కళానగర్ వీధిలో హరితహరం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటారు. అనంతరం ఆర్డీఒ వినోద్‌కుమార్ మాట్లాడుతూ మెట్‌ఫల్లి పురపాలక సంఘు, పట్టణ ప్రజలు సహకరించి ఉత్తమ మున్సిపాలిటిగా పేరు తెచ్చేలా పట్టణ ప్రజలు, మహిళలు, పారిశుద్ధ్య కార్మికులు సహకరించాలని, తడిపొడి చెత్త సేకరణలో తప్పకుండా ఆకుపచ్చ డబ్బాలో తడిచెత్తను, నీలం రంగు డబ్బాలో పొడి చెత్తను వేసి పరిశుభ్రమైన ఆరోగ్యవంతమైన మున్సిపాలిటిగా పేరు తేవడానికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఇప్పటి వాతావరణ పరిస్థితులు డెంగ్యూ, ఇతరత్రా విష జ్వరాలు ప్రబలుతున్న నేపథ్యంలో ఎక్కడపడితే అక్కడ చెత్త వేయవద్దని మున్సిపల్ సిబ్బంది సాయంతో వార్డులో వచ్చే ఆటో తడిచెత్త, పొడి చెత్తను వేర్వేరుగా చేసి ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిరల్లు ఆర్మూర్ పోచయ్య, ఒజ్జల బుచ్చిరెడ్డి, ఆర్పీలు, మున్సిపల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## పంట పొలాలు పరిశీలించిన వ్యవసాయ ఆధికారి

మల్లాపూర్ - ప్రభాతవార్త :

మండలంలోని ముత్యంపేట గ్రామంలోని వరి పొలాలను వ్యవసాయ అధికారి లావణ్య మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆధిక వర్షాలు కురిసినందున సన్నగింజ రకాలలో కాటుక తెగులు, కంకిపల్లి ఆశించే అస్కారమున్నందున వరి పంట ఈని తర్వాత ఒకసారి స్పైరోమెసిఫెన్ 1మి.లీ, ప్రొపికొనజోల్ 1మి.లీ నీటిని కలిపి పిచికారి చేసుకోవడం వల్ల గింజమచ్చ తెగులు, కంకినల్లి అదుపు చేయవచ్చన్నారు. ఈ కార్యక్రమంఓల ఎఇఒ సంధ్య, రైతులు రాజేశ్వర్‌రెడ్డి, లక్ష్మారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ చైతన్య లో ఫార్మసీ వారోత్సవాలు

తిమ్మాపూర్,ప్రభాతవార్త :




తిమ్మాపూర్ మండలం ఎల్ఎండీ కాలనీలో గల శ్రీ చైతన్య ఫార్మసీ కళాశాలలో జరుగుతున్న ఫార్మసీ వారోత్సవాల్లో రెండవ రోజు కార్యక్రమంలో ముఖ్యఅతిధులుగా కాకతీయ యూనివర్సిటీ మాజీ ప్రిన్సిపాల్స్ జి.అచ్చయ్య, సి.విరేశంలు హాజరయ్యారు. ఈ సందర్భంగా వీరు సంయుక్తంగా ఫార్మసీ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. ఫార్మసీ రంగం అభివృద్ధి, ఉద్యోగాల కల్పన గురించి అవగాహన కల్పించారు. అనంతరం కళాశాల చైర్మన్ ముద్దసాని రమేష్‌రెడ్డి మాట్లాడుతూ ఫార్మసీ విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్ ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ అప్పారావు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## నిత్యావసర సరుకులు పంపిణీ చేసిన ఏగోలపు కుమార్‌గౌడ్ చారిటబుల్ ట్రస్ట్

ఎలిగేడు,ప్రభాతవార్త :



జూలపల్లి మండలం పెద్దపూర్ గ్రామంలో ఎస్‌సీ కాలనీలో నివాసముంటున్న పేద కుటుంబానికి చెందిన సావనపల్లి మహేష్(28 సంవత్సరాలు) గత కొన్ని రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందారు. మంగళవారం ఏగోలపు కుమార్‌గౌడ్ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో ట్రస్టు అధ్యక్షుడు ఏగోలపు సదయ్యగౌడ్ మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి బియ్యం,నెలకు సరిపడా నిత్యావసర సరుకులను ఇవ్వడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి మానవత దృక్పథంతో స్పందించిన ఏగోలపు కుమార్‌గౌడ్ చారిటబుల్ ట్రస్టు అధ్యక్షుడు ఏగోలపు సదయ్యగౌడ్‌కి మృతుడి కుటుంబ సభ్యులు,గ్రామస్థులు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో బుర్ర మహేష్‌గౌడ్, తీగల అశోక్ గౌడ్, గడ్డమిది మహేష్‌గౌడ్, వడ్లకొండ రాజహాళిగౌడ్, ఉయ్యాల పర్శరాములు గౌడ్, సాగర్‌గౌడ్,శ్రీనివాస్‌గౌడ్,గడ్డమిది నరేష్, దగ్గుల తిరుమల్,ఎండి పారుక్,బుర్ర నరేష్‌గౌడ్, శ్రీనివాస్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసి రిక్వెస్ట్ స్టాంపుల్ని మార్చాలంటూ టిజెఎస్ ఆధ్వర్యంలో డిఎంకి వినతి పత్రం

మెట్‌పల్లి టౌన్ - ప్రభాతవార్త :



పట్టణంలోని ప్రయాణీకులకు ఇబ్బందిని, ప్రమాదాల్ని కల్గిస్తున్న ఆర్టీసి రిక్వెస్ట్ స్టాంపుల్ని మార్చాలని తెలంగాణ జన సమితి పట్టణాశాఖ ఆధ్వర్యంలో మెట్‌పల్లి డిపో ఇంచార్జి మేనేజర్ మేనేజర్ ప్రసూన లక్ష్మికి మంగళవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పట్టణాధ్యక్షుడు పసూనూరి శ్రీనివాస్ మాట్లాడుతూ ఆర్టీసి డిపో ఆవిర్భావం నాటి నుండి పాత బస్టాండ్, వెల్లుల్లరోడ్, బస్‌డిపో చౌరస్తాలో ఉన్న ఆర్టీసి రిక్వెస్ట్ స్టాంపులు ప్రస్తుతం పెరిగిన ట్రాఫిక్‌కి అనుకూలంగా లేకపోవడంతో పాటు ప్రమాదాలు కూడా కల్గిస్తున్నందున వాటిని ముందుకు మార్చాల్సిన అవసరం ఉందన్నారు. పాత బస్టాండ్, బస్ డిపో చౌరస్తాలో మహిళలకు, వృద్ధులకు కూర్చునేందుకు అనుకూలంగా ఉండేలా బస్ షెల్టర్లు కూడా నిర్మించాలని మేనేజర్‌ను ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో టిజెఎస్ యువజన సమితి అధ్యక్షుడు వన్నెల శశి, జన సమితి నాయకులు తోగిటి లక్ష్మినారాయణ, బొడ్డు సుధాకర్, పర్రె శంకర్, మైలారం లక్ష్మణ్, రాంపల్లి శ్యామ్, మ్యాన సతీస్, పసునూరి నర్సయ్య, చౌదరి, పాల్గొన్నారు.

# అరుదైన కళకు దక్కిన అపూర్వ గౌరవం

**- త్రీడీఆర్ట్ కళాకళాకారుడు శివరామకృష్ణ**



**మంథని - ప్రభాతవార్త**

కాంగ్రెస్ పార్టీ అధినేత రాహూల్‌గాంధీ నిర్వహిస్తున్న భారత్‌జోడో యాత్రలో భాగంగా 1000కిలోమీటర్ల మార్కువద్ద తాను వేసిన పిల్లర్ ఆఫ్ హోప్ త్రీడీ ఆర్ట్‌ను రాహూల్‌గాంధీ చూసి తనను అభినందించిన సంఘటన మరువలేనిదని రాహూల్‌గాంధీ స్వయంగా తిలకించటంతో అరుదైన కళకు దేశవా ్యప్తంగా గుర్తింపు లభించిందని త్రీడీ ఆర్ట్ కళాకారుడు డాక్టర్ సింగారపు శివరామకృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. భారత్‌జోడో యాత్రలో బాగంగా కర్నాటకలోని బళ్లారి వద్ద 1000కిలోమీటర్ల మార్కు దాటిన క్రమంలో మంథని ఎమ్మెల్యే కర్నాటక కాంగ్రెస్ ఇంఛార్జ్ శ్రీధర్‌బాబు సహాకారంతో తాను త్రీడీఆర్ట్‌తో రాహూల్‌గాంధీకి స్వాగతం పలుకటం జరిగిందన్నారు. ఈ సందర్భంగా తాను రాహూల్‌గాంధీతో కలసి నడవటం జరిగిందని ఈ క్రమంలో దేశాభివృది ్దలో యువత పాత్ర గురించి యువత ఉన్నత ఆలోచనలు ఆశయాలు సత్యం, సమానత్వం, ఐకమత్యం అనే అంశాలను ప్రజల్లోకి తీసుకెళ్లటం గురించి చర్చించినట్లు ఆయన తెలిపారు. తనకు అపూర్వ అవకాశం కల్పించిన ఎమ్మెల్యే శ్రీధర్‌బాబుకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపాడు.

# గ్రామపంచాయతీలకు నిధుల కేటాయింపు పట్ల హర్షం

**మంథని రూరల్ - ప్రభాతవార్త**

రాష్ట్రముఖ్యమంత్రి కెసిఆర్ పెద్దపల్లి జిల్లాలోని గ్రామపంచాయతీల అబివృద్ధి కోసం ఒక్కొక్క పంచాయతీకి రూ.10లక్షలు ఇస్తానని చెప్పిన విధంగా నిదుల మంజూరుకు జీవో విడుదల చేయటం పట్ల మంథని మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు కనవేన శ్రీనివాస్ హర్షం వ్యక్తం చేశారు. ఇటీవల పెద్దపల్లి కలెక్టరేట్ ప్రారంభోత్సవ సమయంలో జడ్పీ చైర్మన్ పుట్ట మధు గ్రామపంచాయితీల అభివృద్ధి కోసం నిదులు కేటాయించాలని కోరిన వినతి మేరకు ముఖ్యమంత్రి నిధులు మంజూరు చేస్తూ జీవో జారీచేయటం సంతోషకరమన్నారు. తమ కోసం జడ్పీ చైర్మన్ పుట్ట మదు ముఖ్యమంత్రిని కోరి నిధులు మంజూరు చేయించినందుకు జడ్పీచైర్మన్‌కు సర్పంచ్‌ల పక్షాన కృతజ్ఞతలు తెలిపారు.

# తెలంగాణ ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షునిగా రాజిరెడ్డి

**మంథని రూరల్ - ప్రభాతవార్త**



తెలంగాణ ఉద్యమకారుల ఫోరం మంథని మండల అధ్యక్షునిగా గోగుల రాజిరెడ్డిని నియమిస్తూ రాష్ట్ర అద్యక్షుడు చీమ శ్రీనివాస్ ఆదేశాల మేరకు జిల్లా అద్యక్షుడు గుండేటి అయిలయ్యయాదవ్,ప్రధానకార ్యదర్శి వేల్పుల గట్టయ్య మంగళవారం నియామాక పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా రాజిరెడ్డి మాట్లాడుతూ మంథని మండలంలో తెలంగాణ ఉద్యమ కారులను ప్రభుత్వం గుర్తించే వరకు పోరాటం చేస్తామన్నారు. తన ఎన్నికకు సహాకరించి రాష్ట్ర కార్యదర్శులు గుడిసె గట్టయ్యయదవ్, మంథని విజయ్‌కుమార్,పెండెం రాజేశ్, జిల్లా కార్యదర్శులు మంథని సంపత్, సాయికుమార్‌లకు కృతజ్ఞతలు తెలిపారు.

# మృతుల కుటుంబాలను పరామర్శించిన సునిల్‌రెడ్డి

**మంథని - ప్రభాతవార్త**



మంథని పట్టణంలో ఇటీవల మృతిచెందిన పలువురి కుటుంబ సభ్యులను మంగళవారం బిజెపి రాష్ట్ర నాయకుడు చందుపట్ల సునిల్‌రెడ్డి పరామర్శించారు. బోయినిపేటకు చెందిన మారెడుగొండ శ్రీనివాస్, ఏర వేన రాజలింగు, నాయిబ్రాహ్మణ సంఘం నాయకుడు విష్ణుభక్తుల వెంకటరాజం అంబేడ్కర్ నగర్‌లో ఎబివిపి మాజీ అద్యక్షుడు శివకుమార్ తల్లి మరణించగా వారి కుటుంబసభ్యులను పరామర్శించారు. ఆయన వెంట బిజెపి నాయకులు ఎడ్ల సదాశివ్, నాంపల్లి రమేశ్, కోరబోయిన మల్లికార్జున్, చిలువేరి సతీష్‌కుమార్ ఉన్నారు.

# ప్రపంచ శాంతి కోసం ప్రార్ధనలు చేయాలి

**చొప్పదండి, ప్రభాతవార్త**



ప్రపంచ శాంతి కోసం ప్రతి ఒక్క క్రైస్తవుడు విధిగా ప్రార్ధనలు చేయాలని అంతర్జాతీయ క్రైస్తవ ఆధ్యాత్మిక బోధకులు ఎబినేజర్ శాస్త్రీ అన్నారు. పట్టణంలోని హోలిషాలోమ్ చర్చిలో బిషప్ శాంతికుమార్ ఆద్వర్యంలో ఫ్యామిలి బ్లెస్సింగ్ సమావేశం నిర్వహించగా, ఆయన ముఖ్య అథితిగా హజరై మాట్లాడారు. క్రైస్తవులకు ప్రార్ధన బలమైన ఆయుదమని ఏ సమస్య అయిన ప్రార్ధనతోనే పరిష్కరించుకోవాని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా నియోజక వర్గ పాస్టర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఎబినైజర్‌తో పాటు శాంతికుమార్ దంపతులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నిర్వహకులు గుండేటి శాంతికుమార్, నియోజక వర్గ పాస్టర్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు ఎజ్రా మల్లేశం, ప్యాట యాదిప్రకాష్, జోగు దేవాదాస్, అజయ్ పాల్గొన్నారు.

# కళాశాల అభివృద్దిలో విద్యార్ధుల తల్లిదండ్రుల పాత్ర కీలకం

**మంథని - ప్రభాతవార్త**



మంథని ప్రభుత్వ డిగ్రీ కళాశాల అభివృద్ధికి విద్యార్థుల తల్లిదండ్రుల పాత్ర చాలా కీలకమని విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు బాటలు వేయటానికి అవసరమైన సూచనలు, సలహాలు ఇవ్వాలని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్స్‌పాల్ ఎండి తాహెర్ హుస్సేన్ అన్నారు. మంగళవారం కళాశాల ఆవరణలో తల్లిదండ్రుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సదర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 28, 29వ తేదీల్లో కళాశాలలో న్యాక్ బృందం పర్యటన ఉందని ఆరోజు విద్యార్థుల తల్లిదండ్రులు హాజరుకావాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో విద్యార్దుల తల్లిదండ్రులు శ్రీధర్‌రావు, పెరుమాండ్ల సమ్మయ్య, బోయిని మల్లేశ్వరి తో పాటు అధ్యాపకులు పాల్గొన్నారు.

# ఇంటి పన్నులు తగ్గించాలని కమిషనర్‌కు వినతి

**చొప్పదండి ప్రభాతవార్త**



పట్టణ కేంద్రంలోని పెరిగిన ఇంటి పన్నులు తగ్గించాలని కోరుతూ మున్సిపల్ ఇంటి పన్ను బాధితుల ఐక్య కార్యా చరణ సమితి ఆధ్వర్యంలో కుల సంఘాల అధ్యక్షులతో కలిసి మున్సిపల్ కమీషనర్ శాంతి కుమార్, మున్సిపల్ చైర్‌పర్సన్ గుర్రం నీరజలకు మంగళవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఐక్య కార్యా చరణ సమితి నాయకులు మాట్లాడుతూ పురప్రజల మైన మేము గతంలో చెల్లించిన పన్నులు సంవత్సరానికి 5 శాతం నుండి 10 శాతం పెంపు ఉండగా ప్రసుత్తం ఏ ఇంటి యజమానిని అడిగిన గత సంవత్సరం కడుతున్న పన్నుకు 6 నెలలకే 10 శాతం పెరిగి కట్టలేని పరిస్థితి ఏర్పడిందని వాపోయారు. పట్టణంలో 80 శాతంకు పైగా గ్రామీణ నేపథ్యం కలిగిన చేనేత, బీడి కార్మికులు, వ్యవసాయ ఆధారిత కుటుంబాలు, చిరువ్యాపారులు, కూలీలు నివాసం ఉండగా భువన్ సర్వే ద్వారా వేసిన పన్నులు సామాన్యుల నెత్తిన గుదిబండగ మారాయని గత గ్రామ పంచాయితిలో విధించిన పన్నులకు 5 శాతం నుండి 10 శాతం మాత్రమే పెంచి ఇంటి పన్ను విధించేలా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో రిటైర్డు డిసిఒ గుర్రం ఇంద్రసేనా రెడ్డి, ఐక్యకార్యచరణ సమితి సభ్యులు కొల్లూరి ఆనందం, చేపూరి సత్యనారాయణ, కటుకంమహేష్, ఎన్నం మునిందర్, పద్మశాలి సంఘం అధ్యక్షులు దండె రాజయ్య, రెడ్డి సంఘం అధ్యక్షులు గుర్రం రవీందర్ రెడ్డి,వైశ్య సంఘం అద్యక్షులు సిరిపురం రాజు, ముదిరాజ్ సంఘం అధ్యక్షులు మంద అంజయ్య , గౌడ సంఘం డైరెక్టర్ బొడిగే హన్మంతు, మేదరి సంఘం అధ్యక్షులు మొలుమూరి రమేష్, నాయిబ్రాహ్మణ సంఘం అద్యక్షులు గర్శకుర్తి రాజయ్య, కుమ్మరి సంఘం అద్యక్షులు తాళ్లపెల్లి రాజమల్లు, అంబేద్కర్ సంఘం అధ్యక్షులుపెద్దెల్లిశ్రీనివాస్, పవర్‌లూమ్ కార్మిక సంఘం అధ్యక్షులు మారంపెల్లి నాగభూషణం, వర్తక సంఘం అధ్యక్షులు ఎన్నం శ్రీనివాస్, నాయకులు గుర్రం మల్లారెడ్డి, బత్తిని ప్రశాంత్, నార్ల శివ, చిల్లశ్రావణ్, సిరిపురం శ్రీనివాస్, కొక్కుల రామ్మోహన్, బొల్లం సాంబమూర్తి, పిట్టల వెంకటేష్, దండె శ్రీనివాస్, తాటిపెల్లి శివ,తాటిపెల్లి అంజయ్య, కల్లెం భూంరెడ్డి, ఇప్పనపల్లి రాజేశం, బొద్దుల వెంకటేశం, ఒల్లాల నాగేష్, లక్ష్మినారాయణ, రాజేశం పాల్గొన్నారు.

# తడి, పొడి చెత్తను వేరు వేరుగా చెత్తబుట్టల్లో వేయాలి

**చొప్పదండి ప్రభాతవార్త**




పట్టణంలోని స్వచ్ఛ సర్వేక్షన్ కార్యక్రమంలో భాగంగా 5వ వార్డు ఇందిరానగర్ కాలనీలో వార్డు కమీషనర్ శాంతి కుమార్, కౌన్సిలర్ బిజిలి అనిత తిరుపతి ఆద్వర్యంలో స్వచ్ఛ సర్వేక్షన్ కార్యక్రమం పై ప్రజలకు అవగాహాన కల్పించారు. వార్డు కౌన్సిలర్ బిజిలి అనిత తిరుపతి మాట్లాడుతూ తడి చెత్త, పోడి చెత్తను వేరు వేరుగా చెత్తబుట్టల్లో వేయాలని మీ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. బహిరంగ మల మూత్ర విసర్జన చేయరాదని అందరూ తప్పకుండా మరుగుదొడ్లు ఉపయోగించాలని లేనివారు నిర్మించుకోవాలని దానికి అయిన ఖర్చు ప్రభుత్వం ఇస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వార్డు ఆఫీసర్ పుష్ప, శివాని, వసంత, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# ముద్ద చర్మ వ్యాధి వైద్య శిబిరం

**చొప్పదండి ప్రభాతవార్త**



మండల పరిధిలోని కొలిమికుంట గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ద్వారా పశువులకు ముద్ద చర్మ వ్యాదులు రాకుండా ముందు జాగ్రత్తగా వైద్య శిభిరం ఏర్పాటు చేసి పశువులకు వైద్య సిబ్బంది చికిత్స చేసి మందులు రైతులకు సర్పంచ్ తాళ్లపలి సుజాత శ్రీనివాస్ గౌడ్ ఎంపిటిసి తోట కోటేష్ అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ సత్తు తిరుపతి, రైతు సమన్వయ అద్యక్షులు సత్తు తిరుపతి, వైద్య సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

# విద్యార్థులచే జిల్లా స్థాయి రోల్‌ప్లే కార్యక్రమం



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** జగిత్యాల జిల్లా కేంద్రంలోని స్థానిక టీచర్స్ భవన్లో పాపులేషన్ ఎడ్యుకేషన్ సెల్,ఎస్.సి.ఇ.ఆర్ వారి సూచనలను అనుసరించి జిల్లా స్థాయిలో డ్రగ్స్ వల్ల కలిగే నష్టాలు,మంచి పోషణ,స్వచ్ గ్రామం,సెల్‌ఫోన్,ఇంటర్నేట్ సేఫ్టీ మెజర్స్ వంటి అంశాలపై జిల్లాలో చదువుతున్న 9వ తరగతి చదువుతున్న విద్యార్థులచే "రోల్‌ప్లే" కార్యక్రమాన్ని మంగళవారం జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా విద్యాశాఖ అధికారి జగన్మోహన్ రెడ్డి మాట్లాడుతూ రోల్‌ప్లే కార్యక్రమంలో నిర్వహించినటువంటి పాత్రల్ని నిజజీవితంలో అన్వయించుకునే విధంగా చూడాలని,విద్యార్థులందరూ కూడా ఎలాంటి డ్రగ్స్‌కి బానిసలు కాకుండా,సెల్‌ఫోన్‌కి దూరంగా ఉంటూ ఇంటర్నెట్ సేఫ్టీ మెజర్స్‌ను పాటిస్తూ,మంచి పరిశుభ్రతను పాటిస్తూ ఉన్నతమైనటువంటి స్థానాలలో



భవిష్యత్తును తీర్చిదిద్దుకోవవాలని ఈ సందర్భంగా అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లాలో ఉన్న వివిధ పాఠశాలల నుండి రోల్‌ప్లే కార్యక్రమంలో 9వ తరగతి పిల్లలు పాల్గొన్నారు.ఇట్టి రోల్‌ప్లేలో జిల్లా మొదటిస్థానంలో కేజిబీవి కొడిమ్యాల,రెండవ స్థానంలో కేజిబివి రాయికల్,మూడవ స్థానంలో టిఎస్ఎంఎస్ మోడల్ స్కూల్ కండ్లపల్లి సంబంధించిన 9వ తరగతి విద్యార్థులు విజయం సాధించారు.ఈ కార్యక్రమంలో మొదటి స్థానంలో ఉన్న కెజిబివి కొడిమ్యాల్ త్వరలో నిర్వహించే రాష్ట్ర స్థాయిప్లే రోల్‌లో పాల్గొనే అవకాశం పొందింది.జిల్లాస్థాయి కార్యక్రమంలో జడ్జిలుగా జిల్లా కో ఆర్డినేటర్ అనుపమ,పిఎస్‌హెచ్ఎం ఎలిగేటి రాజేంద్రప్రసాద్,ఇంటర్ బాయ్స్ కాలేజ్ ప్రిన్సిపల్ దాసరి నాగభూషణం,వ్యవహరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కో ఆర్డినేటర్ కొక్కుల రాజేష్‌దేవేంధర్ రెడ్డిలు పాల్గొన్నారు.

# ఆర్జీ3, ఏపిఎలో 53వ రక్షణ పక్షోత్సవాలు

- ప్రతిక్షణం రక్షణ సూత్రాలు పాటించడం అందరి బాధ్యత:అల్లి రాజేశ్వర్
- గడ్డిపోరంతా గాయం కాకుండా రక్షణతో విధులు నిర్వహించాలి: తుమ్మనపల్లి శ్రీనివాస్



**రామగిరి, సెప్టెంబర్ 18, ప్రభాతవార్త:** ప్రతిక్షణం రక్షణ సూత్రాలను పాటింస్తూ, గడ్డిపొరంతా గాయం కాకుండా రక్షణతో విధుల్లో నిర్వహించాలని బెల్లంపల్లి రీజియన్ జీఎం క్వాలిటీ అల్లి రాజేశ్వర్, ఐఅండ్ పిఎం జీఎం తుమ్మనపల్లి శ్రీనివాస్‌లు అన్నారు. వివరాల్లోకి వెళ్ళితే సింగరేణి సంస్థ వ్యాప్తంగా గత 14 నుంచి 28 వరకు రక్షణ పక్షోత్సవాలు నిర్వహింస్తోంది తెలిసిన విషయం అందులో భాగంగా రామగిరి మండలంలోని సింగరేణి సంస్థ ఆర్జీ3, ఏపిఎలో 53వ రక్షణ పక్షోత్సవాలను మంగళవారం నిర్వహించగా బెల్లంపల్లి రీజియన్ జీఎం క్వాలిటీ అల్లి రాజేశ్వర్ బృందం ఏపిఏ గనిని, ఆర్జీ3 పరిధిలోని ఓసిపి2 ఉపరితల గనిని ఐఅండ్ పిఎం జీఎం తుమ్మనపల్లి శ్రీనివాస్‌ల బృందం వేర్వేరుగా సందర్శించారు. ఈ సందర్భంగా వారు ముందుగా గనుల్లోని పని స్థలాలను పరిశీలించారు. అనతరం ఏపిఏ గని ఆవరణలో జీఎం ఎన్‌వికె.శ్రీనివాస్, ప్రాజేక్టు అధికారి కొలిపాక నాగేశ్వర్ రావుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో బెల్లంపల్లి రీజియన్ జీఎం క్వాలిటీ అల్లి రాజేశ్వర్ మాట్లాడుతూ సింగరేణి సంస్థలో ఉన్న లాంగ్‌వాల్ గనుల్లో కల్లా అత్యుత్తమ టేక్నాలజీతో ఏఎల్‌పి గనిని నడుస్తోందన్నారు. ఈ గనిలో ప్రతి ఒక్కరు వారికి అధికారులు కేటాయించిన పని స్థలాల్లో ప్రతిక్షణం రక్షణ సూత్రాలను పాటింస్తూ విధులు నిర్వహించి సంస్థ ఉత్పత్తి లక్ష్య సాధనకు కలిసి కట్టుగా కృషి చేయాలన్నారు. అనంతరం 53వ రక్షణ పక్షోత్సవాల్లో పలువురు కార్మికులు పని స్థలాల్లో రక్షణను చూపే లఘు నాటికను నిర్వహించారు. రక్షణ పక్షోత్సవాల్లో అదే విధంగా భాగంగా నిర్వహించిన పోటీల్లో గెలుపొందిన కార్మిక విజేతలకు బహుమతులను అందించారు. అదే విధంగా ఆర్జీ3 పరిధిలోని ఓసిపి2 ఉపరితల గనిని సందర్శనకు వచ్చిన ఐఅండ్ పిఎం జీఎం తుమ్మనపల్లి శ్రీనివాస్‌ల బృందంను ముందుగా స్వాంగతించారు. అనంతరం సభ్యులు వివిధ పని స్థలాలు పరిశీలించారు. ఈ సందర్భంగా పలువురు కార్మికులతో మాట్లాడి రక్షణ సూత్రాలు నిత్యం పాటిస్తున్నారా, తదితర విషయాలను తెలుసుకున్నారు. అనంతరం ఆర్జీ3 జీఎం తన్నీరు వెంకటేశ్వరరావు, ప్రాజేక్టు అధికారి మచ్చ్యగిరి నరేందర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ ఓసిపి2 గనిలో మొట్టమొదటి సారిగా నూతన టెక్నాలజీ గల ఇన్ ఫిట్ క్రషర్, స్పైడర్‌లను ప్రవేశపెట్టి ఉపయోగించడం జరుగుతుందన్నారు. అదే విధంగా 52వ రక్షణ పక్షత్సవాల్లో ఓసిపి2 కి పర్యావరణ ఉత్తమ సేఫ్టీ కి వచ్చిన రోలింగ్ షీల్డ్‌ను అందజేశారు. అదే విధంగా గ్రేడ్ టేస్ట్‌ల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులను అందజేశారు. ఈ వేర్వురు కార్యక్రమాల్లో టీబీజీకేఎసన ఏరియా ఉపాధ్యక్షులు గౌతం శంకరయ్య, బృందం సభ్యులు ఏజీఎం బి.డి.సుశాంత్, చక్రవర్తి, వెంకటేశం, డి.వి.క్రిష్ణయ్య, మరళీధర్, రాజు, వివి.ప్రసాద్, తదితరులున్నారు.

**ఆకట్టుకున్న లఘునాటిక దృశ్యం:** రక్షణ పక్షోత్సవాల్లో భాగంగా నిర్వహించిన సమావేశంలో ఓసిపి2లోని ఉద్యోగులు రక్షణతో ఉత్పత్తిని జయింద్దామని లఘునాటికను తాళ్లపల్లి నారాయణ, బత్తుల రమేష్, చారి, మల్లయ్య, రవికుమార్, రాంమూర్తిల బృందం ప్రదర్శించి ఓసిపి2 కార్మికులను అకట్టుకున్నారు.





## మునుగోడు ఎన్నికల ప్రచారంలో జమ్మికుంట మున్సిపల్ చైర్మన్



**జమ్మికుంట, ప్రభాత వార్త:** మునుగోడు నియోజకవర్గ ప్రజలు అభివృద్ధికి పట్టం కట్టాలని జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు అన్నారు. మునుగోడు ఎన్నికల ప్రచారంలో జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు తన అనుచరులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... దేశంలో ఎక్కడ లేని విధంగా తెలంగాణ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిందని ప్రతి ఇంటిలో సంక్షేమ పథకాలతో లబ్ధి పొందుతున్నారని అన్నారు. టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డిని ఆదరించి ఆశీర్వదించి గెలిపించాలని ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో దేశిని కోటి, మనోహార్ రావు తదితరులు పాల్గొన్నారు.

# రైతులు కోల్పోయిన ప్రభుత్వ పథకాలు అందించాలి: ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్

- రాహుల్ గాంధీ యాత్రను విజయవంతం చేయాలి: ఎమ్మెల్సీజీవన్ రెడ్డి



**రామగిరి, సెప్టెంబర్ 18, ప్రభాతవార్త:** బుధవారంపేట్ గ్రామంలోని 708 ఎకరాలకు సంబంధించిన రైతులకు గత ఐదు సంవత్సరాల నుంచి కోల్పోయిన ప్రభుత్వ పథకాల అన్నింటిని వేంటనే వారికి అందించాలని మంథని ఎమ్మెల్యే (ఏఐసీసీ కార్యదర్శి) దుద్దిళ్ల శ్రీధర్ బాబు,ఎమ్మెల్సీ జీవన్ రెడ్డిలు మంగళవారం డిమాండ్ చేశారు. అదే విధంగా రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్రను విజయవంతం చేయాలని అన్నారు. వివరాల్లోకి వేళ్ళితే రామగిరి మండలంలోని సెంటీనరీ కాలనీ రామగిరి గేస్ట్ హౌస్‌లో విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే శ్రీధర్ బాబు, ఎమ్మెల్సీ జీవనన రెడ్డిలు మాట్లాడుతూ రామగిరి మండల పరిధిలోని సింగరేణి సంస్థ ఆర్జీ3 బుధవారంపేట్ (రామయ్యపల్లి) గ్రామంలోని 708 ఎకరాల భూమిని గత ఐదు సంవత్సరాల క్రితం ఓసిపి2 విస్తరణలో భాగంగా అవార్డు పాస్ చేసి సేకరించిందని అన్నారు. అనంతరం వివిధ సమస్యలతో అవార్డును రద్దు చేసిందన్నారు. అయితే సింగరేణి సేకరణకు అవార్డు పాస్ చేయడంతో గతంలో ప్రభుత్వం వారికి ధరణిలో నమోదు చేయలేదని, దీంతో వారికి పాసుబుక్‌లు ఇవ్వలేదని అన్నారు. దీంతో గత ఐదు సంవత్సరాల నుంచి ప్రభుత్వం ద్వారా వచ్చే పథకాలు రైతు బంధు, రైతు భీమా, తదితర పథకాలు రైతులు కోల్పోయారని అన్నారు. మంగళవారం హైకోర్టు తీర్పుతో రైతుల సింగరేణి సేకరణకు సంబంధించి అవార్డు అయిన భూముల సమస్యల పరిష్కారం అయిందన్నారు. వేంటనే రైతులకు పాసు బుక్‌లను మంజూరు చేసి గత ఐదు సంవత్సరాల నుంచి కోల్పోయిన ప్రభుత్వ పథకాలను వేంటనే అందించాలన్నారు. అదే విధంగా బుధవారంపేట్ గ్రామంలో పలు అభివృద్ధికి రోడ్ల, డ్రైనేజీల ఇతరాత్ర అబివృద్ధికి సంబంధించి నిధులను మంజూరు చేయలని వారు డిమాండ్ చేశారు. అదే విధంగా తెలంగాణలో ప్రవేశించే రాహుల్ గాంధీ జోడో యాత్రలో రామగిరి మండలంలోని నుంచి పెద్ద ఎత్తున నాయకులు, కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు వారు కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రేస్ నాయకులున్నారు.

# అల్ఫోర్స్ ఇ - టెక్నో స్కూల్ విద్యార్థులు రాష్ట్రస్థాయి అర్చరీ పోటీలకు ఎంపిక



**కరీంనగర్ రూరల్, ప్రభాత వార్త:** క్రీడలు విద్యార్థులకు ఎంతో అవసరమని, వాటిలోని విషయాలను విధిగా తెలుసుకోవాలని ఘన విజయాల వైపు అడుగులు వేయాలని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా.వి. నరేందర్ రెడ్డి స్థానిక కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ - టెక్నో స్కూల్‌లో ఏర్పాటు చేసినటువంటి విద్యార్థుల అభినందన సభకు ముఖ్య అతిధిగా హజరైన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... విద్యార్థులకు ప్రాథమిక దశ నుండే క్రీడలోని వివిధ రంగాలలో శిక్షణ ఇప్పిస్తున్నట్లు తెలుపుతూ పాఠశాల స్థాయిలో అద్భుతమైన ప్రదర్శనను కనబర్చిన విద్యార్థులకు చేయూతనిచ్చి వివిధ స్థాయిలలో పాల్గొనేలా ప్రోత్సాహం అందిస్తున్నామని తెలిపారు. విద్యార్థులకు క్రీడలలో నైపుణ్యం కల్పించడానికై కావాల్సినటువంటి వనరులను సైతం సమకూర్చి విద్యార్థులకు పాఠశాల స్థాయిలో వివిధ పోటీలను నిర్వహిస్తూ వారిలో దాగి ఉన్న ప్రతిభను వెలికితీయడమే కాకుండా స్నేహపూర్వక వాతావరణాన్ని కల్పించడంలో సఫలీకృతులం అవుతున్నామని గర్వంగా తెలుపుతూ తద్వారా నూతన విషయాలను తెలుసుకునేందుకు ఆస్కారం ఉంటుందని తెలిపారు. ఇటీవల కాలంలో స్థానిక పాఠశాలలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా అర్చరీ అసోసియేషన్ వారు నిర్వహించినటువంటి ఉమ్మడి కరీంనగర్ జిల్లా పోటీలలో పాఠశాలకు చెందినటువంటి ఎం. శ్రీహాన్ రెడ్డి, పి, ప్రేమ్‌కాష్యప్, ఎన్. వైష్ణవి, కె. వర్షిక, కె. వందన విశేష ప్రతిభను కనబర్చడమే కాకుండా ఈనెల 23న రంగారెడ్డి జిల్లాలో నిర్వహింపబోయే రాష్ట్రస్థాయి పోటీలకు సైతం ఎంపికవ్వడం ఉమ్మడి కరీంనగర్ జిల్లాకే గర్వకారణమని అన్నారు. విద్యార్థుల ఎంపిక పట్ల హర్షం వ్యక్తం చేస్తూ విజేతలకు పుష్పగుచ్ఛాలతో పాటు ప్రశంసపత్రాలను అందజేసి రాష్ట్రస్థాయిలోను విశేషంగా రాణించి మొదటి స్థానాన్ని కైవసం చేసుకొని జాతీయ స్థాయి పోటీలకు అర్హత సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# కాంట్రాక్టు కార్మికులకు సకాలంలో బోనస్ చెల్లించాలి

**- కార్మిక శాఖ అధికారులను కలిసి సూర సమ్మయ్య**



**పాలకుర్తి, ప్రభాతవార్త:** కేశోరాం కాంట్రాక్టు కార్మిక సంఘం అధ్యక్షులు సూర సమ్మయ్య, ప్రధాన కార్యదర్శి కాల్వ అంజయ్య నేతృత్వంలో యూనియన్ నాయకులు మంగళవారం హైదరాబాద్‌లో కార్మిక శాఖ అధికారులను కలిసి కార్మికుల న్యాయమైన హక్కుల విషయంలో జోక్యం చేసుకోవాలని కోరడం జరిగింది. ఈ మేరకు సూర సమ్మయ ్య స్థానిక విలేకరులకు విడుదల చేసిన ప్రెస్ నోట్‌లో కేశోరాం యాజమాన్యం సకాలంలో కాంట్రాక్టు కార్మికులందరికీ దీపావళి బోనస్ చెల్లించాలని డిమాండ్ చేశారు. వీటితోపాటు కార్మికులకు ప్రధానమైనటువంటి బేసిక్స్, రేట్లు కల్పించాలని డిమాండ్ చేశారు. మంగళవారం హైదరాబాద్‌లో ఆయన తన యూనియన్ సహచరులను వెంట పెట్టుకొని కేంద్ర ప్రాంతీయ లేబర్ కమీషనర్ సునీల్ కుమార్ సాహు, రాష్ట్ర అదనపు లేబర్ కమీషనర్ గంగాధర్‌ను కలిశారు. వేర్వేరుగా ఇద్దరు అధికారులకు అందజేసిన వినతి పత్రంలో సూర సమ్మయ్య కేశోరాం కార్మికులకు దీపావళి బోనస్ ప్రధానమైనటువంటిదని వారితో పేర్కొన్నారు. సకాలంలో కార్మికులకు ఈ బోనస్ అందేలా యాజమాన్యంకు సూచించాలని ఆయన అధికారులను కోరారు. అలాగే గతంలో చార్టర్ ఆఫ్ డిమాండ్ యాజమాన్యంకు ఇవ్వడం జరిగిందని, న్యాయమైన పలు డిమాండ్లను యాజమాన్యం దృష్టికి తీసుకుపోవడం జరిగిందని, వాటి పరిష్కారం కోసం కార్మిక శాఖ అధికారులు కలుగ జేసుకోవాలని ఆయన కోరారు. వీటిలో అర్హులైనటువంటి కార్మికులకు క్వార్టర్స్, కార్మికుల పిల్లలకు ఉచిత విద్యతోపాటు 300 మందికి ఈఎస్ఐ, పిఎఫ్ అమలు, లోడింగ్ కార్మికులకు న్యాయం జరిగే విధంగా యాజమాన్యం సహకరించాలని ఆయన డిమాండ్ చేశారు. కార్మిక శాఖ అధికారులను కలిసిన వారిలో యూనియన్ ప్రధాన కార్యదర్శి కాల్వ అంజయ్య యాదవ్, వైస్ ప్రెసిడెంట్ దాడి పోచమల్లు, జాయింట్ సెక్రటరీ కట్కూరి సురేష్, రడపాక మల్లేష్, కలవేని కొంరయ్య, పెర్క తిరుపతి, ముల్కాల రాజేశం, తీగల తిరుపతి, కండె స్వామి, తిప్పని శ్రీనివాస్, తీగల సంపత్, దాడి బాపు తదితరులున్నారు.

# వినియోగదారుల సమస్యలకు సత్వర న్యాయం



**మల్యాల, ప్రభాత వార్త:** విద్యుత్ వినియోగదారులకు మెరుగైన విద్యుత్ సేవలను అందించడంతో పాటు విద్యుత్‌కు సంబంధించిన వివిధ సమస్యలను సత్వరమే పరిష్కరించడం తమ ధ్యేయమని విద్యుత్ వినియోగదారుల పరిష్కార వేదిక చైర్‌పర్సన్ ఈశ్వరయ్య అన్నారు. మంగళవారం మల్యాల మండలం రామన్నపేటలో విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదికకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మల్యాల విద్యుత్ సబ్ డివిజన్ పరిధిలోని వివిధ ఉప కేంద్రాల పరిధిలో గల వినియోగదారులు తమ సమస్యలపై 14 మంది వినతి పత్రాలను అందజేశారు. విద్యుత్ లైన్లు, సరఫరా, నాణ్యత తో పాటు పలు రకాల బిల్లింగ్ సమస్యలపై ఈ సందర్భంగా పలువురు వేదికలో అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. ఆయా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని ఈ సందర్భంగా చైర్‌పర్సన్ ఈశ్వరయ్య పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కమిటి మెంబర్ టెక్నికల్ అశోక్, నెంబర్ టెక్నికల్ కిషన్, భూమారెడ్డి, జిల్లా విద్యుత్ సూపరిండెంట్ వేణు మాదవ్, డివిజనల్ ఇంజనీర్ హరికృష్ణ, మల్యాల అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ జవహర్లాల్ నాయక్, విద్యుత్ ఏఈలు కొమ్ము కమలేశ్వర్, శ్రీనివాస్‌తో పాటు కొడిమ్యాల మండల ఏఈలు, ఇంజనీర్లు, వినియోగదారులు పాల్గొన్నారు.

# కెప్టెన్ లక్ష్మీకాంతారావ్ త్వరగా కోలుకోవాలని ప్రత్యేక పూజలు



**చిగురుమామిడి, ప్రభాతవార్త:** గత కొద్ది రోజుల నుండి అనారోగ్యంతో బాధ పడుతూ హైదరాబాద్‌లో చికిత్స పొందుతున్న టీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ రాజ్యసభ సభ్యులు కెప్టెన్ లక్ష్మీకాంతారావు ఆరోగ్యం తొందరగా నయం కావాలని కోరుకుంటూ చిగురుమామిడి మండల టీఆర్ఎస్ పార్టీ నాయకులు మంగళవారం రోజున సుందరగిరి వెంకటేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ నాయకుడు లక్ష్మీకాంతారావు తెలంగాణ సాధన కోసం తన వంతు పాత్ర పోషించి పోరాటంలో ఎంతో మందికి ఆదర్శంగా నిలిచిన గొప్ప నాయకుడని అభివర్ణించారు. అటువంటి నాయకుడు వంద సంవత్సరాలు ఆరోగ్యంగా జీవించాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ జంగ రమణారెడ్డి, ఆలయ చైర్మన్ తాళ్ళపెల్లి సంపత్, టీఆర్ఎస్ పార్టీ నాయకులు సాంబారి కొమురయ్య, పన్యాల శ్యాంసుంధర్‌రెడ్డి, రామోజు కృష్ణమాచారి, జంగ శ్రీనివాస్‌రెడ్డి, తోట సతీష్, తాళ్ళపెల్లి తిరుపతి, ఎండీ సర్వర్‌పాషా, కొమ్ము కొమురయ్య, చెల్పూరి విష్ణమాచారి, వంతడ్పుల దిలీప్ కుమార్, బుర్ర తిరుపతి, దొబ్బల బాబు, గందె సంపత్, మెడబోయిన ప్రశాంత్, కాశబోయిన నర్సయ్య, నాంపెల్లి కొమురయ్య, పత్తెం వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

# కేసీఆర్ మా పెద్ద కొడుకు అన్న వృద్ధురాలు

**- మునుగోడులో ప్రచారం నిర్వహిస్తున్న జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్**

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** మునుగోడు ఉప ఎన్నికల్లో భాగంగా చౌటుప్పల్ మున్సిపల్ పరిధిలో తొమ్మిది,పదవ వార్డులల్లో ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న ఆయా వార్డుల ఇంఛార్జీగా వ్యవహరిస్తున్న జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్‌కు మహిళలు ఘన స్వాగతం పలుకుతూ,ఆసరా పెన్షన్లు ఇస్తున్న కేసిఆరే మా పెద్ద కొడుకు అంటూ మద్దతు పలికిన మహిళలు,ఆ వెంటనే జై తెలంగాణ నినాదాలు హోరెత్తాయి.





# ముదిరాజ్‌ల అభ్యున్నతికి అహర్నిశలు కృషి చేస్తున్న వ్యక్తి బండ ప్రకాష్ ముదిరాజ్

**- ఎంపిటిసి కోడి అంతయ్య**



**తంగళపల్లి, ప్రభాతవార్త :** మాజీ రాజ ్యసభ సభ్యులు, ప్రస్తుత ఎమ్మెల్సీ ముదిరాజ్ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బండ ప్రకాష్ జన్మదినాన్ని పురస్కరించుకొని తంగళపల్లి మండల కేంద్రంలోని లగిశెట్టి శ్రీనివాస్ వృద్ధాశ్రమంలో వృద్ధులకు ముదిరాజ్ సంఘం నాయకులు పండ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీటీసీ కోడి అంతయ్య ముదిరాజ్ మాట్లాడుతూ బండ ప్రకాష్ నిండు నూరేళ్ళు ఆయురారోగ్యాలతో ఆరోగ్యంగా జీవించాలని ఆకాంక్షించారు. ముదిరాజ్‌ల అభ్యున్నతికి అహర్నిశలు కృషి చేస్తున్న గొప్ప వ్యక్తి బండ ప్రకాష్ అన్నారు. ముదిరాజ్‌లకు ఎంతోసేవ చేస్తున్నారని పేర్కొన్నారు. ముదిరాజ్‌లను బిసిడి నుండి బిసిఏ కు మార్చడానికి తీవ్రంగా ప్రయత్నం చేస్తున్నారని తెలిపారు. బండ ప్రకాష్‌కు రాజ్యసభ సభ్యునిగా, ఎమ్మెల్సీ గా అవకాశం ఇచ్చిన ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటిఆర్‌లకు ముదిరాజ్‌ల తరపున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షుడు పడిగె పెద్దన్న, వైస్ ఎంపీపీ జంగిటి అంజయ్య, అంకుసాపూర్ ఎంపీటీసీ కరకవేణి కుంటయ్య, రాయిని ప్రతాప్, ముదిరాజ్ సంఘం జిల్లా నాయకులు బల్లెపు సిద్దన్న, మరికంటి అజయ్ కుమార్, పడిగె తిరుపతి, సామంతుల రాజేందర్, రెడ్డి మహేష్, ముదిరాజ్ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# అకాల వర్షానికి తడిసిన వరి ధాన్యం



**శంకరపట్నం, ప్రభాత వార్త:** శంకరపట్నంలోని పలు గ్రామాల్లో మంగళవారం కురిసిన అకాల వర్షం కారణంగా ఆరుగాలం కష్టించి పండించిన పంట వర్షం వల్ల తడిసి ముద్దయినా కారణంగా రైతులు కన్నీరు మున్నీరైన్నారు. రైతులు కష్టపడి పండించిన పంట చేతికి అందక నష్టపోయిన రైతులను ప్రభుత్వమే ఆదుకోవాలని, అధికారులు స్పందించి బాధిత రైతులకు న్యాయం చేయాలని గ్రామాల్లోని రైతులు కోరారు. రెండు రోజులకు ఒకసారి వర్షాలు కురవడంతో వరి పంట పొలాలు నేలమట్టం అయ్యాయి. ప్రభుత్వం నష్టబోయిన వారిని గుర్తించి ఆదుకోవాలని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.

# భారీ వర్షాలకు నేలమట్టమైన వరి పొలాలు

**శంకరపట్నం, ప్రభాత వార్త:** శంకరపట్నం మండల పరిధీలోని రాజాపూర్ గ్రామానికి చెందిన చింతిరెడ్డి రాజిరెడ్డి మంగళవారం కురిసిన భారీ వర్షానికి తనకున్న 5 ఎకరాల పొలం పూర్తిగా నేలమట్టమైందని కన్నీరు పెడుతున్నారు రైతు రాజిరెడ్డి. ఆయన మాట్లాడుతూ.... ఆరుగాలం కష్టపడి పండించిన పంట చేతికందకపోవడంతో లబోదిబోమంటున్నాడు. రైతులను తక్షణమే ప్రభుత్వ అధికారులు స్పందించి గ్రామాల్లో పూర్తి విచారణ చేసి నష్టపోయిన రైతులకు ప్రభుత్వం వెంటనే రైతులకు నష్ట పరిహారం అందించాలని వేడుకుంటున్నారు.



# రెండు అంగన్వాడీ కేంద్రాలకు భూమిపూజ

**- 28 లక్షలు మంజూరు**

**- మంత్రి కేటిఆర్‌కు కృతజ్ఞతలు తెలిపిన సర్పంచ్**

*తంగళ్లపల్లి, ప్రభాతవార్త :*

తంగళ్లపల్లి మండలంలోని చీర్లవంచ గ్రామంలో రెండు అంగన్వాడీ



కేంద్రాలకు సర్పంచ్ జక్కుల రవీందర్ భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ఆర్‌అండ్‌బి గ్రాంట్ నుండి ఒక్కో అంగన్వాడీకి 14 లక్షల చొప్పున రెండు అంగన్వాడీలకు 28 లక్షల రూపాయలను మంత్రి కేటిఆర్ మంజూరు చేశారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా మంత్రి కేటిఆర్‌కు మా గ్రామ ప్రజల తరపున కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని తెలిపారు. అంగన్వాడీ కేంద్రాలను త్వరగా పూర్తిచేసి విద్యార్థుల సౌకర్యం కొరకు వినియోగంలోకి తీసుకువస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రవీందర్, ఉపసర్పంచ్ కోగిలంచ బ్రహ్మం, ఎంపిటిసిలు నలువాల రేణుక జలందర్‌రెడ్డి, వార్డు సభ్యులు మల్లేశం, అంజయ్య, బాబు, స్కూల్ చైర్మన్ భీమరి స్వామి, దేవరాజు, పిట్టల తిరుపతి, శ్రీనివాస్, రాములు, కనకయ్య, మల్లేశం, శ్రీకాంత్, సంపత్, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# హనుమాన్ ఆలయం వద్ద అన్నదానం

**- కార్యక్రమంలో పాల్గొన్న గ్రామస్తులు, భక్తులు**

*తంగళ్లపల్లి, ప్రభాతవార్త :*



తంగళ్లపల్లి మండలంలోని బస్వాపూర్ గ్రామంలో ఆంజనేయస్వామికి సంగెం రాజయ్య అనే వ్యక్తి గుడి నిర్మించగా మంగళవారం ఆ హనుమాన్ గుడిని ప్రారంభించి గ్రామస్తులు ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. హనుమాన్ గుడిని ప్రారంభించిన సందర్భంగా గ్రామానికి చెందిన ప్యాక్స్ డైరెక్టర్ సత్తు వెంకట్‌రెడ్డి, గుడి నిర్మాణ దాత సంగెం రాజయ్య, పత్తి యాదగిరిలు వచ్చిన భక్తుల కోసం అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి భక్తులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ప్యాక్స్ చైర్మన్ బండి దేవదాస్, ప్యాక్స్ వైస్ చైర్మన్ ఎగుమామిడి వెంకటరమణారెడ్డిలు గుడి నిర్మాణ దాత సంగెం రాజయ్యను శాలువాతో సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నీరజ, ఉపసర్పంచ్ సత్తు శ్రీనివాస్‌రెడ్డి, ఎంపిటిసి కనకలక్ష్మి, ఆకుల పర్శరాములు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# అక్రమంగా తరలిస్తున్న పిడిఎస్ బియ్యం పట్టివేత

*తంగళ్లపల్లి, ప్రభాతవార్త :*

అక్రమంగా తరలిస్తున్న పిడిఎస్ బియ్యాన్ని టాస్క్‌ఫోర్స్ పోలీసులు పట్టుకున్నారు. జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే ఆదేశాల మేరకు డీఎస్పీ



రవికుమార్ ఆధ్వర్యంలో టాస్క్‌ఫోర్స్ ఎస్ఐ మారుతి, సిబ్బందితో కలిసి నమ్మదగిన సమాచారం మేరకు తంగళ్లపల్లి మండలం సారంపల్లి గ్రామంలో ఎపి23జి4182 నెంబరు గల ఓమిని వాహనంలో తరలిస్తున్న 10 క్వింటాళ్ల ప్రభుత్వ రేషన్ బియ్యాన్ని స్వాధీనం చేసుకుని నిందితుడు చింతల ప్రసాద్‌ను అదుపులోకి తీసుకుని తదుపరి చర్యల నిమిత్తం నిందితుడు, ఒమిని వ్యాన్‌తో పిడిఎస్ రైస్‌ను పోలీస్ స్టేషన్‌లో అప్పగించారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ తిరుపతి, షబ్బీర్, శ్రీనివాస్, కానిస్టేబుల్ శ్రీనివాస్, అక్బర్ మహిపాల్, ప్రశాంత్ పాల్గొన్నారు.

# ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో బండ ప్రకాష్ జన్మదిన వేడుకలు

*గంభీరావుపేట, ప్రభాతవార్త :*

ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు బండ ప్రకాష్ జన్మదినం సందర్భంగా గంభీరావుపేట మండల కేంద్రంలోని తెలంగాణ తల్లి విగ్రహం



వద్ద ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షుడు ఈరవేణి రమేష్ ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. దీన్ని పురస్కరించుకొని కేక్ కట్ చేసి స్వీట్లు పంచుకుని శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ మండల ప్రధాన కార్యదర్శి చాత్రబోయిన లక్ష్మణ్, ఉపాధ్యక్షుడు పిట్ల నర్సయ్య, కార్యదర్శి రంగు దేవయ్య, ఆర్‌బిఎస్ మండల అధ్యక్షుడు ద్యావనబోయిన రాజేందర్, మత్స్యశాఖ మండల అధ్యక్షుడు నాగరపు దేవేందర్, బండి శ్రీమతి, మండల యూత్ సంఘం అధ్యక్షుడు ఈరబోయిన సంజీవ్, నాయకులు మెతుకు రాజు, అరిగె రమేష్, చాత్రబోయిన రాజు, దేవయ్య తదితరులు పాల్గొన్నారు.

# మునుగోడు ఉప ఎన్నికల బరిలో కాంగ్రెస్ విజయం ఖాయం

**-- జమ్మికుంట పట్టణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు పూదరి రేణుక**

*జమ్మికుంట, ప్రభాత వార్త:*

మునుగోడు ఉప ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధిస్తుందని జమ్మికుంట నగర మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు పూదరి రేణుక శివ కుమార్ గౌడ్ ఆశాభావం వ్యక్తం చేశారు.



ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... మునుగోడు అభివృద్ధి కోసం ఆడబిడ్డ పాల్వాయి స్రవంతిని ఆశీర్వదించి గెలిపించాలని కోరారు. తెలంగాణలో కాంగ్రెస్ హవా కొనసాగుతుందని ఎన్నికలలో కాంగ్రెస్ విజయం తథ్యమని పేర్కొన్నారు. మునుగోడులో టిఆర్ఎస్, బిజెపి పార్టీలను ప్రజలు ఎవరు కూడా నమ్మే పరిస్థితిలో లేరని ఆమె అన్నారు. రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజల మద్దతు కాంగ్రెస్ పార్టీ వైపే ఉందని తెలిపారు. కాంగ్రెస్ పాలనలోనే ప్రజలకు మేలు చేకూరుతుందని అన్నారు. మునుగోడు ఉప ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ విజయకేతనం మోగించబోతున్నదని పేర్కొన్నారు. ఏది ఏమైనా మునుగోడు ఉప ఎన్నికలలో పిసిసి చీఫ్ రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ అభ్యర్థి పాల్వాయి స్రవంతి ఘన విజయం సాధిస్తుందని ఆమె ధీమా వ్యక్తం చేశారు. పాల్వాయి స్రవంతి గెలుపు కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాల్సిన అవసరం ఉందని ఆమె అన్నారు.

# రైతులకు ఆయిల్ ఫాం సాగుపై అవగాహన

*శంకరపట్నం, ప్రభాత వార్త:*

శంకరపట్నం మండలం ఎరడపల్లి రైతు వేదికలో రైతులకు ఆయిల్ ఫాం



సాగుపై అగ్రికల్చర్ ఏవో ఆర్. శ్రీనివాస్, అర్టికల్చర్ ఫీల్డ్ ఆఫీసర్ సూర్య, అధికారులు రైతులకు మంగళవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... ఆయిల్ ఫాం సాగులో అంతర పంట వేసుకుంటే అధిక రాబడితో పాటు నీటి ఎద్దడి తట్టుకుంటుందని సాగుకు గల నేలలు భూమిలో ఆయిల్ ఫాం సాగు చేసుకుంటే సబ్సిడీ వస్తుందని, బిసిలకు 90 శాతం, ఎస్సిలకు 100 శాతం సబ్సిడీ లభిస్తుందని, ఒక హెక్టార్‌కు 1.2 లక్షలతో తొమ్మిది కాల పరిధిలో ఆయిల్ ఫాం పంట చేతికొచ్చిన కాలం నుండి రుణం చెల్లించుకునే అవకాశం ఉందన్నారు. నీటి ఎద్దడి గల ఉన్న భూములలో ఆయిల్ ఫాం సాగుకు అనుకూలం అన్నారు. ప్రభుత్వం ఆయిల్ ఫాం సాగును చేపట్టాలని సూచించారు. ప్రభుత్వం దళారీలు లేకుండా పంటను సకాలంలో కొనుగోలు చేసి రైతు ఖాతాలో జమచేస్తున్నదని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏవో ఆర్. శ్రీనివాస్, ఏఈఓ. లక్ష్మి, ప్రసన్న, ఎరడపల్లి గ్రామ సర్పంచ్ కల్వకుంట్ల రంజిత్ రావు, రైతు బంధు సమితి కో ఆర్డినేటర్ కల్వకుంట్ల సంతోష్ రావు, సభ్యులు రాజయ్య, సమన్వయ సమితి సభ్యులు, గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా చెన్నూరు ఎమ్మెల్యే బాల్క సుమన్ జన్మదిన వేడుకలు

*జమ్మికుంట, ప్రభాత వార్త:*

జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని స్పందన అనాధాశ్రమంలో చెన్నూరు శాసన సభ్యులు, ప్రభుత్వ విప్, టిఆర్ఎస్ పార్టీ మంచిర్యాల జిల్లా అధ్యక్షులు బాల్క సుమన్ జన్మదిన వేడుకలు టిఆర్ఎస్ పార్టీ యువజన విభాగం హుజురాబాద్ నియోజకవర్గం నాయకులు అంబాల రాజు ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా దళిత రత్న అవార్డు గ్రహీత, టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు అంబాల ప్రభాకర్ (ప్రభు) హాజరై కేక్ కట్ చేసి పిల్లలకు పండ్లు, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రభు మాట్లాడుతూ... చెన్నూరు శాసన సభ్యులు, ప్రభుత్వ విప్, టిఆర్ఎస్ పార్టీ మంచిర్యాల జిల్లా అధ్యక్షులు బాల్క సుమన్ విద్యార్థి దశ నుండే తెలంగాణ ఉద్యమాన్ని విద్యార్థులందరిని ఏకం చేసి ప్రత్యేక



తెలంగాణ సాధనలో కీలక పాత్ర పోషించారని అన్నారు. ఆయన మరిన్ని పుట్టిన రోజు వేడుకలు జరుపుకోవాలని, ఆయురారోగ్యాలతో చల్లగా వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్పందన ఆనాధాశ్రమం నిర్వాహకులు గోపరాజు వీరస్వామి, టిఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు బండారి ప్రశాంత్, ప్రముఖ గాయకుడు మిట్టపల్లి బాలు పాల్గొన్నారు.

# కార్మికులతో విడదీయరాని బంధం ఎఐటియుసి గట్టయ్య జీవితం

**- నల్లమణి సీమలో 58 సంవత్సరాలుగా అనుబంధం**
**- సింగరేణి డైరెక్టర్ పదవీ నిరాకరించిన నిఖాలసైన నేత**
**- నా ఎత్తు బంగారం ఇచ్చినా పార్టీ మారనని తేల్చి చెప్పి ఎర్ర జెండా వీడలేదు**

గోదావరిఖని, ప్రభాతవార్త.

నల్లమణి సీమలో ఎందరో మహానుభావులు. వారి జీవితాలను త్యాగం చేసిన ఘనత వారికే సొంతం. సింగరేణి కార్మిక ఉద్యమ చరిత్రలో ఘనత వహించింది ఎర్ర జెండా అని చెప్పవచ్చు. నిజాం నవాబు కాలం నుంచి కార్మికుల హక్కుల కోసం పోరాటాలు సాగిస్తుంది ఈ ఎర్ర జెండా. అనేక మంది అమరులైన కార్మిక ఉద్యమ చరిత్ర కలిగిన సిపిఐ మాతృ సంస్థ అయిన ఎఐటియుసి అనుబంధ సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్‌కు సింగరేణిలో సుదీర్ఘ చరిత్ర ఉంది. ఆ సంఘానికి నాయకత్వం వహించిన వారిలో అనేక మంది ఉన్నప్పటికీ యెర్రల గట్టయ్య (వై.గట్టయ్య)ది కూడా చెప్పుకోగద్ద చరిత్ర. 1965 నుంచి ఇప్పటికీ ఆయన ఎఐటియుసి అధ్యక్షులుగా కొనసాగుతున్నారు. 58 సంవత్సరాల సుదీర్ఘ చరిత్ర కలిగిన ఆయన కార్మిక నాయకునిగా స్వర్గీయ మాదిరెడ్డి భాస్కర్ రావు, మనుబోతుల కొంరయ్య లాంటి విచక్షణ గలిగిన నాయకత్వంలో పని చేసిన గట్టయ్య ఏనాడు అవినీతికి పాల్పడలేదు. ఒక్క మాటలో చెప్పాలంటే భారత కమ్యూనిస్టుల చరిత్రలో సైకిల్‌పై పార్లమెంట్‌కు వెళ్లిన పుచ్చలపల్లి సుందరయ్య,చ గవర్నమెంట్ ఆసుపత్రిలో చివరి దశలో చికిత్స పొందిన భద్రాచలం మాజీ ఎంపీ సోడె రామయ్య లాంటి వారి నాయకత్వ లక్షణాలను ఉత్తమ స్వభావాలు గల వారసత్వాన్ని పునికి పుచ్చుకున్న వై.గట్టయ్య లాంటి నాయకులు ఈ కాలంలో చాలా అరుదుగా ఉంటారు. సింగరేణి కాలరీస్ సంస్థలో 1998లో కార్మిక సంఘాల ఎన్నికలు నిర్వహించగా, మొదటి సారిగా సింగరేణిలో గుర్తింపు సంఘంగా ఎఐటియుసి గెలుపొందారు. అప్పుడు ఉన్న సింగరేణి సంస్థ చైర్మన్, సింగరేణి సంస్థ డైరెక్టర్ స్థాయి హోదాలో ఉండాలని ఆహ్వానించారు. కానీ అప్పుడు ఎఐటియుసి సంఘానికి అధినేతగా ఉన్న గట్టయ్య ఆ పదవీ హోదా నిరాకరించాడు. కార్మిక హక్కుల సాధన కోసం యూనియన్ పని చేస్తుందని ప్రకటించిన గొప్ప నాయకత్వ లక్షణాలు కలిగిన వ్యక్తి గట్టయ్య అని చెప్పవచ్చు. అలాగే కార్మిక నాయకుడిగా అనేక సందర్భాల్లో సమ్మెలు, ధర్నాలు, నిరాహార దీక్షలు, నల్లబ్యాడ్జీలు ధరించి నిరసనలు, ఇలా ఆయన ప్రయాణంలో ఇంకా పోలీసుల అరెస్టులు, జైలు పాలు కావడం, సరైన సమయానికి తిండి లేక ఎన్నో సందర్భాలలో ఉపవాసం ఉండటం ఇలాంటి పరిస్థితులలో తన ఆరోగ్యం దెబ్బ తిని అనారోగ్యం పాలైనట్లు గట్టయ్యను కలిసిన 'వార్త' విలేఖరికి ఆయన జీవితం గురించి వెల్లబోసుకున్నారు. ఇస్తామన్న కానీ గట్టయ్య పట్టించుకోలేదు. ఎర్ర జెండాను విడేది లేదని



స్పష్టంగా చెప్పారు. సింగరేణిలో సుమారు 35 సంవత్సరాలు ఆయన అధినాయకత్వంలో కార్మికులకు అనేక సౌకర్యాలు, హక్కులు సాధించారు. ప్రస్తుతం కార్మికులకు వర్తిస్తున్న లాభాల వాటా కూడా గట్టయ య్య నాయకత్వంలో ఆనాడు 10శాతం వాటా ఒప్పందం ఆయన కుదిర్చిన ఘనతగా చెప్పవచ్చు. ప్రస్తుతం గట్టయ్య యూనియన్ నుంచి స్వచ్ఛంద విరమణ పొందారు. యూనియన్ ఆయన పోషణ బాధ్యతలు ఎఐటియుసి తీసుకోవడం పట్ల ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. ఆయన ఆరోగ్యానికి సింగరేణి సంస్థ ఉచితంగా వైద్యం ఇస్తున్నారు. ఈ సందర్భంగా ఆయన సింగరేణి సంస్థ అధికారులకు ధన్యవాదాలు తెలిపారు. కార్మికులు, అధికారుల కుటుంబాలు సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షిస్తున్నారు.

## క్వార్టర్లను విస్తృతంగా పరిశీలించిన జిఎం

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



యైటింక్లయిన్‌కాలనీలోని ఉద్యోగులు నివసిస్తున్న కంపెనీ క్వార్టర్స్‌ను సింగరేణి ఆర్జీ 2 జిఎం ఎ.మనోహర్ అధికారులతో కలిసి విస్తృతంగా పరిశీలించారు. ముందుగా ఎస్‌టి 2 షిరె క్వార్టర్స్‌ను, ఎస్‌టి 2 ఓల్డ్ షిర్కే, ఎస్సీ టైప్ క్వార్టర్స్, టి1 క్వార్టర్స్, మహాత్మ గాంధీ నగర్ మిలినీయం టైప్ క్వార్టర్స్‌ను పరిశీలించి అక్కడ నివసిస్తున్న ఉద్యోగులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట డిజిఎం పర్సనల్, అధికార ప్రతినిధి జి.రాజేంద్ర ప్రసాద్, అఫీషియేటింగ్ సీనియర్ సెక్యూరిటీ ఆఫీసర్ సురేష్‌బాబు, ఇఇ సివిల్ ప్రతాపగిరి రాజు, సీనియర్ పర్సనల్ అధికారి వేణుగోపాల్, ఉద్యోగులు, సెక్యూరిటీ సిబ్బంది ఉన్నారు.

## సింగరేణి డైరెక్టర్ల వీడియో కాన్ఫరెన్స్

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



సింగరేణిలో బొగ్గు ఉత్పత్తి, ఉత్పాదకత, రవాణాపై డైరెక్టర్ ఆపరేషన్స్ అండ్ పా ఎస్.చంద్రశే ఖర్, డైరెక్టర్ ఫైనాన్స్, పిఅండ్‌పి బలరాం, డైరెక్టర్ ఇఅండ్‌ఎం సత్యనారాయణ రావు అన్ని ఏరియాల జిఎంలతో మంగళవారం వీడియో కాన్ఫర ఎన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా అన్ని ఏరియాల జిఎంలతో చర్చించి ఏరియాలలో ఉత్పత్తి, ఉత్పాదకత, రవాణాపై యాక్షన్ ప్లాన్, ఓవర్ బర్డెన్ తొలగింపు పనులలో మెరుగుదలకు తీసుకోవాల్సిన చర్యలు, గత నెలలో జరిగిన సమావేశంలో తీసుకున్న నిర్ణయాలపై చర్చ, సిహెచ్‌పిలు, ఓసిల పురోగతి తదితర విషయాలపై కూలంకషంగా చర్చించారు. సమావేశంలో ఓసిపి 3 ప్రాజెక్ట్ అధికారి జి.మోన్ రెడ్డి, డిజిఎం ఇఇ మురళీక్రిష్ణ తదితరులున్నారు.

## కోల్‌బెల్ట్ ఏరియాలో కాంగ్రెస్ టిక్కెట్లు ఐఎన్‌టియుసికే కేటాయించాలి

**- ఐఎన్‌టియుసి సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ విజ్ఞప్తి**

గోదావరిఖని, ప్రభాతవార్త.



సింగరేణి కోల్‌బెల్ట్ ఏరియా విస్తరించున్న ఆరు జిల్లాలోని 12 అసెంబ్లీ నియోజక వర్గాల్లో కాంగ్రెస్ పార్టీ అనుబంధ ఐఎన్‌టియుసి కార్మిక సంఘం నాయకులకే కాంగ్రెస్ పార్టీ టిక్కెట్ కేటాయించాలని కోరుతున్నట్లు ఐఎన్‌టియుసి సెక్రటరీ జనరల్ బి.జనక్ ప్రసాద్ తెలిపారు. ఈ మేరకు ఆయన ఐఎన్‌టియుసి జాతీయ అధ్యక్షుడు జి.సంజీవ రెడ్డికి ఒక వినతి పత్రం ఇచ్చినట్లు తెలిపారు. ఆయన గోదావరిఖని ప్రెస్‌క్లబ్‌లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. సింగరేణి కోల్‌బెల్ట్ ఏరియాలోని అసెంబ్లీ నియోజక వర్గాల్లో సింగరేణి కార్మిక కుటుంబాలు అత్యధిక శాతం ఉన్నందు వల్ల కార్మిక నాయకులకు టికెట్ కేటాయిస్తే గెలిచే అవకాశాలుంటాయని ఆయన ఐఎన్‌టియుసి నాయకత్వానికి వివరించినట్లు చెప్పారు. అయితే ఐఎన్‌టియుసి అధ్యక్షులు బి.సంజీవ రెడ్డి కూడా తమకు సానుకూలంగా వ్యవహరించారని, కోల్‌బెల్ట్ ఏరియాలో కనీసం మూడు స్థానాలకు ఐఎన్‌టియుసి నాయకులకే టిక్కెట్లు కేటాయించేందుకు పార్టీ అధి నాయకులతో మాట్లాడి ఇప్పిస్తానని చెప్పినట్లు ఆయన తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో జి.ధర్మపురి, కె.సదానందం, తాటి రాజయ్య, పసునూటి రాజేందర్‌తోపాటు శ్రీరాంపూర్, భూపాలపల్లి, ఏరియాకు ప్రతినిధులు, కార్మిక నాయకులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు స్కూల్ బెల్ట్‌ల పంపిణీ

కమాన్‌పూర్, ప్రభాతవార్త.



మండలంలోని జూలపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో వసుంధర విజ్ఞాన వికాస మండలి వర్కింగ్ ప్రెసిడెంట్ కట్కూర్ శంకర్ కుమారుడు వర్ధన్ సాయి పుట్టిన రోజు సందర్భంగా పాఠశాల విద్యార్థులకు మంగళవారం స్కూల్‌బెల్ట్‌లను ప్రధానోపాధ్యాయుడు కమలాకర్ రావు చేతుల మీదుగా అందజేశారు. కార్యక్రమంలో వసుధం స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు చదువు వెంకట్ రెడ్డి, అక్ష స్ఫూర్తి అధ్యక్షుడు డి.నాగరాజు, ఉపాధ్యాయులు దశరథం, గంగారాం, అనిత తదితరులున్నారు.

## గుండారంలో వైద్య శిబిరం

కమాన్‌పూర్, ప్రభాతవార్త.



మండలంలోని గుండారం గ్రామంలో కమాన్‌పూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో మంగళవారం వైద్య శిబిరం నిర్వహించారు. శిబిరానికి ఎంపిడిఓ విజయ్ కుమార్, సర్పంచ్ ఆకుల ఓదెలు హాజరై మాట్లాడారు. సీజనల్ వ్యాధు ల పట్ల అప్రమత్తంగా ఉండాలని, ఆరు బయట న ఈరు నిల్వ ఉండకుండా చూడాలని, ముఖ్యంగా టైఫాయిడ్, మలేరియా, డెంగ్యూ లాంటి వ్యాధులు విజృంభిస్తున్నాయని, ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. అనంతరం వైద్యాధికారులు బిపి, షుగర్ టెస్టింగ్ నిర్వహించి మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ చంద్రమౌళి, వార్డు మెంబర్ జంగిల్ అంజి, కార్యదర్శి నరేష్, కారోబార్ రాచకొండ భీమ్రాజ్, ఎఎన్‌ఎం ఇందిరాయ, ఆశా వర్కర్లు తదితరులున్నారు.

## బతుకమ్మ ఘాట్ రెండో దఫా పనుల ప్రారంభం

కమాన్‌పూర్, ప్రభాతవార్త.



కమాన్‌పూర్ మండలంలోని గుండారం రిజర్వాయర్ వద్ద బతుకమ్మ రెండో ఘాట్ పనులను ఎంపిపి రాచకొండ లక్ష్మి రవి, స్థానిక సర్పంచ్ ఆకుల ఓదెలు మంగళవారం టెంకాయ సమర్పించి ప్రారంభించారు. గుండారం రిజర్వాయర్ వద్ద ఈ బుకమ్మ ఘాట్‌కు 37లక్షల నిధులు మంజూరు కాగా మొదటి దఫా పనులు పూర్తి కాగా రెండో దఫా పనులను ప్రారంభించడం జరిగిందని, ముఖ్యంగా బతుకమ్మ, గణేష్ నిమజ్జనానికి ఇబ్బంది లేకుండా గుండారం రిజర్వ్ వద్ద ఈ ఘాట్ నిర్మాణం చేపట్టడం జరుగుతుందని అన్నారు. కార్యక్రమంలో టిఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు పిన్‌రెడ్డి కిషన్ రెడ్డి, మండల కో ఆప్షన్ ఇంతియాజ్, ఉప సర్పంచ్ చంద్రమౌళి, వార్డు మెంబర్ జంగిల్ అంజి, కార్యదర్శి నరేష్, కారోబార్ రాచకొండ బీమ్రాజ్ తదితరులున్నారు.

## ట్రేడ్ లైసెన్స్ ఫీజులను తగ్గించి పాత పద్ధతిని కొనసాగించాలి

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.




ట్రేడ్ లైసెన్స్ ఫీజులను తగ్గించి పాత పద్ధతిని కొనసాగించాలి వర్త వ్యాపార వాణిజ్య సమాక్య పెద్దపల్లి నాయకులు సయ్యుద్ మస్రత్ డిమాండ్ చేశారు. మంగళవారం జిల్లా కేంద్రంలో వర్తక వ్యాపార వాణిజ్య సమాక్య పెద్దపల్లి ఆధ్వర్యంలో పెంచిన ట్రేడ్ లైసెన్స్ ఫీజులను తగ్గించాలని, పాత పద్ధఇతో కొనసాగించాలని డిమాండ్ చేస్తూ కలెక్టరేట్ వరకు ర్యాలీ నిర్వహించి జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ, జిల్లా అదనపు కలెక్టర్ వి.లక్ష్మినారాయణలకు వినతి సమర్పించారు. కార్యక్రమంలో సయ్యుద్ మస్రత్, బాల కిషన్, ఐకోటియా, వేముల రామూర్తి, మంథని నర్సింగ్, కమల్ శారద, ఘన్ శ్యామ్, శ్రీనివాస్, మన్మోహన్, తబరేజ్, ఎండి.మొహిద్, ఎండి.రఫ్యూ, వీరయ్య, లక్ష్మినారాయణ, మలహల్ రావు, మహేందర్, మజ్జు, శంవాజ్, హైటెక్ శ్రీనివాస్, సయ్యుద్ అబ్బు తదితరులున్నారు.





## ఆదిలాబాద్ వార్త

# పెన్షన్ స్కీంలలో చేరడం ఉత్తమం

**- జిల్లా ఎస్పీ డి ఉదయ్‌కుమార్‌రెడ్డి**

ఆదిలాబాద్, ప్రభాతవార్త

ఉద్యోగంలో ఉన్నప్పుడే పదవీ విరమణ తర్వాత ఉండే ప్రభుత్వ, ప్రయివేట్ పెన్షన్ స్కీంలలో చేరడం ఉత్తమని జిల్లా ఎస్పీ డి ఉదయ్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం స్థానిక పోలీసు హెడ్ క్వార్టర్స్‌లో మహిళ హోంగార్డు అధికారిని తోట ఆశమ్మ యొక్క పదవీ విరమణ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ ముఖ్య అతిథిగా పాల్గొని అధికారిని పూలమాలలు, శాలువాతో సత్కరించి బహుమతి ప్రదానం చేసి ప్రభుత్వ వాహనంలో ఇంటికి పంపించడం జరిగింది. తోట ఆశమ్మ 1998 సంవత్సరంలో పోలీసు వ్యవస్థలోకి విధులు నిర్వర్తించడానికి హోంగార్డుగా చేరి తన సర్వీసులో జిల్లా ఎస్పీ క్యాంపు కార్యాలయంలో 14 మంది ఐపీఎస్‌ల వద్ద ఎటువంటి రిమార్క్స్ లేకుండా సక్రమంగా విధులు నిర్వహించి మంచి పేరును సంపాదించుకున్నారని, క్లిష్ట పరిస్థితుల్లో పోలీసు వ్యవస్థలో ఉన్న అన్ని విధులను సక్రమంగా నిర్వర్తించి పదవి విరమణ పొందుతున్నారని తెలియజేశారు. జిల్లాలో మొదటిసారిగా ఒక మహిళ హోంగార్డు అధికారిని పదవి విరమణ పొందడం ఇదే తొలిసారి. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ పరిపాలన ఎస్ శ్రీనివాస్‌రావు, హోంగారుడ ఆర్ఐ ఎం వంశీకృష్ణ, అడ్మిన్ ఆర్ఐడి వెంకటి, హోంగార్డు ఇన్‌చార్జి హెడ్ కానిస్టేబుల్ రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆదివాసీలతో అడుగులు కలిపిన మాలీ సంఘం నేతలు

ఆదిలాబాద్, ప్రభాతవార్త



జెండా పండుగ వారోత్సవాల ముగింపు కార్యక్రమంలో భాగంగా తలమడుగు మండలంలో లాల్‌గాడ గ్రామంలో మాలీ సంఘం నేతలకు ఆదివాసీ గిరిజనులు గుస్సాడీ నృత్యంతో స్వాగతం పలికారు. ఈసందర్భంగా వారు ధరించే నెమలి పించాన్ని మాలీ మహా సంఘం నేతలకు ధరించడానికి ఇచ్చి గౌరవించారు. ఈ సందర్భంగా అచల భారత మాలీ మహా సంఘం రాష్ట్ర అధ్యక్షులు సుకుమార్ పేటకులే మాట్లాడుతూ గిరిజన ఆచార వ్యవహారాలకు మాలీ కులస్తుల ఆచార వ్యవహారాలకు చాలా దగ్గర సంబంధం ఉందని అన్ని పండుగలు మాలీలు గిరిజనులు కలిసి చేసుకుంటారని, ఈ దీపావళి దండారి పండుగను ఆదివాసీ గోండు జాతి కులస్తులతో పాటు మాలి కులస్తులు కూడా పాల్గొంటారని, మాలీ కులస్తులకు ఎస్టీ జాబితాలో చేరడానికి పూర్తి అర్హత ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాలీ మహా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సాంబన్న షిండే, రాష్ట్ర ఉపాధ్యక్షులు సురేష్ గురునూలే , ఏ చంద్రశేఖర్, యువజన విభాగం, రాష్ట్ర అధ్యక్షుడు ఉమేష్ డోలె, జిల్లా అధ్యక్షులు విజయ్ వాడగురే, గ్రామ పెద్దలు మాజీ సర్పంచ్ తొడసం తుకారం, మాజీ జిల్లా అధ్యక్షుడు దాసు షిండే మధుకర్‌షిండే, అమృత్ గురునులే , ఇస్తారి నాగోష్, శివాజీ గురునులే పాల్గొన్నారు.

## పార్టీలకు అతీతంగా అభివృద్ధి: మున్సిపల్ చైర్మన్

ఆదిలాబాద్, ప్రభాతవార్త

రైల్వే అండర్ బ్రిడ్జి టెండర్లను పూర్తి చేసుకోవడం జరిగిందని త్వరలో పనులు ప్రారంభమవుతున్నట్లు మున్సిపల్ చైర్మన్ జోగు ప్రేమేందర్ వెల్లడించారు. మున్సిపల్ పరిధిలోని వార్డు నెంబర్ 24 భాగ్యనగర్‌లో కమిటీ హాల్ ప్రహారి గోడ నిర్మాణానికి 30లక్షలతో పనులను ప్రారంభించారు. మొదట స్థానిక కౌన్సిలర్ అశోక్ స్వామి, కాలనీ వాసులతో కలిసి భూమి పూజ కార్యక్రమాన్ని చేపట్టాలరు. అలాగే న్యాక్ ఉచిత కుట్టు మిషనన శిక్షణ కేంద్రాన్ని సందర్శించారు. అనంతరం మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ ఎమ్మెల్యే జోగురామన్న నాయకత్వంలో పార్టీలకు అతీతంగా ప్రతి చోట అభివృద్ధి కార్యక్రమాలను కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో టీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు అజయ్, వార్డు కౌన్సిలర్ అశోక్ స్వామి, సంద నర్సింగ్, పందిరి భూమన్న, ఇంజనీర్ విభాగం డీఈ తిరుపతి, యూనస్, ఓ వెంకటష్ వార్డు సభ్యులు పాల్గొన్నారు.



## అధిక సాంద్రత పద్ధతిలోనే రైతుల ఆర్థిక అభివృద్ధి

ఆదిలాబాద్, ప్రభాతవార్త:



మండలంలోని పత్తి పంట సాగు చేసే రైతులు అధిక సాంద్రత పద్ధతి అవలంభిస్తే మరింత ఆర్థిక అభివృద్ధి చెందవచ్చని రీజనల్ మేనేజర్ శ్రీకాంత్‌రెడ్డి కోరారు. మంగళవారం మండలంలోని డోర్లి గ్రామ పంచాయతీ పరిధిలో గల వ్యవసాయ పొలంలో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. తక్కువ పెట్టుబడి ఖర్చుతో ఎక్కువ లాభం చేకూర్చేలా పత్తి పంట సాగు చేసే రైతులు అధిక సాంద్రత పద్ధతి అవలంభించాలన్నారు. అంతే కాకుండా రాష్ట్ర ప్రభుత్వం సబ్సిడీని అందిస్తుందని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డోర్లి ఉప సర్పంచ్ రామయ్య, తలమడుగు ఉప సర్పంచ్ సత్యపాల్, సహకార సంఘం ఉపాధ్యక్షుడు పద్మాకర్‌రెడ్డి, తిరుపతి రెడ్డి, కేదారేశ్వర్‌రెడ్డి, అధికారులు వీరేందర్, రామ్మోహన్, గోవిందు దేశ్‌ముఖ్, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సాయం అందజేత

ఆదిలాబాద్, ప్రభాతవార్త

ప్రమాదశాత్తు విద్యుత్ తీగలు తగిలి రెండు చేతులు కోల్పోయిన బాలునికి విద్యుత్ శాఖ నుంచి అందిన ఆర్థిక సాయాన్ని మున్సిపల్ చైర్మన్ జోగు ప్రేమేందర్ అందజేశారు. పట్టణంలో తిర్పెల్లి కాలనీకి చెందిన పొచ్చన్న కుమారుడు సాయి చరణ్ గత సంవత్సరం గాలిపటం ఎగుర వేస్తుండగా ప్రమాదవశాత్తు విద్యుత్ తీగలు తగలడంతో సాయి చరణ్ తన రెండు చేతులు కోల్పోవడం జరిగింది. దీంతో బాలుని కుటుంబాన్ని సందర్శించిన ఎమ్మెల్యే జోగురామన్న వారి న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు. ఈ నేపథ్యంలో విద్యుత్ అధికారులతో ఎమ్మెల్యే తరుచూ సంప్రదింపులు జరిపి విద్యుత్ శాఖ నుంచి మంజూరైన ఎక్స్‌గ్రేషియాకు సంబంధించిన 3,84,000ల చెక్కును మంగళవారం మున్సిపల్ చైర్మన్ జోగు ప్రేమేందర్ స్థానిక సాయి ప్రణయ్‌తో కలిసి బాధితునికి అందజేశారు. ఈకార్యక్రమంలో విద్యుత్‌శాఖ అధికారి గోపాల్‌రావు, మున్సిపల్, మున్సిపల్ కౌన్సిలర్ స్థాయి పార్టీ నాయకులు అజయ్, కాళ్ల విఠల్ తదితరులు పాల్గొన్నారు.





## మునుగోడు ప్రచారంలో ఎమ్మెల్యే జోగురామన్న

జైనథ్, ప్రభాతవార్త

మునుగోడు ఉప ఎన్నికల ప్రచారంలో మంగళవారం ఆదిలాబాద్ ఎమ్మెల్యే జోగురామన్న పాల్గొన్నారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజా ఉద్యమం నుంచి పుట్టినటువంటి పార్టీ బీఆర్ఎస్ నేడు బీజేపీ కేంద్రప్రభుత్వ వైఖరిపై ఉద్యమాన్ని కొనసాగించేందుకు సిద్ధమైందన్నారు. ప్రజలు నిత్యవసర సరుకులు, గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలతో సమతుల్యాన్ని దెబ్బతిసే ప్రయత్నంలో కేంద్ర ప్రభుత్వం బడా బాబులతో కుట్రలు చేస్తుందన్నారు. మునుగోడులో టీఆర్ఎస్‌ను గెలిపించాలని కోరారు. ఈకార్యక్రమంలో జిల్లా నాయకులు పాల్గొన్నారు.



## సీసీ కెమెరాలను ప్రారంభించిన డీఎస్పీ

జైనథ్,ప్రభాతవార్త:

మండలంలోని జామిని గ్రామంలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను డీఎస్పీ ఉమేందర్, ఎంపీపీ గోవర్ధన్ మంగళవారం ప్రారంభించారు. ఈసందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ సీసీ కెమెరాల వల్ల ప్రజలకు చాలా ఉపయోకరమన్నారు. ఈకార్యక్రమంలో వైస్ ఎంపీపీ విజయ్‌కుమార్, చంద్రయ్య, తహసీల్దార్ రాఘవేంద్రరావు, ఎంపీడీఓ గజానంద్, సీఐ కోల నరేష్‌కుమార్, ఎస్సై పెర్సిస్ బిల్ల, గ్రామస్తులు పాల్గొన్నారు.

## సైబర్‌క్రైమ్‌లో హస్తం ఉన్న యుకుడిని అరెస్ట్

నేరడిగొండ, ప్రభాతవార్త

మండలంలోని ఒక యువకుడి కోటి రూపాయల సైబర్ క్రైమ్‌లో హస్తం ఉందని నెల్లూరు జిల్లా పోలీసులు ఒక యువకుడిని అరెస్ట్ చేసి స్థానిక నేరడిగొండ పోలీసు స్టేషన్‌కు సమాచారం అందించి నెల్లూరు జిల్లాకు తరలించారు. ఈవిషయమై నేరడిగొండ పోలీసులను సంప్రదించగా ఎస్‌హెచ్‌ఓ మారుతి నెల్లూరు జిల్లాలోని 6 టౌన్ పోలీస్ స్టేషన్‌లో కోటి రూపాయల సైబర్ క్రైమ్‌లో మండల యువకుని హస్తం ఉన్నందున యువకుడిని అరెస్ట్ చేసి తీసుకెళ్తున్నట్లు నెల్లూరు జిల్లా సీఐ తెలిపారు.

## వ్యక్తి అదృశ్యం

ఆదిలాబాద్, ప్రభాతవార్త

తలమడుగు మండలంలోని ఝురి గ్రామానికి చెందిన గడుగు గోపాల్ గత మూడు నెలల నుంచి కనబడడం లేదని వారి కుటుంబ సభ్యులు మంగళవారం మండల పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. ఎక్కడైనా కనబడితే 9000095502, 9908929398 సమాచారాన్ని తెలియజేయాలని కుటుంబ సభ్యులు కోరారు.

# మన ఊరు-మన బడి పనులను పరిశీలించిన కలెక్టర్

**నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త**



నిర్మల్ పట్టణంలోని ఆస్రా కాలనీ ప్రభుత్వ ప్రాథమిక, ఉన్నత పాఠశాలలను మంగళవారం రోజు జిల్లా పాలనాధికారి ముషారఫ్ ఫారూఖీ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రెండు పాఠశాలల్లో ప్రారంభించబడ్డ మన ఊరు మనబడి పనులను స్వయంగా తనిఖీ చేసి పరిశీలించారు. ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి తెలంగాణ ప్రభుత్వం ప్రారంభించిన మన ఊరు మన బడి పనులను నాణ్యతగా నిర్వహించి గడువులోగా పూర్తి చేయాలని సూచించారు. ప్రధానోపాధ్యాయులు, ఏఈల సమన్వయంతో పనులను త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి రవీంధర్‌రెడ్డి, మున్సిపల్ కమీషనర్ అరిగెల సంపత్ కుమార్, సెక్టోరల్ అధికారి సామల రాజేశ్వర్, స్థానిక కౌన్సిలర్, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# నిర్మల్ వార్త



## హనుమాన్ ఆలయ నిర్మాణానికి భూమిపూజ

**భైంసా రూరల్, ప్రభాతవార్త**

భైంసా మండలం దేగామ గ్రామంలో వడ్డెర సంఘం హనుమాన్ ఆలయ నిర్మాణానికి సర్పంచ్ బొబ్బిలి శ్రీనివాస్ భూమిపూజ చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఎల్లప్ప, గ్రామ అభివృద్ధి కమిటి చైర్మన్ ఆర్ గంగారాం, వీడిసి వైస్ చైర్మన్ లక్కడి ఆనంద్, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## రాహుల్‌గాంధీ జోడోయాత్రను విజయవంతం చేస్తాం

**- జవహర్‌బాల్ మంచ్ జిల్లా అధ్యక్షుడు తులాల శంకర్**

**పెంబి, ప్రభాతవార్త**



తెలంగాణ రాష్ట్రంలో త్వరలో జరిగే రాహుల్‌గాంధీ జోడోయాత్ర పాయత్రను విజయవంతం చేసేందుకు కృషిచేస్తామని జవహర్‌బాల్ మంచ్ జిల్లా అధ్యక్షుడు తులాల శంకర్ అన్నారు. గాంధీ భవన్‌లో నిర్వహించిన జోడయాత్ర సన్నాహక సమావేశంలో పాల్గొని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మాణిక్యం ఠాగూర్‌ని మర్యాదపూర్వకంగా కలిశారు.

## ఘనంగా భీమన్న జాతర

**నిర్మల్ రూరల్, ప్రభాతవార్త :**

నిర్మల్ జిల్లా మామడ మండలం కొరిటికల్ గ్రామంలో మంగళవారం రోజు భీమన్న జాతరను గ్రామస్థులు ఘనంగా నిర్వహించారు. పవిత్ర గోదావరి జలాలతో భీమన్న దేవుని గజాలను శుద్ధిచేసి అలంకారం చేశారు. మండలంలోని నలు మూలల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు భీమన్న దేవుడిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. పిల్లా పాపలను చల్లగా చూడాలని, పాడి పంటలు సమృద్ధిగా పండాలని వేడుకున్నారు. జాతర సందర్భంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా వీడీసీ ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు చేశారు.





## ఆయిల్‌ఫామ్ సాగుతో అధిక ప్రయోజనాలు

**- ఏఈవో మౌనిక**

**లోకేశ్వరం, ప్రభాతవార్త :**

రైతులు ఆయిల్‌ఫామ్ పంటలను సాగుచేయడం ద్వారా అధిక ప్రయోజనాలను, లాభాలను పొందవచ్చని ఏఈవో మౌనిక అన్నారు. లోకేశ్వరం మండలంలోని సాద్గాం గ్రామంలో మంగళవారం రోజున రైతులకు ఆయిల్‌ఫామ్ సాగుపై ఆమె అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఏఈవో మౌనిక, క్లస్టర్ ఆఫీసర్ ఆడెపు శేఖర్‌లు మాట్లాడుతూ.. తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలు గడించే ఆయిల్‌ఫామ్ పంటలను ప్రోత్సహించేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మొక్కలకు, ఇరిగేషన్, డ్రిప్పు, తదితరాలకు 80 నుంచి 100 శాతం సబ్సిడీ అందిస్తుందని నాలుగు సంవత్సరాల పంటకాలం నుంచి దిగుబడులు వస్తాయని, ఆసక్తిగల రైతులు దరఖాస్తు చేసుకుని మొక్కలకు డిడిలు తీసుకోవాలని తదితర విషయాలను పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గౌరోళ్ల లక్ష్మి ముత్తన్న, రైతు సమన్వయ కమిటి సభ్యులు ఆనందరావు, రైతులు, గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.

## ద్విచక్ర వాహనంపై నుంచి పడి మహిళ మృతి

**లోకేశ్వరం, ప్రభాతవార్త :**



లోకేశ్వరం మండలంలోని మన్మద్ గ్రామానికి చెందిన రాపని సుశీల(40) అనే వివాహిత ప్రమాదవశాత్తు ద్విచక్ర వాహనంపై నుంచి పడి మృతిచెందింది. ఎస్సై సాయికుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. సుశీల భైంసా వెళ్లడానికి మన్మద్ గ్రామంలో అవర్గ గ్రామానికి చెందిన కుర్ల కృష్ణ మోటారు సైకిల్‌పై లిఫ్టు అడిగి మన్మద్ ఎక్స్‌రోడ్డు వద్దకు వస్తుండగా కూర్ల కృష్ణ తన మోటార్ సైకిల్‌ను అతివేగంగా నడుపగా మోటారు సైకిల్ వెనక కూర్చున్న సుశీల రోడ్డుపై పడి తలకు తీవ్రమైన గాయం కావడంతో చెవి, ముక్కునుండి రక్తస్రావం జరిగి అక్కడికక్కడే మృతిచెందిందని తెలిపారు. మృతుని చెల్లి గంగామణి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై తెలిపారు.

## కమల్‌కోట్‌లో ప్రజల వద్దకు ఆర్టీసీ

**నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త**



మామడ మండలంలోని కమల్‌కోట్ గ్రామంలో ఆర్టీసీ ఆధ్వర్యంలో మంగళవారం ప్రజల వద్దకు ఆర్టీసీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డిపో మేనేజర్ సాయన్న మాట్లాడుతున్న ఆర్టీసీనీ ఆదరించాలని, ప్రైవేటు వాహనాల్లో ప్రయాణించి ప్రమాదాలు కొనితెచ్చుకోవద్దని తెలిపారు. ఆర్టీసీకి కమల్‌కోట్‌కు చాలా సంవత్సరాల బంధం ఉందని, ఈ బంధం కొనసాగాలని, ఆర్టీసీని ఆదరించాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ముత్యంరెడ్డి, విడిసి సభ్యులు, గ్రామ ప్రజలు, ఆర్టీసీ సిబ్బంది పాల్గొన్నారు.

## నూతన ఆర్ఐగా అభిమన్యు

**బాసర, ప్రభాతవార్త**



బాసర తహసీల్దార్ కార్యాలయంలో మంగళశారం నూతన ఆర్ఐగా అభిమన్యు బాధ్యతలను స్వీకరించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు బాసరలో విధులు నిర్వర్తించిన నారాయణ పటేల్‌ను నిర్మల్ తహసీల్దార్ కార్యాలయానికి బదిలీ చేశారు. ఈ సందర్భంగా నూతన బాధ్యతలు స్వీకరించిన ఆర్ఐ మాట్లాడుతూ మండలంలో ఇసుక, మొరం రెవెన్యూ పరంగా ఇతర అక్రమ కార్యకలాపాలు జరిగిపె చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు.



## ఫైలేరియా నివారణ మాత్రలను సద్వినియోగం చేసుకోండి

**- ఎంపిపి, జడ్పిటిసి**

**లక్ష్మణచందా, ప్రభాతవార్త**

ఫైలేరియా(బోదకాలు) నివారణ మాత్రలను సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ అడ్వాల పద్మ రమేష్, జడ్పిటిసి ఓస రాజేశ్వర్ అన్నారు. అందుకు సంబంధించి మంగళవారం అధికారులు, సిబ్బందితో ఎంపీడీఓ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. రెండు సంవత్సరాల వయస్సు పైబడిన వారందరికి ఈ మాత్రలు పంపిణి చేయాలని అధికారులను కోరవారు. ఈనెల 20 తేదీలలో నిర్వహించే ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయటం కోసం అందరూ కృషిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ శేఖర్, డిప్యూటి తహసీల్దార్ వి.గంగాధర్, వైద్యాధికారి శ్రీకాంత్, ఎంఈఓ మధూసూదన్, సిడిపిఓ నాగమణి, హెచ్ఈఓ శేషయ్య,అంగన్వాడీ ఉపాధ్యాయులు, ఆశా వర్కర్లు, ఐకేపి సిబ్బంది పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి బాక్సింగ్ పోటీల్లో పాల్గొన్న కస్తూర్బా విద్యార్థులు

**లక్ష్మణచందా, ప్రభాతవార్త**

మండల కేంద్రంలోని కస్తూర్బా విద్యార్థులు రాష్ట్రస్థాయి బాక్సింగ్ పోటీలలో పాల్గొన్నట్లు కస్తూర్బా ప్రత్యేక అధికారిణి నవిత మంగళవారం తెలిపారు. బాక్సింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని జీహెచ్ఎంసి స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లోఈనెల 17వ తేదీన నిర్వహించినీ పోటీలలో ఎం.సౌమ్య, జి. ప్రియాంక అను విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచి ఫెడరేషన్ తరపున ప్రశంసాపత్రాలు అందుకున్నారని వివరించారు. ఈ విద్యార్థులను పలువురు అభినందించారు.



మంచిర్యాల వార్త

# పత్తి కొనుగోలు ప్రక్రియ సమర్థవంతంగా నిర్వహించాలి

**- అదనపు కలెక్టర్ పి.రాంబాబు**

నిర్మల్, ప్రభాతవార్త



జిల్లా పాలనాధికారి సమావేశ మందిరంలో మంగళవారం పత్తి కొనుగోలపై అదనపు కలెక్టర్ పి.రాంబాబు అధ్యక్షతన పత్తి కొనుగోళ్లపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాబోవు ఖరీఫ్ మార్కెటింగ్ సీజన్‌కు సంబంధించి ఏర్పాట్లపై సంబంధిత శాఖ అధికారులకు పత్తి కొనుగోలు సజావుగా జరపుటకు తగు సూచనలు, సలహాలు ఇవ్వడం జరిగింది. దళారులభారీ నుంచి రైతులను కాపాడాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉందన్నారు. ప్రతీ రైతు పండించిన పంటకు మద్దతు ధర పొందేలా చూడాలన్నారు. పత్తి మహారాష్ట్రకు తరలిపోకుండా చూడాల్సిన బాధ్యత జిన్నింగ్ మిల్లు యజమానులపై, అధికారులపై ఉందన్నారు. పత్తి కొనుగోలలో రైతులకు ఇబ్బంది కలుగకుండా చూడాలన్నారు. అనంతరం గోడప్రతులను ఆవిష్కరించారు. ఈ సమావేశంలో మార్కెటింగ్ అధికారి సయ్యద్ అశ్వక్ అహ్మద్, మార్కెటింగ్ శాఖ కార్యదర్శులు, సిపిఐ అధికారులు, ఫైర్ డిపార్ట్‌మెంట్ అధికారులు, ఎలక్ట్రిసిటి అధికారులు, లీగల్ వెంట్రాలజీ అధికారులు, నిర్మల్ జిల్లా జిన్నింగ్ మిల్ యజమానులు తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మ విశ్వాసంతో పరీక్షలు రాయాలి

**- రబింద్రా విద్యార్థులకు ప్రేరణ తరగతులు**



ముథోల్,ప్రభాతవార్త

విద్యార్థులు ఆత్మ విశ్వాసంతో పరీక్షలు రాస్తే ఉత్తమ ఫలితాలు సాధించడం తేలికని ప్రముఖ సైకాలజిస్టు అడ్డగా శ్రీనివాస్ అన్నారు. మండల కేంద్రమైన ముథోల్‌లోని రబింద్రా ఉన్నత పాఠశాలలో మంగళవారం విద్యార్థులకు ప్రేరణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్బంగా ఆయన విద్యార్థులతో మాట్లాడుతూ పదో తరగతి వార్షిక పరీక్షల్లో విద్యార్థులు విజయం సాధించడానికి అవసరమైన మెలకువలను పాటించాలని అన్నారు. చదువు గొప్పతాన్ని ఉన్నత విజయాలు సాధించడానికి పలు సలహాలు ఇచ్చారు. పాఠశాల ప్రిన్సిపల్ అసంవార్ సాయినాథ్ మాట్లాడుతూ విద్యార్థుల్లో ప్రేరణ కల్పించడానికి ప్రముఖ సైకాలజిస్ట్ పాఠశాలకు రావడం ఆనందంగా ఉందన్నారు. విద్యార్థులు సలహాలు, సూచనలు తప్పకుండా పాటించి ఉన్నత శికరాలకు చేరుకోవాలని ఆకాక్షించారు. లక్ష్యాన్ని ఏర్పచుకొని సాధించడానికి నిరంతరంగా కృషిచేయాల్సి ఉంటుందని వెల్లడించారు. ఆత్మ స్థైర్యమే ఆయుధంగా విద్యార్థులు ముందుకెళ్లాలని పేర్కొన్నారు. పాఠశాల యాజమాన్యం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరెస్పాండెంట్ రాజేందర్, చైర్మన్ భీమ్‌రావు, దేశాయ్, డైరెక్టర్ పోతన్న యాదవ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు నిర్దేశించుకున్న లక్ష్య సాధనకై కష్టపడాలి

**- జిల్లా మాధ్యమిక అధికారి జాదవ్ పరశురాం**

ముథోల్,ప్రభాతవార్త



విద్యార్థులు నిర్దేశించుకున్న లక్ష్య సాధనకై కష్టపడి చదవాలని జిల్లా మాధ్యమిక అధికారి జాదవ్ పరుశురామ్ అన్నారు. మంగళవారం మండల కేంద్రమైన ముథోల్‌లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. కళాశాలలోని పలు రికార్డులు పరిశీలించారు. అదే విధంగా ఒకేషనల్, ఉర్దూ, జనరల్ క్లాసులను పరిశీలించి విద్యార్థుళకు పలు సలహాలు, సూచనలు ఇచ్చారు. కళాశాలలో ఫోన్లు వాడవద్దని సూచించారు. విద్యార్థుళు శ్రద్ధంగా పాఠాలు విని కష్టపడి చదివి తల్లిదండ్రులతో పాటు కళాశాలకు మంచి పేరు తీసుకురావాలని పేర్కొన్నారు. త్వరలోనే కళాశాలలో బయోమెట్రిక్ విధానం అమలవుతుందని వెల్లడించారు. ప్రతీ విద్యార్థి ఉపకార వేతనాల కొరకు రెన్యువల్ చేసుకోవాలని కోరారు. విద్యార్థి కళాశాలకు విధిగా హాజరు కావాలని ఆదేశించారు. ఒకేషనల్ విద్యార్థులు కోర్సులు పూర్తిచేసుకుని ఉద్యోగ అవకాశాలు పొందాలని ఆకాక్షించారు. రికార్డులను పరిశీలించి పలు సలహాలు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ కైసర్ పాష, సీనియర్ అసిస్టెంట్ ఇక్బాల్, అనిల్, అధ్యాపకులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# తొలిమెట్టు కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలి

**- తిర్యాని మండల విద్యాశాఖ ప్రత్యేక అధికారి ఎస్ రాము**



తిర్యాని,ప్రభాతవార్త

తొలిమెట్టు ఎఫ్ఎల్ఎన్ కార్యక్రమాన్ని పాఠశాలల్లో విజవంతంగా నిర్వహించాలిని తిర్యాని మండల విద్యాశాఖ ప్రత్యేక అధికారి ఎస్ రాము పేర్కొన్నారు. మంగళవారం తిర్యాని మండలంలోని తలండి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను ఎఫ్ఎల్ఎన్ తిర్యాని జెడ్పిఎస్ఎస్ క్లస్టర్ నోడల్ అధికారి జె శ్రీనివాస్‌తో కలిసి సందర్శించారు. ఈ సందర్బంగా వారు తొలిమెట్టు కార్యక్రమం నిర్వహణను పరిశీలించారు. అలాగే తరగతిగది బోధనను పరిశీలించి బోధనలో పిల్లలను భాగస్వాములను చేయాలని అలాగే పాఠశాల టైంటేబుల్‌ను అనుసరిస్తూ కృత్యాధార బోధనను అమలు చేయాలని దీంతో పాటు తప్పనిసరిగా బోధనలో బోధన ఉపకరణాలను ఉపయోగించాలని ఉపాధ్యాయులకు సూచించారు. అలాగే ఖచ్చితంగా లెస్సన్ ప్లాన్‌లను తయారు చేసి అందుబాటులో ఉంచుతూ వాటి ప్రకారంగా పాఠ్యాంశాలను బోధించాలని వారు సూచించారు. విద్యార్థుల్లో కనీస అభ్యసన సామార్థ్యాలను సాధించాలని వారు కోరారు. వారి వెంట పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సంగీత, సీఆర్పీలు ఉన్నారు.



# నవోదయ గురుకుల కోచింగ్ సెంటర్ ప్రారంభం

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :

నిర్మల్ జిల్లా దిలావర్‌పూర్ మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో మంగళవారం రోజున నవోదయ, గురుకుల కోచింగ్ సెంటర్‌ను గ్రామ సర్పంచ్ జంగం వీరేష్ కుమార్ ప్రారంభించారు. అనంతరం దాతలు అందించిన 15000 రూపాయల సహాయంతో విద్యార్థులకు టై, బెల్టులు, ఐడెంటిటి కార్డులు, సాక్స్, షూలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వెంకట్ నర్సయ్య, గ్రామాభివృద్ధి కమిటి భోజారాం పటేల్, పంచాయతీ కార్యదర్శి చంద్రశేఖర్, ఉపాధ్యాయులు అరుంధతిదేవి, చంద్రశేఖర్, మమత, విమల, అశ్విని, విద్యార్థులు పాల్గొన్నారు.



# ప్రజలకు ఇబ్బంది కలిగించే నిర్మాణాలు చేపట్టవద్దు : బీజేపీ

నిర్మల్ రూరల్, ప్రభాతవార్త :

నిర్మల్ జిల్లా కేంద్రంలోని బుధవార్‌పేట్, గాంధీచౌక్ మార్గంలో కబుత్తర్ కమాన్ స్వాగత తొరణ నిర్మాణ నిర్ణయాన్ని విరమించుకోవాలని కోరుతూ జిల్లా కలెక్టర్ ఎదుట బిజెపి నాయకులు మంగళవారం ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు సాదం అరవింద్ మాట్లాడుతూ.. 50 లక్షల రూపాయలతో మున్సిపల్ ఆధ్వర్యంలో నిర్మిస్తున్న స్వాగత తోరణం వల్ల స్థానికులకు ఎలాంటి ఉపయోగకరం లేకపోగా వినాయక, దుర్గామాత నవరాత్రి ఉత్సవాల్లో సమస్యలు తలెత్తుతాయని పేర్కొన్నారు. దీనివల్ల ఒక వర్గానికి సమస్యగా మారే అవకాశం ఉందన్నారు. ప్రశాంతంగా ఉన్న నిర్మల్ పట్టణాన్ని సమస్యాత్మకంగా మార్చవద్దని కోరారు. అనంతరం బిజెపి నాయకులు కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు.

# రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేయాలి

**- రెబ్బెన సిఐ అల్లం నరేందర్**

తిర్యాని,ప్రభాతవార్త



పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీ సురేష్ కుమార్, డిఎస్పీ శ్రీనివాస్ ఆదేశాల మేరకు తిర్యాని, రెబ్బెన మండలాలకు కలిపి రెబ్బెన మండలకేంద్రంలోని కెకె గార్డేన్‌లో ఈనెల 20న మెగా రక్తదాన శిభిరాన్ని నిర్వహించనున్నట్లు రెబ్బెన సిఐ అల్లం నరేందర్ తెలిపారు. ఈ శిభిరం ఉదయం 9గంటలకు ప్రారంభం అవుతుందన్నారు. తిర్యాని మండలంలోని యువకులందరూ ఈ రక్తదాన శిభిరంలో అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో తిర్యాని ఎస్సై చుంచు రమేష్ పాల్గొన్నారు.

# ఘనంగా అంతర్జాతీయ బాలికా దినోత్సవం





కుమ్రం భీం జిల్లా ప్రతినిధి,ప్రభాతవార్త

కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని కేజీబీవి పాఠశాలలో మంగళవారం అంతర్జాతీయ బాలికా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశానికి జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్ హాజరై ప్రసంగించారు. బాలికలు ఏ విషయంలో కూడా తక్కువ కాదని ఉన్నత లక్ష్యాలను అధిరోహించడానికి కష్టపడాల్సి ఉంటుందని అన్నారు. ప్రభుత్వం బాలికలకు అనేక వసతులు కల్పించడానికి ముందుకు వచ్చిందని వాటిని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

బాలికల పట్ల లైంగిక వేధింపులు జరగకుండా బాల్య వివాహాలు నిరోధించే విధంగా సమాజంలోని ప్రతీ ఒక్కరు బాలికలకు సహకరించాల్సి న అవసరం ఉందని, వారి సంరక్షణ కోసం ప్రత్యేక హెల్ప్‌లైన్ నెంబర్లు ఉన్నాయని, వాటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డీఈఓ అశోక్, డీడబ్ల్యూఓ సావిత్రి, డీసీపీఓ మహేష్, చైల్డ్ వెల్ఫేర్ చైర్మన్ వెంకటస్వామి, కేజీబివి సిబ్బంది పాల్గొన్నారు.



కుమ్రంభీం ఆసిఫాబాద్ వార్త

## టపాసుల దుకాణాలకు ప్రపోజల్స్ పంపించండి

కుమ్రం భీం జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త

కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా వ్యాప్తంగా వివిధ మండలాల్లో, వివిధ ప్రాంతాల్లో దీపావళి పండుగ సందర్భంగా టపాసుల దుకాణాల ఏర్పాటుకు సంబంధించిన ప్రపోజల్‌లను అన్ని మండల తహసీల్దార్‌ను పంపించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ఒక ప్రకటనలో తెలిపారు. ముందస్తు అనుమతి తీసుకుని నో ఆబ్జక్షన్ సర్టిఫికెట్ ఉన్న వారు మాత్రమే టపాసుల దుకాణాలు ఏర్పాటు చేయాలని అనుమతి లేకుండా అమ్మకాలు జరిపితే వారిపై చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు.

## ఉచిత కంటి వైద్య శిబిరానికి స్పందన

కాగజ్‌నగర్,ప్రభాతవార్త



కాగజ్‌నగర్ పట్టణంలోని కీమ్స్ మల్టిస్పెషాలిటి ఆసుపత్రిలో కొత్తపల్లి వెంకటలక్ష్మి- చంద్రయ్య మెమోరియల్ సర్వీసు సొసైటి వ్యవస్థాపకులు డాక్టర్ కొత్తపల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరానికి స్పందన వచ్చినట్లు ఆయన తెలిపారు. ఈ శిబిరానికి 46 మంది హాజరు కాగా వీరిలో 23 మందికి శస్త్ర చికిత్స అవసరమని, వీరికి విడల వారిగా బెల్లంపల్లి వారి సహకారంతో ఉచిత ఆపరేషన్‌లు చేస్తామని అన్నారు. ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ప్రతీ మంగళవారం నిర్వహించడం జరుగుతుందని దీనిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ కొత్తపల్లి శ్రీనివాస్, డాక్టర్ అనితలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆప్తమాలిజిస్టు వసీ,గోపి, తదితరులు పాల్గొన్నారు.

## పురుగుల మందుతాగి వ్యక్తి ఆత్మహత్య

కౌటాల,ప్రభాతవార్త



మండలంలోని నాగెపల్లి గ్రామానికి చెందిన శెండె జయరాం(43) పురుగుల మందుతాగి మృతిచెందినట్లు కుటింభీకులు తెలిపారు. జయరాం గత కొంతకాలంగా తాగుడుకు బానిసైనట్లు సోమవారం భార్య పనిమీద కౌటాలకు వెళ్లడంతో ఇంట్లో ఎవరు లేని సమయంలో తాగినిమైకంలో పురుగుల మందు తాగినట్లు స్థానికులు గమనించి వెంటనే సిర్పూర్ ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో అక్కడి నుండి మంచిర్యాలకు తీసుకెళ్తుండగా మార్గ మధ్యలో మృతిచెందినట్లు వారు తెలిపారు. భార్య నిర్మల ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ ప్రవీణ్‌కుమార్ తెలిపారు. మృతుడికి ఒక కుమారు ఉన్నాడు.

## నేడు కాగజ్‌నగర్‌లో 5కేరన్

కాగజ్‌నగర్,ప్రభాతవార్త

అక్టోబర్ 21న పోలీసు అమర వీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం (అక్టోబర్ 19న) 5కేరన్‌ను కాగజ్‌నగర్‌లోని ఎస్పీయం గ్రౌండ్‌లో ఉదయం 6 గంటలకు జిల్లా ఎస్పి సురేష్‌కుమార్ ఆదేవాల మేరకు నిర్వహిస్తున్నట్లు కాగజ్‌నగర్ పట్టణ సీఐ రవీందర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ 5కేరన్ ఎస్పీయం క్రీడా మైదానం నుండి ప్రారంభమై టౌన్ పోలీస్‌స్టేషన్, విజయబస్తి, సర్‌సిల్క్ రాంమందర్, డాడానగర్ ఎక్స్‌రోడ్, జడ్పీహైస్కూల్, బస్టాండ్, ఎన్టిఆర్ చౌరస్తా నుండి లారీ చౌస్తా మీదుగా ఎస్పీయం క్రీడా మైదానం వరకు కొనసాగుతుందని సీఐ వెల్లడించారు.

## పామూరుకు కొత్త డిలక్స్ సర్వీసు ప్రారంభం

ఆసిఫాబాద్‌రూరల్,ప్రభాతవార్త

ఆసిఫాబాద్ డిపో నుంచి పామూరుకు నూతన డిలక్స్ సర్వీసులను ఈనెల 19 నుండి ప్రారంభిస్తున్నట్లు డిపో మేనేజర్ శ్రీధర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ బస్సు ఆసిఫాబాద్ డిపో నుండి మధ్యాహ్నం 3 గంటలకు బయల్దేరి మంచిర్యాల, కరీంనగర్,హైదరాబాద్ మీదుగా మరుసటి రోజు పామూరుకు ఉదయం 8.55 గంటలకు చేరుకుంటుందని తెలిపారు. తిరిగి అదే రోజు సాయంత్రం 7 గంటలకు బయల్దేరి మరుసటి రోజు 12.45 గంటలకు చేరుకుంటుందని అన్నారు. ఈ బస్సుకు రిజర్వేషన్ సౌకర్యం కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.



### మత్స్యకారుల ఉపాధి కోసమే

## చేప పిల్లల పంపిణీ

**- జడ్పీ వైస్ చైర్మన్ కోనేరు కృష్ణారావు**

కాగజ్‌నగర్‌రూరల్,ప్రభాతవార్త

చేప పిల్లల పంపిణితో మత్స్యకారులు ఉపాధి పొంది ఆర్థికంగా ఎదగాలని కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా జడ్పీ వైస్ చైర్మన్ కోనేరు కృష్ణారావు అన్నారు. మంగళవారం కాగజ్‌నగర్ ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా అందించిన చేప పిల్లలను పంపిణి చేశారు. ఈ సందర్భంగా జడ్పీ వైస్ చైర్మన్ మాట్లాడుతూ మత్స్యకారుల అభివృద్ధి కోసమే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేప పిల్లల పెంపకం పథకాన్ని ప్రవేశపెట్టిందని ఇందులో భాగంగా కాగజ్‌నగర్ మండలంలోని చెరువులకు మత్స్యశాఖ ఆధ్వర్యంలో ఉచితంగా చేప పిల్లలను పంపిణి చేయడం జరిగిందన్నారు. 35 నుండి 40 ఎంఎం సైజు గల చేప పిల్లలను ఆయా గ్రామాలలోని 10 చెరువులకు సుమారు 2.85 లక్షల చేప పిల్లలు పంపిణి చేశామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి చీపిరిశెట్టి శంకర్, మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీనివాస్, వంజిరి సర్పంచ్ ముంజం రమేష్, మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షుడు డోకె నానయ్య, సంఘం సభ్యులు భీమయ్య, రమేష్, గంగారాం, కిషన్, ఫిషరిస్ ఫీల్డ్ ఆఫీసర్ మధుకర్, నాయకులు గజ్జివాసుదేవ్,అశోక్, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, తదితరులు పాల్గొన్నారు.

## అమరవీరుల త్యాగాలను స్మరించుకోవాలి

ఆసిఫాబాద్,ప్రభాతవార్త

శాంతి భద్రతల పరిరక్షణలో ప్రతీఏటా దేశ వ్యాప్తంగా వందల మంది పోలీసులు ప్రాణాలు అర్పిస్తున్నారని ఈనేపథ్యంలో అమర వీరుల త్యాగాలను స్మరించుకోవాలని జిల్లా ఎస్పి సరేష్‌కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. అక్టోబర్ 21న పోలీసు అమర వీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని అక్టోబర్ 19 నుండి 31 వరకు జిల్లా పరిధిలో పలు సామాజిక సేవా, పోలీసు విధుల గురించి అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అక్టోబర్ 19న 5కేరన్‌ను కాగజ్‌నగర్‌లోని ఎస్పీయం గ్రౌండ్‌లో ఉదయం 6 గంటలకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 21న పరేడ్ గ్రౌండ్‌లో ఫ్లాగ్‌డే పరేడ్‌ను నిర్వహిస్తు అమరవీరులకు నివాళులర్పిస్తున్నట్లు తెలిపారు. 22న పాఠశాల విద్యార్థులకు ఆన్‌లైన్‌లో వ్యాసరచన పోటీలు, 24న రక్తదాన శిబిరం, 26న సైకిల్ ర్యాలీ, 27న పోలీసు సిబ్బందికి వ్యాసరచన పోటీలో, 27,28న పోలీస్‌స్టేషన్ పరిధిలోని గ్రామాల్లో పోలీసు సిబ్బందిల సందర్శన, 28న ఆన్‌లైన్ ఓపెన్‌హౌజ్‌ను నిర్వహిస్తున్నట్లు తెలిపారు.



## సింగిల్ విండో చైర్మన్‌ల సమస్యలు పరిష్కరించాలని మంత్రికి వినతి

ఆసిఫాబాద్‌రూరల్,ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్రంలోని సింగిల్ విండో చైర్మన్‌ల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మంగళవారం హైదరాబాద్‌లోని ప్రగతి భవన్‌లో మంత్రి కేటిఆర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆ ఫోరంల రాష్ట్ర అధ్యక్షుడు దయాకర్ రెడ్డి, ఉపాధ్యాక్షుడు అలిబిన్ అహ్మద్, ప్రధాన కార్యదర్శి వెంకటేష్‌లు మాట్లాడుతూ సహకార సంఘాలతో రైతులకు అనేక సేవలు అందిస్తున్న పీఏసీఎస్ చైర్మన్‌లకు ప్రొటోకాల్ ఉండకపోవడం బాధాకరమని తెలిపారు. చైర్మన్‌లకు గౌరవ వేతనం రూ. 15వేలకు పెంచి ప్రభుత్వ ఖజానా నుండి కాకుండా సొసైటి నిధుల ద్వారా అందే విధంగా కృషిచేయాలని మంత్రిని కోరినట్లు తెలిపారు. దీనికి సానుకూలంగా స్పందించిన మంత్రి కేటిఆర్ త్వరలోనే పీఏసీఎస్ చైర్మన్‌ల సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చినట్లు ఫోరం నాయకులు తెలిపారు. వినతిపత్రం అందజేసిన వారిలో పీఏసీఎస్ చైర్మన్‌ల రాష్ట్ర అధికారి ప్రతినిధి రామారావు, రాష్ట్ర వర్కింగ్ అధ్యక్షుడు కరుణాకర్‌రావు, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షుడు నారాయణరెడ్డి, రాష్ట్ర నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాబంధు ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం

కాగజ్‌నగర్‌టౌన్,ప్రభాతవార్త



కాగజ్‌నగర్ పట్టణంలోని ప్రజాలైఫ్‌కేర్ ఆసుపత్రిలో మంగళవారం ప్రజాబంధు ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరంలో 102 మందికి కంటి పరీక్షలు చేయగా అందులో 45 మందికి ఆపరేషన్‌లు అవసరమని, వారికి విడదల వారిగా ఆపరేషన్‌లు నిర్వహిస్తామని నిర్వాహకులు తెలిపారు. అదే విధంగా ప్రతీ మంగళవారం కంటి పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని, కంటి శుక్లాలు ఉన్నవారు, కంటి చూపు మందగించిన వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఫౌండేషన్ అధ్యక్షుడు డాక్టర్ పాల్వాయి హరీష్‌బాబు తెలిపారు.

# రైతులకు గిట్టుబాటు ధర కల్పించేలా చర్యలు

**- జిల్లాలో 5,484 ఎకరాల్లో పత్తి సాగు**
**- 39,676 మెట్రిక్ టన్నుల పత్తి దిగుబడి అంచనా**
**- రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి**



**సిరిసిల్ల బ్యూరో, అక్టోబర్ 18, ప్రభాతవార్త :** జిల్లాలో పత్తి రైతులకు గిట్టుబాటు ధర కల్పించడంతో పాటు కొనుగోలు కేంద్రాల్లో రైతులకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి మార్కెటింగ్, సీసీఐ, వ్యవసాయ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయంలోని మినీ మీటింగ్ హాల్‌లో పత్తి కొనుగోలుపై వ్యవసాయ, మార్కెటింగ్ శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రస్తుత సంవత్సరం వ్యవసాయ శాఖ అంచనాల ప్రకారం జిల్లాలోని 5484 ఎకరాల్లో పత్తిని రైతులు సాగు చేశారని తెలిపారు. సుమారు 39,676 మెట్రిక్ టన్నుల పత్తి దిగుబడులు రానున్నట్లు అంచనా వేస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ మద్దతు దరకు పత్తి కొనుగోలు చేసేందుకుఉ జిల్లాలోని వేములవాడలో మూడు, ఇల్లంతకుంట మండలంలో రెండు, బోయినపల్లిలో ఒకటి మొత్తం 6 సీసీఐ కేంద్రాలను జిన్నింగ్ మిల్లులో తెరిచామన్నారు. పత్తి రైతులకు గిట్టుబాటు దర కల్పించేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కొనుగోలు కేంద్రాలకు వచ్చే రైతులకు పూర్తి స్థాయి సౌకార్యాలు కల్పించాలని పత్తి మిల్లుల్లో పనిముట్లు పనితీరును, సదుపాయాలన విస్తృతంగా తనిఖీ చేయాలని ఆదేశించారు. అగ్ని ప్రమాదాలు జరుగకుండ అవసరమైన ఏర్పాట్లు చేయాలని తెలిపారు. చిన్న, సన్నకారు, కౌలు పత్తి రైతులకు సంబందించి వ్యవసాయ విస్తరణ అధికారులు దృవీకరణ చేయలన్నారు. ప్రస్తుత ఏడాది ప్రభుత్వ మద్దతు ధర క్వింటాల్ పొడవు పింజ రకం పత్తికి 6,380, మద్య రకానికి 6,280 రూపాయలుగా నిర్ణయించిందన్నారు. పత్తి రైతులు తాము పండించిన పత్తి తేమ శాతం 8 నుంచి 12 శాతంలోపు ఉంటేనే సిసిఐ వారు కొనుగోలు చేస్తారని తెలిపారు. కాటన్ కార్పొరేషన్ ఇండియా నాణ్యతా ప్రమాణాల ప్రకారం రైతులు పత్తిని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి మద్దతు దరలు పొందాలని కలెక్టర్ కోరారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ ఎన్ ఖీమ్యానాయక్, రైతుబంధు సమితి జిల్లా అధ్యక్షులు గడ్డం నర్సయ్య, ఆర్‌డిఓ పవన్ కుమార్, జిల్లా పౌర సరపరాల అధికారి జితేందర్‌రెడ్డి, మేనేజర్ హరికృష్ణ, జిల్లా వ్యవసాయ అధికారి రణదీర్ రెడ్డి, జిల్లా మార్కెటింగ్ అధికారి ప్రవీణ్ రెడ్డి, జిల్లా రవాణ అధికారి కొండల్‌రావు, జిల్లా సహకార అధికారి బుద్ద నాయుడు, అదనపు డిఆర్‌డిఓ మదన్ మోహన్, పత్తి మార్కెట్ కార్యదర్శులు, పత్తి మిల్లుల ట్రేడర్స్ తదితరులు పాల్గొన్నారు.

# అధునాతన టెక్నాలజీని వినియోగించుకోవాలి

**- ఆయుధ పరిజ్ఞానాన్ని పొంపెందించుకోవాలి**
**- జగిత్యాల జిల్లా ఎస్పీ సింధూ శర్మ**



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** పోలీస్ సిబ్బంది ప్రతి ఒక్కరూ అధునాతన టెక్నాలజీతో పాటు ఆయుధ పరిజ్ఞానాన్ని పొంపెందించుకోవాలని జగిత్యాల జిల్లా ఎస్పీ సింధూ శర్మ పేర్కొన్నారు. జగిత్యాల జిల్లాలో పని చేస్తున్న పోలీస్ అధికారులకు,సిబ్బందికి మంగళవారం జిల్లాలో ఏర్పాటు చేసిన ఫైరింగ్ రేంజ్ నందు ఫైరింగ్ శిక్షణ ఇచ్చి ఫైరింగ్ ప్రాక్టీస్ చేయించారు..వార్షిక శిక్షణలో భాగంగా జిల్లాలో పని చేస్తున్న సిబ్బందికి ఇచ్చే ఫైరింగ్ శిక్షణను జిల్లా ఎస్పీ సింధూ శర్మ సందర్శించి సిబ్బందికి ఇచ్చే ఫైరింగ్ శిక్షణను పర్యవేక్షించారు.అనంతరం ఎస్పీ కూడా ఫైరింగ్ ప్రాక్టీస్ చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు పోలీస్ అధికారులు,సిబ్బంది అందరూ కూడా అధునాతన టెక్నాలజీని సద్వినియోగం చేసుకోవడంతో పాటుగా అన్ని రకాల ఆయుధ పరిజ్ఞానం కూడా కలిగి ఉండాలని,సిబ్బంది వృత్తి నైపుణ్యాన్ని మెరుగుపరిచేందుకు శిక్షణలు ఎంతగానో ఉపయోగపడుతాయని అన్నారు.ఆదేవిధంగా ఏమైనా అల్లర్లు సంభవించినప్పుడు అల్లరి మూకలను చెదరగొట్టేందుకు వజ్ర వెహికల్‌ని ఉపయోగించే విధానాన్ని వజ్రా వెహికల్ ఉపయోగించి అల్లరి మూకలు చదరగొట్టడానికి సంబందించి ట్రైనింగ్ ఇవ్వడం జరిగింది.ఈ శిక్షణ నేర్పించిన మెలకువులను శ్రద్దతో అభ్యసించి సమయానుకూలంగా శాంతిభద్రతలు పరిరక్షణకు ఉపయోగించాలని అన్నారు.ఫైరింగ్‌లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన అధికారులను సిబ్బందిని ఎస్పీ అభినందించారు. ఈ శిక్షణలో డిఎస్పీ రామాంజనేయులు, ప్రకాష్, రవీంధ్రరెడ్డి, రిజర్వ్ ఇన్స్పెక్టర్స్ వామన మూర్తి,నవీణ్, సిఐలు, ఎస్ఐలు రిజర్వ్ ఎస్సైలు, సివిల్, ఏఆర్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# గర్భీణీలకు, చిన్న పిల్లలకు పౌష్టికాహారం అందించాలి

**- అదనపు కలెక్టర్ గరిమ అగర్వాల్**

**జమ్మికుంట, ప్రభాత వార్త:** గర్భిణీ స్త్రీలకు, చిన్న పిల్లలకు పౌష్టిక ఆహారం అందించాలని ఆదనపు కలెక్టర్ గరిమ అగర్వాల్ అన్నారు. జమ్మికుంట మున్సిపల్ పరిధీలోని కొత్తపల్లి అంగన్‌వాడీ కేంద్రంలో జరిగిన పోషణ అభియాన్ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్ పాల్గొన్నారు. పోషన్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా తీవ్ర పోషకాహార లోపంతో బాధపడుతున్న చిన్నారులను గుర్తించారు. వారికి అంగన్‌వాడీ కేంద్రంలో పోషకహారంతో కూడిన ఆహారం ఇవ్వడం జరుగుతుందని, అలాగే వైద్య పరంగా అవసరమైన మందులు ఇవ్వడం జరుగుతుందన్నారు. తల్లులందరూ ప్రతి ఒక్కరు తమ పిల్లలని ప్రతి మంగళవారం అంగన్‌వాడీ కేంద్రానికి తీసుకువచ్చి వయసుకు తగ్గ బరువు ఉన్నారా లేదా అని చూసుకోవాలని అందరూ అనీమియా టెస్టులు చేసుకోవాలని గర్భిణీ స్త్రీలందరూ పౌష్టికాహారం తీసుకోవాలని, సాధారణ ప్రసవాలు జరిగేలా చూడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి డిఎం హెచ్ఓ డాక్టర్ చందు, మున్సిపల్ కమీషనర్ సమ్మయ్య, వైద్యాధికారి డాక్టర్ తులసీదాస్, డిస్ట్రిక్ట్ హెల్త్ ఎడ్యుకేటర్ పంజాల ప్రతాప్, సిడిపిఓ భాగ్యలక్ష్మి, సూపర్‌వైజర్ రత్నకుమారి, అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.



# నకిలీ వాటప్స్‌ఖాతకు ప్రజలెవ్వరు స్పందించవద్దు



**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:** నకిలీ వాట్సప్ ఖాత నుండి వచ్చే మెసేజ్‌లకు ఎవ్వరూ స్పందించవద్దు అని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి మంగళవారం ప్రకటనలో పేర్కొన్నారు.జిల్లా కలెక్టర్ ప్రొఫైల్ ఫోటోతో కూడిన వాట్సప్ ద్వారా మరోసారి సైబర్ నేరగాళ్లు నకిలి ఖాత సృష్టించి పలువురు అధికారులను డబ్బులు అడుగుతున్నట్లు నా దృష్టికి వచ్చిందని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అన్నారు.సైబర్ నేరగాళ్లు మొబైల్ నెంబర్ 8881020414 సాధారణ మెసేజ్‌లు వాట్సప్ మెసేజ్,ఫోన్ కాల్‌లకు ప్రజలెవ్వరు స్పందించవద్దని జిల్లా కలెక్టర్ కోరారు.

# పోడు భూములకు పట్టాలు జారీకై క్షేత్రస్థాయిలో నిర్వహించిన సర్వేను సమీక్షించిన జిల్లా కలెక్టర్



**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** పోడు భూఉలకు పట్టాలు జారీ కై క్షేత్రస్థాయిలో ఆర్‌వోఎఫ్ఆర్ ముబైల్ యాప్ ద్వారా నిర్వహించిన పోడు భూముల సర్వే పురోగతిని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ సంబంధిత సర్వే బృందాలతో సమీక్షించారు. మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎసంగీత సత్యనారాయణ అదనపు కలెక్టర్ వి.లక్ష్మినారాయణతో కలిసి పోడు క్లైయింల పరిశీలన పురోగతిని సంబంధించిన అధికారులతో సమీక్షించారు. 4715 దరఖాస్తులకు గాను 1341 దరఖాస్తుల పరిశీలన పూర్తయిందని తెలిపారు. సర్వే ప్రక్రియను వేగవంతం చేసి మిగిలిన దరఖాస్తుల పరిశీలన పూర్తి చేయాలని సూచించారు. సమావేశంలో డిఎఫ్ఓ శివయ్య, ఆర్‌ఐలు డిప్యూటీ తహాశీల్దార్ ప్రవీణ్, ఈడిఎం కవిత, పంచాయతీ సెక్రటరీలు, అటవీ రెవెన్యూ సంబంధిత శాఖ అధికారులు తదితరులున్నారు.

# ఔత్సాహిక ఫొటో గ్రాఫర్లకు ఫొటో గ్రఫీ, షార్ట్ ఫిలీం పోటీలకు ఆహ్వానం



**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** శాంతి భద్రతల, సమాజ రక్షణలో తమ ప్రాణాలను సైతం తృణప్రాయంగా పెట్టి, పోరాడి వీరమరణం పొందిన అమర పోలీసుల జ్ఞాపకార్థం అక్టోబర్ 21నాడు జరిగే పోలీస్ ఫ్లాగ్ డే సందర్భంగా పోలీస్ రిలేటెడ్ అంశం మీద ఫొటో గ్రఫీ, షార్ట్ ఫిలీం తీసేందుకు రామగుండం పోలీస్ కమీషనరేట్ పెద్దపల్లి, మంచిర్యాల జోన్ పరిధిలోని ఆసక్తి గల విద్యార్థినీ, విద్యార్థులు, యువతకు ఔత్సాహిక ఫొటో గ్రాఫర్లు ముందుకు రావాలని పోలీస్ కమీషనర్ ఎస్.చంద్రశేఖర్ రెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రతిభనుబట్టి విజేతలుగా నిలిచిన వారికి మొదటి, రెండవ బహుమతి, మూడవ బహుమతులు, మెరిట్ సర్టిఫికేట్స్ ఈ నెల 31న అందజేస్తామని తెలిపారు. షార్ట్ ఫిలీం తీసి పంపేవారు ఈ నెల 25న సాయంత్రం వరకు మీకు దగ్గరలో ఉన్న పోలీస్ స్టేషన్‌లో కానీ, రామగుండం కమీషనరేట్ స్పెషల్ బ్రాంచి ఆఫీస్‌లో కానీ అందజేయాలని, షార్ట్ ఫిలీం 3 నిమిషాలు మించకూడదని, అలాగే తీసిన షార్ట్ ఫిలీంను సిడిలో, పెన్ డ్రైవ్‌లో మీ యొక్క పూర్తి వివరాలతో అందజేయాలని సూఏచించారు. కమీషనరేట్ స్థాయిలో సెలెక్ట్ అయిన మూడు షార్ట్ ఫిలీంలను స్టేట్ కాంపిటేషన్ గురించి డిజిపి ఆఫీస్ హైదరాబాద్‌కు పంపించడం జరుగుతుందని తెలిపారు.

# రోలర్ స్కేటింగ్‌లో బిర్లా స్కూల్ విద్యార్థుల ప్రతిభ

**కరీంనగర్ ఎడ్యుకేషన్, ప్రభాతవార్త:** రాష్ట్రస్థాయి రోలర్ స్కేటింగ్ పోటీలకు బిర్లా ఓపెన్ మైండ్ స్కూల్ విద్యార్థులు ఎంపికైనట్లు ప్రిన్సిపల్ బబిత విశనాథన్ ఒక ప్రకటనలో తెలిపారు. కరీంనగర్ జిల్లా రోలర్ స్కేటింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 16వ తేదీ ఆదివారం రోజున నగరంలోని అంబేడ్కర్ స్టేడియంలో నిర్వహించిన ఎంపిక పోటీల్లో బిర్లా ఓపెన్ మైండ్స్ ఇంటర్నేషనల్ స్కూల్ విద్యార్థులు సత్తా చాటి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సిపల్ పేర్కొన్నారు. ఈ పోటీల్లో శ్రీహాస్ (గ్రేడ్5), శ్రీహన్సీ (గ్రేడ్5), బంగారు పతకాలు సహస్ర (గ్రేడ్8), అద్వైత చౌహన్ (గ్రేడ్1) కాంస్య పతకాలు సాధించి నవంబర్ 1నుంచి హైదరాబాద్‌లో నిర్వహించే రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులను చైర్మన్ ప్రశాంత్‌రెడ్డి, వ్యాయామ ఉపాధ్యాయులు శ్రీకాంత్, అనిల్, రహీమ్, సుప్రజాలు అభినందించారు.

